ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



ఇంగ్లండ్‌తో వన్డేసిరీస్‌లో టీమిండియా క్లీన్‌స్వీప్

2లో

శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

13-2-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 12 పేజీలు: 14 వెల: 6.50



## ఎన్నికల్లో 'ఉచితాలు' అనుచితం: సుప్రీం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు వీటిని ప్రకటించే పద్ధతి మంచిది కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. ఉచిత పథకాలు మంచివికావు. దురదృష్టవశాత్తూ వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా? ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైంది కాదు అని జస్టిస్ బిఆర్ గవై, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్ర >>2



## అవినీతిమయ దేశాల్లో భారత్ 96వ స్థానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ప్రపంచంలోనే అత్యంత అవినీతి ఉన్న దేశాల జాబితాను కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్ పేరిట ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదలచేసింది. మొత్తం 180 దేశాలకు సంబంధించిన అవినీతిసూచీలో భారత్ 96వ స్థానంలో నిలిచింది. ఈ సూచీలో 100 స్కోరు సాధించిందంటే అవినీతి రహితమైన దేశంగా పరిగణిస్తారు. వీటిలో డెన్మార్క్ మొదటిస్థానంలో 90 పాయింట్లతో నిలిచింది. డెన్మార్క్ తర్వాత 88 పాయింట్లతో ఫిన్లాండ్ రెండోస్థానంలోను, 84 పాయింట్లతో సింగపూర్ మూడోస్థానంలోను, 83 పాయింట్లతోన్యూజిలాండ్ నాలుగోస్థానంలోను 81 పాయింట్లతో లక్సెంబర్గ్ ఐదోస్థానంలోను నిలిచాయి. కాగా ఈ జాబితాలో భారత్ 38 పాయింట్లతో 96వ స్థానంలోనిలిచింది. గతంతోపోలిస్తే భారత్ మరోమూడుస్థానాలు పడిపోయింది. 2023లో 39 పాయింట్లతో 93వ స్థానంలో ఉన్న భారత్ ఈసారి మరింత దిగజారింది. 2022లో 40 పాయింట్లతో 85వ స్థానంలో >>2



బుధవారం అగస్త్య మహర్షి ఆలయంలో డిప్యూటీ సిఎం పవన్ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## మొక్కులు తీర్చడానికే ఆలయ సందర్శనం

**కేరళ చొట్టనిక్కరలోని అగస్త్య మహర్షి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సిఎం పవన్**

**మూడు రోజుల పర్యటనలో అనంత పద్మనాభస్వామి, మధుర మీనాక్షి ఆలయాలను కూడా సందర్శించనున్న పవన్**

**ఆయన వెంట కుమారుడు అకిరా నందన్, టిటిడి సభ్యుడు ఆనంద్ సాయి**

**విజయవాడ.ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న అగస్త్య మహర్షి ఆలయానికి పవన్ కల్యాణ్ వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దక్షిణ భారతదేశ ఆలయాల పర్యటనకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. బుధవారం ఉదయం కేరళ రాష్ట్రంలోని కొచ్చి విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా చొట్టనిక్కరలోని అగస్త్య మహర్షి ఆలయానికి చేరుకున్నారు. పవన్ కళ్యాణ్ పాటు ఆయన తనయుడుఅకిరా నందన్, టిటిడి బోర్డు సభ్యుడుఆనంద్ సాయి ఉన్నారు. అగస్త్య ఆలయం ట్రస్ట్ బోర్డు >>2

# సంపద సృష్టించే కొత్త బడ్జెట్

**'సూపర్ సిక్స్'కు తగినట్లుగా ప్రత్యేక తరహాలో బడ్జెట్ రూపకల్పన**

**కేంద్ర పథకాలతో లింక్ అయ్యేలా కేటాయింపులు**

**సంక్షేమం, అభివృద్ధి మధ్య సమన్వయంతో పద్దులు: సిఎం చంద్రబాబు**

**ఆర్థిక మంత్రి పయ్యావుల, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష**



బుధవారం బడ్జెట్ రూపకల్పనపై సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ, సంపద సృష్టికి అవకాశం కల్పించే రీతిలో ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు సూచించారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన సూపర్ సిక్స్ కార్యక్రమాలు ఈ ఏడాదే అమలు చేద్దామన్నారు. ఈ విషయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుందామన్నారు. ఎపి అసెంబ్లీ సమావేశాల్లో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నెల 24వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.
ఈనెల 28వ తేదీన శాసనసభలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళికను ప్రవేశపెడతారు. బడ్జెట్‌పై ఆర్థిక శాఖలో సిఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో నిర్వహించిన సమీక్షలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు. బడ్జెట్ రూపకల్పనపై సిఎం చంద్రబాబుతో మంత్రి పయ్యావుల, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు భేటీ అయ్యారు. బడ్జెట్ రూపకల్పన చేపడుతోన్న విధానాన్ని సిఎం చంద్రబాబుకు మంత్రి పయ్యావుల వివరించారు. ఇప్పటికే వివిధ శాఖల మంత్రులతో ప్రీబడ్జెటరీ సమావేశాలు నిర్వహిస్తోన్నామని మంత్రి కేశవ్ తెలిపారు. ఇరిగేషన్, ఎక్సైజ్, మైనింగ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలతో ప్రీబడ్జెటరీ సమావేశాలు ముగిసినట్టు సిఎంకు చెప్పిన ఆర్థిక మంత్రి. కేంద్ర పథకాలతో లింక్ అయ్యేలా పథకాలకు బడ్జెట్ కేటాయింపులు జరిపేలా కసరత్తు చేస్తోన్నట్టు వివరించిన పయ్యావుల. ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలకు బడ్జెట్ కేటాయింపుల్లో లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటోన్నట్టు సమావేశంలో పయ్యావుల వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక పూర్తి స్థాయిలో ప్రవేశపెడుతోన్న తొలి బడ్జెట్ కావడంతో కూటమి ఇమేజ్ పెంచేలా బడ్జెట్ రూపకల్పన చేస్తోన్నట్టు ఎపి ఆర్థిక శాఖ అధికారులు సిఎంకు వివరించారు. ఈ ఏడాది నుంచి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఇప్పటికే ప్రకటించి >>2

# నదుల అనుసంధానమే లక్ష్యం

**ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలన్నీ నెరవేరుస్తున్నాం**

**5 స్కిల్‌సెంటర్ల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం**

**మహిళలకు వర్క్‌ఫ్రం హోం విధానం ప్రారంభించేందుకు చర్యలు: సిఎం చంద్రబాబు**

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆర్థికేతర హామీలు అన్నింటిని త్వరితగతిన పూర్తిచేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. పోలవరం నుంచి బనకచర్ల నదుల అనుసంధానం తమ ప్రభుత్వం యొక్క తొలి ప్రాధాన్యత అని అన్నారు పోలవరం నుంచి బనకచర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయండన్నారు. నాలుగు నెలల్లో ఈ ప్రాజెక్టు ప్రారంభించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వెంటనే ఆమోదం తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. హంద్రీనీవ, వెలుగొండతో పాటు అన్ని ప్రాజెక్టు మెయింటెనెన్స్ చెక్ చేసుకోవాలని వచ్చే ఏడాదికి రిజర్వాయర్లు అన్ని నింపాలని దానికై ఇప్పటి నుంచి ప్లాన్ చేయాలి అన్నారు. వచ్చే ఏడాది నాటికి మొత్తం రిజర్వాయర్లు వంద శాతం నీళ్లు నింపాలి అన్నారు. వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్షలను నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలను సమాచార. పౌర సంబంధాల శాఖ వెల్లడించి. ఆయా శాఖల్లో నిర్దేశిత పనుల నిర్వహణకు నిధులు లేవని పనులు ఆపవద్దని చెప్పారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టడానికి అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఉగాది రోజున పీ4 విధానాన్ని ప్రారంభిస్తామని సిఎం తెలిపారు. జగన్ పాలనా విధ్వంసంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం రూ.22,507 కోట్ల రూపాయల పాత బకాయిలను చెల్లించిందని వివరించారు. క్రమశిక్షణతో బకాయిలు తీర్చేలా ఆర్థికశాఖ పని చేయడాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఇన్ని ఇబ్బందుల్లోనూ ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని చంద్రబాబు చెప్పారు. ఆరోగ్య సూచీలో ఎపి దేశంలో ఏ స్థానంలో ఉందో చూడాలి. అల్టిమేట్‌గా ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత మనది. డిజిటల్ హెల్త్ కార్డులను వాట్సాప్‌లో లింక్ చేయాలి. మెడికల్ కాలేజీలు టైం బౌండ్ పెట్టుకొని పూర్తి చేయాలి. మెడికల్ ఇన్సురెన్స్‌ను వీలైనంత త్వరగా చేపట్టాల్సి ఉంది. టాటా మోడల్ చిత్తూరులో విజయవంతం అయితే బిల్ గేట్స్ కూడా మనతో కలిసి పని చేసేందుకు ముందుకు వస్తామన్నారు. ప్రజలు అనారోగ్య బారిన పడి చికిత్స చేయించుకోవడానికి ఇబ్బందులు పడటానికి వీల్లేదు. ప్రభుత్వ అసుపత్రులు సైతం ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.
గ్రామ స్థాయిలో సైతం గర్భిణీలకు ఇబ్బందులు రాకుండా టెలీ కన్సల్టేషన్ ఏర్పాటు చేశాం. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా 11.45 లక్షల మంది చికిత్స పొందారు. అన్ని ఆసుపత్రుల్లో ఎలక్ట్రానిక్ హెల్త్ కార్డ్ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నాం. నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగంగా కేంద్రం రూ.1,416.94 కోట్లు రాష్ట్రానికి రానున్నాయి. 5 స్కిల్ సెంటర్లు ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. 9 క్యాన్సర్ కేర్ ఆసుపత్రులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. మెడిసిటీ ద్వారా మెడికల్ టూరిజానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. అందుకు 200 ఎకరాలు కావాల్సి ఉంది.
పీఎంజేవైలో భాగంగా కేంద్రం నుంచి రూ.520 కోట్లు రావాల్సి ఉంది. ప్రతి కుటుంబానికి 25 లక్షలు భీమా ఇవ్వాలని ప్రభుత్వం కార్యచరణ రూపొందించింది. ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డు ఇవ్వనున్నాం. గుండెకు భరోసా పేరుతో గుండె జబ్బులు ఉన్న వారిని ఆదుకుంటున్నాం. గ్రామాల్లో రహదారుల మరమ్మతులు, నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు >>2

## ఆ మహిళ కుటుంబానికి రూ. 9 కోట్లు పరిహారం

**సుప్రీం సంచలన తీర్పు**

**విజయవాడ.ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009 జూన్ 13న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మృతి చెందిన ఓ మహిళ కుటుంబానికి మొత్తం రూ.9,64,52,220 పరిహారాన్ని ఆ మహిళ కుటుంబానికి ఎపిఎస్ఆర్టీసీ చెల్లించాలని సుప్రీం కోర్టు సంచలన తీర్పునిచ్చింది. లక్ష్మి నాగళ్ల అనే మహిళ అప్పట్లో తన ఇద్దరు కూతుళ్లతో కారులో అన్నవరం నుంచి బయలుదేరి రాజమహేంద్రవరానికి వెళ్తున్న సమయంలో వారిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో లక్ష్మి ప్రాణాలు కోల్పోగా ఆమె భర్త శ్యాంప్రసాద్ కేసు వేశారు. తన భార్య అమెరికాలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో మాస్టర్స్ చేశారని, అంతేగాక, యూఎస్ శాశ్వత నివాసిగా ఉన్నారని చెప్పారు. ఆమె అమెరికాలో నెలకు తన భార్య మృతికి కారణమైన ఆర్టీసీ నుంచి రూ.9 కోట్ల పరిహారం ఇప్పించాలని చెప్పారు. సికింద్రాబాద్ మోటార్ యాక్సిడెంట్స్ ట్రైబ్యునల్లో మొదట విచారణ జరిగింది. ఆ ట్రైబ్యునల్ వాదనలు విన్న తర్వాత లక్ష్మి కుటుంబానికి రూ.8.05 కోట్ల పరిహారం చెల్లించాలని ఆర్టీసీని ఆదేశించింది. 2014లో ట్రైబ్యునల్ ఆదేశాలు రాగా, ఈ తీర్పును ఆర్టీసీ సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. దీంతో తెలంగాణ హైకోర్టు విచారణజరిపి రూ.5.75 కోట్లు చెల్లించాలని తీర్పునుఇచ్చింది. తెలంగాణ >>2

# బర్డ్‌ఫ్లూతో 5 లక్షల కోళ్ల మృతి

**పరిస్థితి అదుపులోకి వచ్చేదాకా కోళ్ల రవాణాపై నిషేధం: మంచి అచ్చెన్నాయుడు**

**విజయవాడ,ఫిబ్రవరి12.,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఏపీలో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో బుధవారం సీఎం చంద్రబాబు అత్యావసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ వివరాలను మీడియాకు అచ్చెన్ననాయుడు తెలిపారు. రాష్ట్రంలో చనిపోయిన కోళ్లను.. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని ల్యాబ్‌కు పంపగా.. అవి బర్డ్ ఫ్లూ వల్లే చనిపోయినట్లు నివేదికలో స్పష్టమైందని చెప్పారు. ఈ వ్యాధి వల్ల ఏలూరు జిల్లా బాదంపూడిలో 2 లక్షల కోళ్లు, ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెంలో 7 వేల కోళ్లు చనిపోయినట్టు సమాచారం ఉందన్నారు. బుధవారం రాత్రి మంత్రి అచ్చెన్నాయుడు మీడియా మాట్లాడుతూ. పౌల్ట్రీలలో ఉన్న గుడ్లను కూడా పూడ్చి వేయించామని చెప్పారు. ఈ బర్డ్ ఫ్లూ కారణంగా దాదాపు 5 లక్షల కోళ్లు చనిపోయినట్లు సమాచారం ఉందని.. కానీ 40 లక్షల కోళ్లు చనిపోయినట్లు ప్రచారం అయితే



జరుగుతోందన్నారు. స్వల్ప ఉష్ణోగ్రతలో ఇలాంటి పరిస్థితి వస్తుందని తెలిపారు. ఈ బర్డ్ ఫ్లూ ప్రబలిన ప్రాంతాల్లో 10 కిలోమీటర్ల పరిధిలోని షాపులను మూసి వేశామన్నారు. ఇక బర్డ్ ఫ్లూ వల్ల ఆందోళన చెందాల్సిన పని లేదని స్పష్టం చేశారు. ఉష్ణోగ్రతలు ఎంత వేగంగా పెరిగితే అంతే వేగంగా ఈ వ్యాధి తగ్గుతుందన్నారు. పౌల్ట్రీలలో శానిటేషన్ సరిగ్గా లేకపోవడం వల్ల ఈ వ్యాధి వచ్చిందన్నారు. రాష్ట్రంలో 10 కోట్లకు పైగా కోళ్లు ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. >>2

## తొక్కిసలాటపై సిబిఐ విచారణకు హైకోర్టు 'నో'

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారి టికెట్ల జారీకి ముందు జరిగిన తొక్కిసలాట ఘటనపై సిబిఐ విచారణకు ఆదేశించాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఎపి హైకోర్టు బుధవారం కొట్టివేసింది. ఈ సంఘటనపై ఇప్పటికే ఎపి ప్రభుత్వం జ్యుడీషియల్ విచారణకు ఆదేశించిందని కోర్టుకు ప్రభుత్వ న్యాయవాది తెలియజేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంతో.. వేరే విచారణ అవసరం లేదని హైకోర్టు బుధవారం స్పష్టం చేసింది.
ఈ నేపథ్యంలో సిబిఐ విచారణ జరపాలంటూ దాఖలైన పిల్‌ను కొట్టివేసింది. ఇక ఇదే అంశంపై ఈ రోజు మరో పిల్ దాఖలు చేసింది. దీనిని సైతం హైకోర్టు కొట్టివేసింది. టికెట్ల కోసం జరిగిన తొక్కిసలాటపై సిబిఐ విచారణ జరపాలంటూ.. కర్నూలుకు చెందిన ప్రభాకర్ రెడ్డి ఎపి హైకోర్టులో గతంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారు. 2025, జనవరి 10వ తేదీ ముక్కోటి ఏకాదశి. ఈ నేపథ్యంలో తిరుమలలో 10 రోజుల పాటు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం భక్తులకు కల్పించాలని టిటిడి నిర్ణయించింది. ఆ క్రమంలో జనవరి 9వ తేదీ తెల్లవారుజాము నుంచి టోకెన్లు జారీ చేయనున్నట్లు టిటిడి ప్రకటించింది.
అందుకోసం తిరుపతిలోని ఎనిమిది ప్రాంతాల్లో 94 టోకెన్ జారీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందుకోసం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పిల్లాపాపలతో సహా భారీగా తిరుపతికి వచ్చి చేరుకున్నారు. అయితే బైరాగి పట్టెడ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రంలో సిబ్బంది ఒకరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో అతడిని ఆస్పత్రికి తరలించేందుకు క్యూ లైన్ గేట్‌ను తెరిచారు. దాంతో టోకెన్లు జారీచేసేందుకు క్యూలైన్లు తెరిచారని భావించిన భక్తులు ఒక్కసారిగా >>2

# ఆదాయవనరుగా సముద్రతీరం



**ముఖ్య ఓడరేవుల సమీపంలో అదనపు పోర్ట్ టర్మినళ్లు**

**కొత్త పోర్ట్ నగరాలకు రూపకల్పన**

**పారిశ్రామిక క్లస్టర్‌ల అభివృద్ధికి ప్రణాళికలు**

**రూ. 5,155 కోట్ల వ్యయంతో మచిలీపట్నం పోర్టు అభివృద్ధి**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** అప్పుల కుప్పగా మారిన ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ ధనిక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. ఇందుకు అనువైన మార్గాలను కూడా అన్వేషిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఈ రాష్ట్రాన్ని పాలించిన నాయకులకు రాని ఆలోచన ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వచ్చింది. రాష్ట్రంలో సుమారు 974 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్రతీరాన్ని వినియోగించుకొని తద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పోర్టులను అభివృద్ధి చేసి తద్వారా ఆదాయాన్ని రాబట్టుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించే ఆలోచనలో కూడా ప్రభుత్వం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనికి సంబంధించిన >>2




బుధవారం గుంటూరులో కిమ్స్ శిఖర ఆసుపత్రిని ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

## గుంటూరులో కిమ్స్ శిఖర హాస్పిటల్‌ను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**గుంటూరు క్రైమ్,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** గుంటూరు మంగళగిరి రోడ్డులోని కిమ్స్ శిఖర హాస్పిటల్‌ను బుధవారం సిఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) ఆస్పత్రి ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో 5వేల పడకలతో సేవలందిస్తుందని సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. 2000 ఏడాదిలో ఈ ఆస్పత్రిని తానే ప్రారంభించానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రపంచాన్ని ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) శాసిస్తుందన్నారు.రాబోయే రోజుల్లో డేటానే సంపద అవుతుందని ఆయన పేర్కొన్నారు.హెల్త్‌లో డేటా కింగ్‌గా కిమ్స్ చైర్మన్ బి.భాస్కరరావు తయారవుతారని ఆయన స్పష్టంచేశారు.క్రమశిక్షణతోనే ఉన్నతస్థాయికి ఎదిగానన్నారు.సంపద భాగాలు పంచాలంటే అందులో పనిచేసే వాళ్లు భాగస్వాములు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు.1995లో తాను ఐటీ గురించి చెప్పాన న్నారు. ఇప్పుడు ఏఐ గురించి చెబుతున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతీయులు అద్భుతాలు సృష్టించబోతున్నారని సిఎం తెలిపారు. జెనిటికల్ పరీక్షలు ద్వారా ఎటువంటి రోగాలు రాబోతున్నాయో కూడా భవిష్యత్తులో తెలియనుందన్నారు.అయితే హెల్త్ కాస్ట్ తగ్గాలని ఆయన పేర్కొన్నారు. ఆయుష్మాన్‌భవలో భాగస్వాములమవుతామన్నారు.నేచురల్ ఫుడ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తున్నామని చెప్పారు.దేశంలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ ఎనర్జీలో 1/3ఏపీలో చేయబోతున్నామన్నారు.ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వెహికల్స్ వాడే రోజు రావాలని ఆయన ఆకాంక్షించారు.ఇక వాట్సాప్‌లోనే అన్ని సర్టిఫికేట్లు పొందవచ్చన్నారు.2019లో తెలుగుదేశం పార్టీ గెలిచి ఉంటే ఇంత విధ్వంసం జరిగి ఉండేదా? అని సిఎం ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రాధాన్యత తెలియని వ్యక్తులు పాలన చేస్తే...ఎలా ఉంటుందో ఎయిమ్స్‌కి నీళ్లు ఇవ్వలేక పోవడమే అందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ప్రతి నియోజకవర్గంలో 300పడకలతో స్పెషాలిటి హస్పటల్ ఏర్పాటు చేసే దిశగా తాము ఆలోచన చేస్తున్నామని చెప్పారు.పేదలకు అందుబాటులో మెరుగైనపాలన ఇచ్చేలా తాము ముందుకు వెళుతున్నా మని తెలిపారు.15శాతం ఆర్థిక వృద్ధినే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. రాబోయే బడ్జెట్‌ను అందుకు అనుగుణంగా రూపకల్పన చేస్తున్నామని సిఎం చంద్రబాబు తెలిపారు.

## ఫ్రాన్స్‌లో అమరవీరులకు ప్రధానిమోడీ నివాళి

**పారిస్, ఫిబ్రవరి 12:** ఫ్రాన్స్‌లోనిమార్సెయిల్లేలో భారత కొత్త కాన్సులేట్ కార్యాలయాన్ని ప్రధానిమోడీ ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌లు సంయుక్తంగా ప్రారంభించారు. అంతకుముందుమేక్రాన్‌తోకలిసి భారత అమరవీరులకు మోడీ నివాళులర్పించారు.మొదటిప్రపంచ యుద్ధంలో ప్రాణాలుక ఓల్పోయిన భారత సైనికుల త్యాగాలకు గుర్తుగా గతంలో ఫ్రాన్స్ ప్రభుత్వం మార్సెయిల్లే ప్రాంతంలోయుద్ధ స్మారకం నిర్మించింది. కామన్‌వెల్త్‌వార్‌గ్రేవ్స్ కమిషన్ ఈ నిర్వహణ బాధ్యతలు తీసుకుంది. ఈక్రమంలో ఇరుదేశాలమధ్య ద్వైపాక్షిక చర్చలుజరిగినట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ద్వైపాక్షిక సంబం దాలు అంతర్జాతీయ ప్రాంతీయ సమస్యలపై చర్చలుజరిపినట్లుపేర్కొంది. సాంకేతికత రక్షణ, పౌర అణుఇందనం అంతరిక్షం తదితర రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలని అంగీకారానికి వచ్చినట్లు సమాచారం. ఫ్రాన్స్ పర్యటనలోమోడీ కృత్రిమమేథ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి సహ అధ్యక్షుడుగా ఉన్నారు. పలుదేశాల అధినేతలు, టెక్‌రంగ నిపుణులనుద్దేశించి ప్రసంగించారు. సాయంత్రం అమెరికాకు చేరుకుంటారు. అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో భేటీ అవుతారు. ట్రంప్‌రెండోసారి అమెరికా బాధ్యతలుచేపట్టిన అనంతరం తొలిసారి భేటీకానున్న ప్రధానిమోడీ పలు అంశాలపై చర్చిస్తారని సమాచారం.

# సంపద సృష్టించే కొత్త బడ్జెట్

>> నందున బడ్జెట్‌లో అందుకు తగ్గ నిధుల కేటాయింపులుండాలని సమావేశంలో సిఎం చంద్రబాబు సూచించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు వంటి పథకాలను ఈ ఏడాది నుంచి అమలు చేసేందుకు వీలుగా నిధుల కేటాయింపు జరగాలన్నారు.. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపులు చేయాలన్నారు. సవ్యాన్ని ఆధిపొందాల్సిన అంశాలపై అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.. గత వైస్సార్సీ ప్రభుత్వ విధ్వంస విధానాలతో ఆర్థిక ఆరోగ్యసూచిలో రాష్ట్రం అట్టడుగున ఉందనే అంశంపై ప్రస్తావన సందర్భంలో జగన్ ప్రభుత్వం గత ఏడేళ్లలో భవిష్యత్ ఆదాయాలను కూడా వాడేయడం వల్లే ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయని అభిప్రాయానికి వచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉచిత ఇసుక వంటి పాలసీతో ప్రభుత్వం ఆదాయం వదులుకున్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే పింఛన్ల పెంపుదలతోపాటు నెలకు రూ.2,720 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తోందనే విషయం ప్రస్తావనకు వచ్చినట్టు తెలుస్తోంది. పోలవరం, అమరావతి వంటి ప్రాజెక్టులకు కేంద్ర సాయంతో కొంత ఊరట లభించిందని ప్రభుత్వ వర్గాల అంచనా వేస్తున్నాయి.రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల దృష్ట్యా ప్రత్యేక సాయం అడిగిందని 16వ ఆర్థిక సంఘానికి సిఎం ఇప్పటికే కోరామన్నారు. సంక్షేమం ఇప్పా అభివృద్ధి పనులను కొనసాగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నందున ఆయుటుతున్నట్లు బడ్జెట్ కూర్పు సాగుతోంది. నీటి ప్రాజెక్టులకు రూ.32 వేల కోట్లు కేటాయించాలని జల వనరుల శాఖ ప్రతిపాదించిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సిఎం చంద్రబాబుకు వివరించారు. అంత పెద్దమొత్తంలో కేటాయింపులు అసాధ్యమని, ఈ ఏడాదికి రూ.21 వేల కోట్లతో సర్దుకోవాలని ఆ శాఖా మంత్రి నిమ్మల రామానాయుడికి పయ్యావుల సూచించినట్లు వివరించారు, ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.9,000 కోట్లు, గాలేరునగరి, హంద్రీనీవాకు చెరో రూ.4,500 కోట్లు, వెలిగొండకు రూ.1,800 కోట్లు ఇస్తామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ఇతర చిన్న, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్థిక మంత్రికి సిఎం చంద్రబాబు సూచించారు. సమావేశంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని, ఇప్పటి వరకు ఈ పద్దు కింద రూ.85,445 కోట్లు చెల్లించామని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ, ఎన్టీఆర్ భరోసా, దీపం 2.0 పథకాలకు ఇప్పటి వరకు రూ.31,613 కోట్లు ఖర్చు చేశామన్నారు. స్థానిక సంస్థల బలోపేతం కొరకు పంచాయతీలకు రూ.2,488 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. మొత్తం 95 సెంట్రల్ స్పాన్సర్డ్ పథకాల్లో 74 పథకాలను రివైవ్ చేశామని వెల్లడించారు.ఈ దశలో సిఎం చంద్రబాబు కలుగచేసుకుని గత పాలకుల నిర్వాకం వల్ల ఇంకా చెల్లించాల్సి పాత బకాయిలు చాలా ఉన్నాయని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన పనికి ఆ ఇబ్బందులు ఇప్పటికీ మనల్ని వెంటాడుతన్నాయి, అయినప్పటికీ మనం ఇంకా మన పనితీరు పెంచుకుని వాటిని అధిగమించాలన్నారు. ఇన్ని ఇబ్బందుల్లోనూ మనం ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులోనూ ఎన్ని కష్టాలున్నా సరే, ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు, పింఛన్లు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి 'స్వర్ణ ఆంధ్ర 2047' విజన్‌ను అనుసరించి 15 వృద్ధి రేటును సాధించడానికి, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచే దిశగా ఎటు వంటి చర్యలు చేపట్టాలో మేథోమథనాన్ని తీవ్రతరం చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల జిఎస్‌డిపి ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచాలనే సంకల్పంతో 2025- 26 బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా రూపొందించాలని సూచించారు. తెలంగాణతో పోలిస్తే జిఎస్‌డిపిలో రూ. 87,000 కోట్ల లోటు ఉందని, కొనుగోలు శక్తిని పెంచాలని పేర్కొన్నారన్నారు. జిఎస్‌డిపి టార్గెట్‌ను చేరుకోవడానికి వ్యూహాత్మక విధానం అవసరమనే విషయాన్ని బడ్జెట్ రూప కల్పన సందర్భంగా దృష్టిలో ఉంచుకోవాల న్నారు. రాష్ట్ర స్థాయిలో విజన్ మానిటరింగ్ యూనిట్ ను ఏర్పాటు చేసి జిల్లాల ద్వారా నియోజకవర్గ స్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని, జిఎస్‌డిపి వృద్ధికి దోహదపడే ప్రాజెక్టులను గుర్తించి, వాటిని ప్రత్యేక పోర్టల్ ద్వారా ట్రాక్ చేసే విధంగా ఆలోచన చేయాలన్నారు.

## రంజి ట్రోఫీలో రెండవ సారి సెమీ ఫైనల్‌లో కేరళ

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** దేశవాళి క్రికెట్‌లో మొదటి ప్రాధాన్యం కలిగిన రంజి ట్రోపిలో దక్షిణాది జట్టు కేరళ చరిత్ర సృష్టించింది. రంజి చరిత్రలో రెండవసారి సెమీ ఫైనల్‌లో ప్రవేశించింది. పూణెలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్స్‌లో జమ్మూ కాశ్మీర్‌తో బుధవారం ముగిసిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో లభించిన ఒక రన్ ఆధికత్యతతో కేరళ సెమీస్‌కు దూసుకు వెళ్లింది. వాస్తవానికి కేరళ, జమ్మూ కాశ్మీర్ మ్యాచ్ మొదటి నుంచి హోరా హోరీగా సాగిం ది. మొదట బ్యాటింగ్ చేసిన జమ్మూ కాశ్మీర్ 280 పరుగులు చేయగా దీనికి బదులుగా కేరళ 281 పరుగులకు ఆలవుట్ అయ్యింది. రెండవ ఇన్నింగ్స్‌లో జమ్మూ కాశ్మీర్ జట్టు 399 పరుగులకు తొమ్మిది వికెట్లు కోల్పోయిన తరువాత డిక్లేర్ చేసింది. దీంతో కేరళకు గెలిచేందుకు 399 పరుగుల టార్గెట్‌ను జమ్మూ కాశ్మీర్ విధించింది. భారీ టార్గెట్‌ను ఛేధించేందుకు రంగంలో దిగిన కేరళ చివరి రోజైన బుధవారం నాడు ఆరు వికెట్లకు 295 పరుగులు చేసింది. ఆరవ వికెట్‌కు అజరుద్దీన్, నైజర్‌లు వం ద రన్‌ల భాగస్వామ్యం నెలకొల్పడంతో పాటు మ్యాచ్‌ను చివరి వరకు తీసుకువెళ్లారు. కేరళ జట్టును అవుట్ చేసేందుకు జమ్మూ కాశ్మీర్ జట్టు ఎనిమిది మంది బౌలర్లను రంగంలో దించినా ప్రయో జనం లేకుండా పోయింది.



బుధవారం ఫ్రాన్స్‌లో మార్స్‌ఇల్లేలో ప్రవాస భారతీయులతో ముచ్చటిస్తున్న ప్రధాని మోడీ

# బర్డ్‌ఫ్లూతో 5 లక్షల కోళ్లు మృతి

>> ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. బర్డ్ ఫ్లూ కారణంగా లక్షల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నానే కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. మన రాష్ట్రంలో ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో ఈ వైరస్ ఎఫెక్ట్ మరింత ఎక్కువగా ఉంది. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం అనుమ్మోలంకలోని ఓ పౌల్ట్రీ ఫామ్ లో మూడు రోజుల్లో 11 వేల కోళ్లు మృతి చెందాయి. ఈ క్రమంలో బర్డ్ ఫ్లూ నేపథ్యంలో వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పశుసంవర్ధక శాఖ ఉన్నతాధి కారులు, జిల్లా అధికారులతో ఈరోజు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. వెటర్నరీ వైద్యులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. చనిపోయిన కోళ్లను పరిశీలించి శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అచ్చెన్నాయుడు చెప్పారు. పౌల్ట్రీల వద్ద బయో సెక్యూరిటీ మెజర్స్ అమలు చేయాలని అన్నారు. పౌల్ట్రీల వద్ద రవాణా వాహనాలు సంచరించకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిస్థితి అదుపులోకి వచ్చేంత వరకు సంబంధిత ప్రాంతాల నుంచి కోళ్ల రవాణా నిషేధించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు పశు సంవర్ధక శాఖాధికారులతో సమీక్ష నిర్వహించి, పశువైద్యులను అప్రమత్తం చేసారని మంత్రి అచ్చెన్ననాయుడు తెలిపారు.

# భారత్ 96వ స్థానం

>> నిలిచింది. తాజాగా 96వ స్థానంలో నిలవడం గమనార్హం. భారత్‌పొరుగుదేశాలయిన పాకిస్థాన్ 27 పాయింట్లతో 135వ ర్యాంకు, శ్రీలంక 32 పాయింట్లతో 121వ ర్యాంకు, బంగ్లాదేశ్‌లు 149వ ర్యాంకులో నిలిచాయి. తాలిబన్‌పాలనలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్ 17 స్కోరుతో 165వ స్థానంలో ఉంది. ఇక ఈ జాబితాలోచైనా 76వ స్థానంలో ఉంది. ఈ జాబితాలో అత్యంత అవినీతిమయమైన దేశంగా సౌత్ సూడాన్ నిలిచింది. ఈ జాబితాలో సౌత్ సూడాన్ 180వ ర్యాంక్‌తో 08 స్కోరు సాధించింది. ఆ తర్వాత సోమాలియా 9 స్కోరుతోను, వెనిజులా పదిస్కోరుతోను, సిరియా 12, యెమెన్ 13, లిబియా 13, ఈక్వటోరియల్ గునియా 13, నికాగ్వా 15తోఅత్యంత అవినీతిమయ దేశాలుగా నిలిచాయి.

## హైకోర్టు 'నో'

>> తోసుకురావడంతో ఈ తొక్కిసలాట ఘటన జరిగింది. ఈ తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయ పడ్డారు. ఈ ఘటనపై టిటిడి చైర్మన్ సైతం క్షమా ణలు చెప్పారు. మృతులకు ఎక్స్ గ్రేషియా ప్రకటిం చారు. క్షతగాత్రులకుసైతం నష్ట పరిహారం అందిం చారు. ఈ నేపథ్యంలో ఈ తొక్కిసలాట ఘటనపై సీబీఐతో దర్యాప్తు చేయించాలంటూ ఇద్దరు వ్యక్తులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే ఈ ఘటనపై న్యాయ విచారణకు ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ఈ ఘటనపై సిబిఐ దర్యాప్తు అవసరం లేదని హైకోర్టు అభిప్రాయపడింది.

## అనుచితం

>> ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈ సందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

## పరిహారం

>> హైకోర్టు ఇచ్చిన తీర్పును శ్యాంప్రసాద్ సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన సుప్రీంకోర్టు లక్ష్మీ కుటుంబానికి రూ.9,64,52,220 చెల్లించాలని ఏపీఎస్ఆర్టీసీని ఆదేశించింది.

# మొక్కులు తీర్చడానికే ఆలయ సందర్శనం

>> అధ్యక్షులు డాక్టర్ యోగిదాస్, ఇతర సభ్యులు పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికారు. కేరళ సంప్రదాయంతో ఆలయ పండితులు పవన్ కళ్యాణ్ పూర్ణకుంభ స్వాగతం పలికారు. తర్వాత ఆయన ఆలయ సంప్రదాయాలను అనుసరించి ప్రదక్షిణ చేశారు. అనంతరం అగస్త్య మహర్షికి పవన్ కళ్యాణ్ సంప్రదాయబద్ధంగా మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న ఇతర మహా ఋషుల ఆలయాలను దర్శించుకున్నారు. ఆలయ ఆకృతిని, కట్టడాలను ఆసక్తిగా పరికించారు. ఆశ్రమ వివరాలను ఆసక్తిగా తెలుసుకున్నారు.

అనంతరం అగస్త్య ఆశ్రమంలో ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే మూలికలు, మొక్కల గురించి ఆశ్రమ వైద్యులు విష్ణు యోగి, మణి యోగి వివరించారు. అగస్త్య మహర్షి పురాణాల్లో, వేదాల్లో చెప్పినట్లుగా కీలకమైన మర్మ చికిత్సకు మూలికలు ఎలా ఉపయోగపడతాయి అన్నది కూడా అడిగి తెలుసుకున్నారు. కలరిపయట్టు యుద్ధకళ గొప్పదనం గురించి, ఆశ్రమం ఆవరణలోనే ఉన్న శివలింగం ప్రాసస్త్యాన్ని కూడా పవన్ కళ్యాణ్ తెలుసుకున్నారు. లింగ శక్తి, శ్రీ శక్తి గురించి వివరించే పటాలను, చిత్రాలను పరికించారు. శివలింగం చెంతనే ఉన్న అఖండ జ్యోతికి నమస్కరించారు. ఆశ్రమంలోనే ఉన్న గోశాలకు వెళ్లారు. ఆయుర్వేద చికిత్సలో గోవుల గొప్పతనాన్ని కూడా ఆశ్రమ నిర్వాహకులు పవన్ కల్యాణ్ వివరించారు.

ఆయుర్వేద వైద్యం గురించి అడిగి తెలుసుకున్న పవన్ కళ్యాణ్ సుదీర్ఘంగా పవన్ కల్యాణ్ బాధపెడుతున్న నడుము నొప్పి, స్పాండిలైటిస్ సమస్యకు ఆయుర్వేదంలో అవలంబించే చికిత్స విధానాలను పవన్ కళ్యాణ్ ఆశ్రమ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అగస్త్య మహర్షి దర్శనం అనంతరం ఆశ్రమంలో ప్రత్యేకంగా అందించే చికిత్సాలయాన్ని సందర్శించారు. అగస్త్య ఆశ్రమానికి సుదూర ప్రాంతాల నుంచి వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స నిమిత్తం ప్రతి రోజు 200 మందికి పైగా వస్తుంటారు. సుమారుగా 100 పడకల ప్రత్యేక వైద్యశాల వీరికి ఉంది. దీనికోసం 12 మంది వైద్యులతోపాటు సిబ్బంది ఇక్కడ పని చేస్తుంటారు. వివిధ దీర్ఘకాలిక నొప్పులు అలాగే ఎముకలకు సంబంధించిన ఇబ్బందులు ఉన్నవారికి వీరు ప్రత్యేకంగా ఆయుర్వేదంతోపాటు మర్మ చికిత్సను చేస్తారు. ఆయుర్వేదం మనిషిపై ప్రభావం చూపడానికి కాస్త సమయం తీసుకుంటుందిగాని, కచ్చితంగా దీర్ఘకాలంలో ఆరోగ్యానికి మంచిదని వైద్యులు పవన్ కళ్యాణ్‌కు చెప్పారు. దీంతోపాటు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయుర్వేదంలో ఉన్న చికిత్స పద్ధతులను వివరించారు. అగస్త్యమహర్షి వేదాల్లో వివరించిన చికిత్స పద్ధతులు, సంప్రదాయాల గురించి ఆశ్రమ వైద్యులు పవన్ కళ్యాణ్‌కు వివరించారు. ఈ రోజు సాయంత్రం తిరువనంతపురంలోని పరశురామస్వామి ఆలయాన్ని పవన్ సందర్శించనున్నారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ దక్షిణాది రాష్ట్రాల పర్యటన కొనసాగుతోంది. ఆయన అక్కడ ప్రముఖ ఆలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించ నున్నారు. వైరల్ జ్వరం నుంచి కోలుకున్న పవన్ సనాతన ధర్మపరిరక్షణలో భాగంగా ఈ పర్యటన చేపట్టారు. మూడు రోజులపాటు కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని దేవాలయాలను సందర్శిస్తారు.

**ఇది నా వ్యక్తిగత పర్యటన**

అగస్త్య మహర్షి ఆలయంలో పవన్ ప్రత్యేక పూజల అనంతరం మీడియాతో మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల ఆలయాల సందర్శన అనేది పూర్తిగా నా వ్యక్తిగత అంశమన్నారు.. రాజకీయాలకు సంబంధం లేదు. సుమారు నాలుగున్నర సంవత్సరాల క్రితం చెల్లించుకోవలసిన మొక్కుల నిమిత్తం నా ఆరోగ్యం సైతం అంతగా సహకరించకున్నా రావాల్సి వచ్చిందన్నారు. కేరళతో పాటు తమిళనాడులో ఉన్న ఆలయాలను దర్శించుకుంటున్నాను. ఎర్ర చంద నాన్ని అక్రమ రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు స్వాధీనం చేసుకుం టున్నారు. ఎర్రచందనం అమ్మకం విషయంలో దేశం మొత్తానికి నూతన విధానం తీసుకురావాలని కేంద్రాన్ని కోరాము' అని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీ వ్యవహారంపై ఏర్పాటు అయిన ప్రత్యేక దర్యాప్తు బృందం - ఈ వ్యవహారంలో పాత్ర ఉన్న వాళ్లని అరెస్టు చేయడం కేసు దర్యాప్తులో భాగం. సంతోషించదగిన విషయం. భవిష్యత్తులో కూడా తిరుమల తిరుపతి దేవస్థానం విషయంలో జాగ్రత్తలు పాటించాలి. వెంకటేశ్వర స్వామి ప్రసాదాల్లో కానీ, ఇతర వ్యవహారాల్లో తగు జాగ్రత్తలు పాటించాలి.

# ఇంగ్లండ్‌తో వన్డేసిరీస్‌లో టీమిండియా క్లీన్‌స్వీప్
## 142 పరుగుల తేడాతో భారత్ విజయం

**అమ్మదాబాద్, ఫిబ్రవరి 12:** ఇంగ్లండ్‌తోజరిగిన మూడే వన్డేలో టీమిండియా 142పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి మూడువన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్‌చేసింది. కీలక బ్యాటర్లంతా రాణిం చడంతో తొలుత భారత్ 50 ఓవర్లలో 356 పరుగులుచేసి ఆలౌట్ అయింది. శుభ్‌మన్‌గిల్ 102 బంతుల్లో 14ఫోర్లు, మూడు సిక్స్‌లతో 112 పరుగులుచేసాడు. భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్‌కు బోణీ దక్కినా తర్వాత చతికిలపడింది. ఆ జట్టు 34.2 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ అయింది. టామ్ బాంటన్38, ఆట్కిన్సన్ 38 పరుగులుచేసి వీరుమాత్రమే టాప్‌స్కోరర్లుగా నిలిచారు. ఓపెనర్లు ఫిల్‌సాల్ట్ 23, బెన్‌డకెట్ 34పరుగులుచేసారు. జోరూట్ 24, హ్యారీబ్రూక్ 19, బట్లర్ ఆరు, లివింగ్‌స్టన్ తొమ్మిది పరుగులేచేసి నిరాశపరిచారు. చివరిలో ఆట్కిన్సన్ పోరాటంతో ఇంగ్లండ్ తన స్కోరును 200కిపైగాచేయగలిగింది. భారత బౌలర్లలో అర్షదీప్, హర్షిత్‌రాణా, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా వాషింగ్టన్ సుందర్, కుల్దీప్‌యాదవ్‌కు తలోవికెట్ దక్కింది. భారత్ బ్యాటర్లలో గిల్ సెంచరీతోపాటు శ్రేయస్ అయ్యర్ 78 పరుగులుచేసాడు. 64 బంతుల్లో ఎనిమిది ఫోర్లు,రెండుసిక్స్‌లుసాధించాడు. విరాట్‌కోహ్లీకూడా 55 బంతుల్లో ఏడుఫోర్లు ఒకసిక్స్‌తో 52పరుగులు చేసి ఫామ్‌లోకి వచ్చాడు. రోహిత్‌శర్మ ఒకే ఒక్కపరుగుచేసి నిరాశకు గురిచేసాడు. కెఎల్‌రాహుల్ 20 బంతుల్లో మూడు ఫోర్లు ఒకసిక్స్‌తో 40 పరుగులతోరాణించాడు. హార్థిక్ పాండ్య తొమ్మిది బంతుల్లో రెండుసిక్స్‌లుబాది 17 పరుగులుచేసినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్‌నాలుగు, మార్క్‌వుడ్ రెండు, సకిబ్ ఆట్కిన్సన్,జోరూట్ ఒక్కో వికెట్ తీసారు. ఈ సిరీస్‌లో చెలరేగిన శుభ్‌మన్‌గిల్‌ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. గిల్ తొలివన్డేలో 87, రెండో వన్డేలో 60 పరుగులుచేసాడు. ఇక మూడో వన్డేలో సెంచరీచేయడంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకూడా అందుకున్నాడు.

# నదుల అనుసంధానమే లక్ష్యం

>> నాయుడు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు ఒక సవాల్ వంటిదన్నారు. పంచాయతీరాజ్ శాఖ ప్రజంటేషన్‌పైన ఆయన స్పందిస్తూ నరేగా నిధులు సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. ఈ నెల, వచ్చే నెల ఎంతమేర పనులు చేస్తారో ఆ మేరకు పూర్తి చేయాలన్నారు. వచ్చే సంవత్సరం టార్గెట్స్‌ను మరింత పెంచుకుని పనిచేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాలు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల నిస్తేజంగా మారాయని తెలిపారు. మూడు దశాబ్దాల చరిత్ర మన డ్వాక్రా సంఘాలకుందని వివరించారు. ఒకప్పుడు మన డ్వాక్రా సంఘాల మహిళలు హిందీ భాష రాకపోయినా ఇతర రాష్ట్రాలకు వెళ్లి డ్వాక్రా ఫిలాసఫీ బోధించి వచ్చిన సందర్భాలున్నాయన్నారు., అయితే ఇప్పుడు ఆ స్ఫూర్తి సంఘాల్లో లోపించిందన్నారు. డ్వాక్రా సంఘాలు తీసుకుంటున్న రుణాలు ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. వివిధ పథకాల కింద డ్వాక్రా సంఘాలకు రూ.50 వేల కోట్ల లింకేజీ పెడుతున్నామని, అలాంటప్పుడు ఈ సంఘాల పనితీరు మెరుగుపరిచేలా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ఆయా డ్వాక్రా సంఘాల్లో ఏఏ నైపుణ్యాలున్నాయి, వారు చేసే వ్యాపారం ఎలా ఉంది తదితర అంశాలన్నీ బేరీజు వేసి వారిలో మళ్లీ చైతన్యం తీసుకొచ్చి సత్ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు అభివృద్ధి చెందాలన్నారు. టూరిజంలో పాలసీ తెచ్చామని ఇంప్లిమెంటేషన్ వేగవంతం చేయాలని సీఎం అన్నారు.ఏటికొప్పాక బొమ్మల కాన్సెప్ట్ తో తయారు చేసిన శకటానికి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ స్థాయిలో మూడవస్థానం వచ్చిందని అలాంటి వాటికి మరింత ప్రచారం కల్పించాలి అన్నారు. పాలసీ ఇచ్చాం. కానీ దానికి అనుగుణంగా పెట్టుబడులు రావాలి.మనం సైట్లు ఇవ్వడానికి అనుకూలం అంత మూమెంట్ లేదు. చాలా మంది రూమ్స్ కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి చాలా అవకాశాలున్నాయి. క్రియేటివ్, ప్లానింగ్ ప్రకారం అధికారులు వెళ్లాలి. అన్ని గ్రూపులు ఏపీకి రావాలని సిద్ధంగా ఉన్నాయి. రీసోర్సెస్ బిల్డ్ చేసుకోవాలి. పర్యాటక అంటే మనీ కాదు క్రియోటివిటీ కావాలి. సెంట్రలైజడ్ ప్రాజెక్టులకు కేంద్ర మందుకు వస్తున్నాయి. హోటల్స్ను పిపిపి పద్ధతిలో నడపించాలి.. పర్యాటకాభివృద్ధికి క్రియోటివిటీతో ముందుకు వెళ్లాలి. టూరిజం మంత్రి పరిశ్రమల హోదా ఇవ్వడంతో చాల మందికి ముందుకు వస్తున్నారని తెలిపారు. లక్ష ఇళ్లను ఒకేసారి ప్రారంభిద్దాం. అర్బన్, రూరల్ హౌసింగ్ శాఖలు కలిసి ఐదేళ్లల్లో మొత్తం ఇళ్లు పూర్తి చేయాలి

ఇళ్లు లేనివారికి అర్బన్లో రెండు సెంట్లు, రూరల్లో 3 సెంట్లు కచ్చితంగా ఇవ్వాలని సిఎం అన్నారు. స్వంత స్థలం ఇవ్వడంతో పాటు ఇళ్లు కట్టుకోవడానికి డబ్బులు కూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇళ్ల విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచన ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్లు కట్టారు. కానీ ఎవ్వరూ వెళ్లడం లేదు. అవ్వన్నీ అగ్గిపెట్టేలా ఉన్నాయి. కాబట్టి మొత్తం డేటా తీసుకోవాలని ఆదేశించారు. వ్యక్తిగత ఇళ్లను జియోట్యాగింగ్ చేయాలని సూచించారు. వైకాంగ్రెస్ పార్టీ వాళ్లు ఇచ్చిన ఇళ్లు నిర్మాణం జరిగి ఉంటే వాటినే లబ్దిదారులకు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఇళ్లు ఉండాలి. లేని వారికి ఐదేళ్లల్లో ఇళ్లు కట్టిస్తాం. ఇళ్లతో పాటు కరెంటు, నీళ్లు, గ్యాస్, సోలార్ తోపాటు అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు.

# ఆదాయవనరుగా సముద్రతీరం

>> పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ ఓడరేవుల సమీపంలో అదనపు పోర్ట్ టెర్మినల్స్, పారిశ్రామిక క్లస్టర్‌లను అభివృద్ధి చేయడం ద్వారా, రెండు దశాబ్దాలలోపు దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం కార్గోలో హ్యాండ్లింగ్ 20 శాతం నిర్వహణను ఆంధ్రప్రదేశ్ నుంచి జరగాలన్న లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా ఎపిలో పోర్టు ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి సిద్ధమైంది. రాష్ట్రంలో మచిలీపట్నం, మూలపేట, రామాయపట్నం ఓడరేవుల పనులు వేగవంతం చేయడంతో పాటు, కొత్త పోర్ట్‌నగరాలను సృష్టించడానికి, పారిశ్రామిక క్లస్టర్‌లను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇవి 23 సంవత్సరాలలో కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం, ఈ పోర్టులలో 16,000 కోట్లకు పైగా పెట్టుబడులు ఉన్నాయి. ఇందులో దేశంలోనే తలమానికంగా ఉన్న విశాఖపట్నం పోర్టు నిర్వహణ బాధ్యతను విశాఖపట్నం పోర్ట్ అథారిటీ తీసుకుంది. రాష్ట్రంలో 974 కి.మీ తీరప్రాంతాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని రాష్ట్రానికి ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తు న్నారు. రాష్ట్ర స్థాయి డ్రైవ్‌లో భాగంగా విశాఖపట్నం పోర్టు ప్రధాన అప్‌గ్రేడే షన్‌కు సిద్ధమవుతోంది . ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, పరిశ్రమలు, పెట్టుబడులు (ఓడరేవులు) శాఖతో కలిసి, 2030 నాటికి 75 శాతం పోస్టులను వినియోగంలోకి తీసుకురావాలని ఎపి ప్రభుత్వం భావిస్తోంది. 2028 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఒక మ్యారీటైం యూనివర్సిటీ, నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా 5,000 మంది నిపుణులకు శిక్షణ ఇవ్వాలన్న ఆలోచన కూడా ప్రభుత్వం ముందు ఉన్నట్టు తెలుస్తోంది. పోర్టు టెర్మినల్స్, పారిశ్రామిక క్లస్టర్‌లను స్థానిక ప్రయోజనాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తారు. అదెలాఅంటే మచిలీపట్నం ఓడరేవు పొగాకు, గ్రానైట్ ఇతర సహజ రాళ్ళు, ఫార్మా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతికి అనుగుణంగా మార్గాలను సుగమం చేయనున్నారు.

రూ .5,155 కోట్ల వ్యయంతో మచిలీపట్నం పోర్టును అభివృద్ధి చేస్తున్నారు. దీని ద్వారా 35 మిలియన్ టన్నుల సామర్థ్యంతో నాలుగు బెర్త్‌లు (సాధారణ వస్తువులకు మూడు, బొగ్గు కోసం ఒకటి) నిర్మించనున్నారు.ప్రకాశం జిల్లాలోని వాడరేవు పోర్టు, గుంటూరు జిల్లాలోని నిజాంపట్నం ఓడరేవును ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్య విధానంలో బి.వో.ఓ.టి ప్రాతిపదికన నిర్మించాలన్న ప్రతిపాదన ప్రభుత్వ ముందు ఉంది.

ఆంధ్రప్రదేశ్ కొత్త మారీటైం విధానం, పెద్ద టెర్మినల్స్ ద్వారా ఓడరేవు సామర్థ్యాన్నిపెంచడం, ఓడరేవులలో నౌకానిర్మాణంలో పెట్టుబ డులను ఆకర్షించడంపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా ఓడరేవు ఆధారిత ఆర్థిక అభివృద్ధికి త్రిముఖ వ్యూహాన్ని రూపొందిస్తుంది. ఇతర మార్గాల కంటే జల రవాణా చౌకగాఉందనే వాస్తవాన్ని దృష్టిలోఉంచుకుని, పారిశ్రామిక పెట్టుబడు లను ఆకర్షించడానికి సహాయపడే భారీ ఓడరేవులను అభివృద్ధి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గంగవరం, కాకినాడ, కృష్ణపట్నంతో సహా ఏడు ఓడరేవులు ఉన్నాయి. ప్రధాన పోర్టులతో వీటిని అనుసంధానం చేసి రాష్ట్రంలో గ్లోబల్ షిప యార్డ్ మోడల్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## వారం - వర్జ్యం

తేది : 13-02-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
కృ.పాడ్యమి రా.8.22
మఖ రా.9.06
వర్జ్యం : ఉ.5.47-7.31
దు.ఉ.10.35-11.21, 2) మ.3.11-3.57
శుభసమయం : ఉ.11.15-12.00,
సా.6.30-7.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వస్తు, వస్త్రాలాభాలు పొందుతారు.

**వృషభం:**గృహ నిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు. పుణ్యక్షేత్రాలు సందర్శనం.

**మిథునం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వస్తు కొనుగోలు.

**కర్కాటకం :** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. మిత్రుల కలయిక.

**సింహం:** రుణాల కోసం అన్వేషిస్తారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**కన్య :**ముఖ్యమైన నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ప్రయాణాలు.

**తుల :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు నిదానంగా పరిష్కరించుకొంటారు. ఆహ్వానాలు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో అనుకోని లాభాలు పొందుతారు. వాహనసౌఖ్యం.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. స్వల్పధనలాభం.

**మకరం:** ఆరోగ్యం పట్ల అతిజాగ్రత్త అవసరం. చోరభయం వుంటుంది.

**కుంభం:** అనుకోని సమస్యలు ఎదురై చికాకు పెడతాయి. సేవకార్యక్రమాలలో పాల్గొంటారు.

**మీనం :** రాబడి పెరుగుతుంది. రుణాలు తీరుతాయి. శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

13-02Pg3exHMNWJQEKTR.qxd0/p:13-02Pg3exHMNWJQEKTR.qxd 1/1/02 7:44 AM Page 1



## రాష్ట్రంలో 26వేల సీవీడ్ కల్చర్‌ర్యాఫ్ట్‌ల ఏర్పాటు

**విజయవాడ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సీవీడ్‌ను పెంచేందుకు అవసరమైన 26వేల ర్యాఫ్ట్‌లు ఏర్పాటుచేసినట్లు కేంద్ర మత్స్యశాఖ మంత్రిరాజీవ్ రంజన్‌సింగ్ తెలిపారు. బదులిచ్చారు. దీనివల్ల 1513 మంది ప్రయోజనం పొందుతారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగేళ్లలో 501827 మంది క్రియాశీల కూలీల జాబ్‌కార్డులు తొలగించినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కమలేష్ పాసవాన్ తెలిపారు. 2021-22 లో 10654 , 2022-23లో 256678, 2023-24లో 154658 , 2024-25లో కార్డులు తొలగించినట్లు చెప్పారు. అయితే 2024 జనవరి 1 నుంచి 2025 ఫిబ్రవరి 2 మధ్య కాలంలో కొత్తగా 308475 జాబ్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి సడక్ యోజన కింద ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన రహదారుల్లో ఇంకా 1950 కి.మీ పొడవైన 380 రోడ్లు, 92 వంతెనల నిర్మాణం పెండింగ్‌లో ఉన్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కమలేష్ పాసవాన్ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ పథకం కిందరాష్ట్రానికి 20413 కి.మీ. పొడవైన 5416 రహదారులు, 375వంతెనలు మంజూరుకాగా ఇప్పటివరకు 17873 కి.మీ పొడవైన 5036 రహదారులు, 283 వంతెనల నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. ఆయన లోక్‌సభలో తెలుగుదేశం పార్టీ ఎంపీ అప్పలనాయుడు అడిగిన ప్రశ్నకు ఆంధ్రప్రదేశ్ జైళ్లలో 15 మంది మరణశిక్ష పడ్డ ఖైదీలు ఉన్నట్లు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తెలిపారు. ఆయన లోక్‌సభ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

## ఆ నలుగురు కస్టడీలో ఏం చెబుతారో?

### - కల్తీనెయ్యి సరఫరాపై మరింత కూపీలాగుతున్న సిబిఐ సిట్




**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీ నెయ్యి సరఫరా చేసిన పాపంలో రిమాండ్‌లో ఉన్న నలుగురు నిందితుల్ని సిబిఐ సిట్ అధికారులు కస్టడీకి తీసుకుంటే, సరపరాకు సంబంధించి ఎలాంటి వివరాలు వెల్లడిస్తారనేది ఇప్పుడు కీలకంగా మారింది. బోలేబాబాడైరీ, ఏఆర్‌డైరీ, వైష్ణవి డైరీలకు సంబంధించి మరో పదిమందివరకు సిబ్బంది సిట్ అదుపులోనే ఉండటంతో కీలక వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. ఈ డైరీలకు చెందిన మేనేజర్ల నుండి అధికారులు, ల్యాబ్ సిబ్బంది, ట్యాంకర్ల డ్రైవర్లు సిట్ అదుపులో ఉన్నవారే. ఇప్పటికే కొంతమంది వ్యక్తుల ఇళ్ళలోనూ సిబిఐ సిట్ బృందాలు తనిఖీలు చేసి కీలక ఆధారాలు సేకరించడంతో ఇప్పుడు కస్టడీకి తీసుకునే నలుగురు ప్రధాన పాత్రదారులు సిబిఐకి ఏం చెప్పనున్నారనేది పలువురిలో గుబులురేకెత్తిస్తోంది. టిటిడికి గత మూడు నాలుగేళ్ళలో నెయ్యిసరఫరాకు సంబంధించి అనుమతిలిచ్చిన అసలు సూత్రధారులు ఎవరనేది తేల్చాలనేది సంచలనంగా మారింది. గత ఐదేళ్ళలో కనీసం నెయ్యితయారీ అర్హతలేని డైరీలు టెండర్లు దక్కిం చుకోవడం వెనుక టిటిడి పెద్దలు, అధికారుల పాత్ర తేల్చేపనిలో భాగంగా ఆ నలుగురినీ లోతుగా విచారణ చేస్తే తప్ప నిజం బయటకు రాదనేది సిబిఐ సిట్ అధికారుల ఆలోచన. ఇప్పటికే రిమాండ్‌లో ఉన్న నిందితులు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డాల కస్టడీ కోరుతూ సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దేవునికే మోసం చేసి కల్తీనెయ్యి పంపిన కేసులో కీలకంగా ఉన్న తమిళనాడు ఏఆర్ డైరీ, వైష్ణవీడైరీ, బోలేబాబాడైరీలు మూడింటిని కూడా శాశ్వతంగా మూసివేసే పరిస్థితులు లేకపోలేదనేది తెలుస్తోంది. అతి పెద్ద ధార్మికసంస్థ టిటిడినే ఇలా మోసం చేశారంటే ప్రజలకు విక్రయిస్తున్న పాలు, పెరుగు, నెయ్యి ఎంతవరకు నాణ్యతతో కూడినవనేది ఇప్పుడు ఆందోళనకలిగిస్తున్న విషయం. తిరుపతి,తిరుమలలో టిటిడికి సంబంధించి నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న పాలడైరీ యజమానులు, కాంట్రాక్టర్లు, పాలడైరీల సామర్థ్యం, నెయ్యిట్యాంకర్లు సరఫరా, టిటిడి మార్కెటింగ్ గిడ్డంగులు తనిఖీ తదితర అంశాలపై కూడా ఆదారాలుసేకరించడంతో బాటు టిటిడిలో సంబంధిత విభాగం అధికారులు, ఉద్యోగులను విచారణ చేసి కీలకమైన సమాచారం కూడా రాబట్టారు.అసలు ఈ డైరీలకు కాంట్రాక్టు ఎలా కేటాయించారు, నెయ్యిసరఫరాలో ఏదేని మతలబు చేశారనేది ఈ కల్తీ పాపంలో కీలక సూత్రధారులను తేల్చే పనిలో సిబిఐ సిట్ అధికారులు వ్యూహాత్మకంగా ముందుకు కదులుతున్నారు. లోపాయికారి ఒప్పందం, తప్పిదాలు చేశారనేది సిబిఐ విస్తుపోయే నిజాలు సేకరించింది. గత ఐదేళ్ళలో ఉన్నటువంటి టిటిడి అధికారులు, గత ధర్మకర్తల మండలికి ఈ వాస్తవాలు తెలియవా?!తెలిసినా కమీషన్ల కోసం కక్కుర్తిపడి నోరుమూసుకుని పాలనసాగించారా అనేదిసిబిఐ సేకరించిన ఆధారాల్లో కీలకంగా మారాయి. గత ఏడాది జూన్‌లోనే లడ్డూలకు కల్తీనెయ్యి వాడారనేది గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబరేటరీ (పరిశోధనశాల) నుండి ఆధారాలు సేకరించారు. ఈ ఫలితాల్లో నెయ్యికల్తీ అయిన మాట వాస్తవమేనని, అయితే కొన్ని రకాల ఆహార పదార్థాల నూనెలు కలిపారని టిటిడి అధికారులు కూడా నివేదికలు వెల్లడించారు.కల్తీనెయ్యి కేసులో ఇప్పుడు అసలు సూత్రధారుల అరెస్టు తప్పవనేది తెలుస్తోంది.

# తిరుమల సమాచారం

## నామస్మరణ, సంకీర్తనతో మోక్షప్రదం

### - త్రైమాసిక మెట్లోత్సవంలో వక్తలు



**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో భగవంతుని నామస్మరణ, సంకీర్తనతోనే మోక్షానికి అవసరమైన జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తెలిపారు. కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతిలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం నిర్విఘ్నంగా సాగుతుందోని తెలిపారు. మానవులు శ్రద్ధతో, భక్తితో దైవనామం స్మరణచేస్తే జీవనం సుఖమయవుతుందన్నారు. బుధ వారం వేకువజామున త్రైమాసిక మెట్లోత్సవంలో భాగంగా అలిపిరి పాదాలమండపం వద్ద దాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో 3,500మంది భజనమండళ్ల సభ్యులతో కలసి తిరుమలకు భజనలు చేసుకుంటూ కాలినడకన చేరుకున్నారు. టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి పిఆర్ ఆనందతీర్థాచార్య, సభ్యులు పాల్గొన్నారు.

## మాఘపౌర్ణమి - వైభవంగా రామకృష్ణతీర్థ ముక్కోటి పూజలు



**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలగిరుల్లో రామకృష్ణతీర్థముక్కోటి వేడుకలు బుధవారం మాఘమాసం పౌర్ణమి సందర్భంగా జరిగాయి. తీర్థంలో కొలువై ఉన్న శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణభగవానుల విగ్రహాలకు పాలు, పెరుగు, తేనె,చందనం తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. దారిపొడవునా భక్తులకు సకల సౌకర్యాలు, భద్రత,అన్నప్రసాదాలు కల్పించారు. నడకమార్గాలు సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు.

## సద్యోముక్తితో భక్తులు పునీతం: శివరాత్రికి శ్రీకారం

## త్రిశూలాల స్నానంతో స్వర్ణముఖి కళ కళ



త్రిశూలాన్ని స్వర్ణముఖి నదిలో నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 12 ప్రభాతతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం లో నిర్వహించే ఉత్స వాల్లో మాఘమాస పౌర్ణమి సందర్భంగా సద్యో ముక్తి వ్రతం ఆచరించ టం ఆనవాయితి. ఈ ఏడాది ఆలయంలో నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందడి చోటు చేసుకుంది. బుధవారం త్రిశూల స్నానంతో ఈ హడావిడి చోటు చేసుకుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు మాఘ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే ఉత్సవాన్ని సద్యోముక్తి వ్రతం అని, ఏటి ఉత్సవం,చక్రస్నానం అని చెబుతారు. ఈ సందర్భంగా త్రిశూలాన్ని స్నానమాచరిస్తారు కాబట్టి త్రిశూల స్నానం అని ప్రఖ్యాతి చెందింది. ఈ ఉత్సవం ఈ ఏడాది ఆలయ సంప్రదాయాలు, ఆచారాల మేరకు ఆలయార్చకులు, స్థానిక బ్రహ్మణ పెద్దలు నిర్వహించారు. ఆలయంలో ఓ వైపు శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు హడావిడి మరో వైపు ఉత్సవాల సంబరాలు చోటు చేసుకున్నాయి. సద్యోముక్తి ఉత్సవం సందర్భంగా స్వర్ణముఖి నది నిండిపోయింది.అయితే గతంతో పొల్చుకుంటే ఈ ఏడాది ఇఒ టి.బాపిరెడ్డి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో ఏర్పాట్లు అద్భుతంగా చేపట్టారు. ప్రతి ఏడాది స్నానానికి భక్తులు, మహిళా భక్తులు తోసులాట తొక్కిసలాట చోటు చేసుకునేది అయితే ఈ సారి అలాంటి సమస్య లేకుండా ప్రత్యేకంగా చలము ఏర్పాటు చేసారు. అధికారులు ఎలాంటి విమర్శలు ఆరోపణలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయంలో రెండు కాలాలకు సంబంధించి దేవస్థానమే అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవర్ల విగ్రహాలైన సోమా స్కంద మూర్తి, జ్ఞాన ప్రసూ నాం బదేవి, వళ్ళి సుబ్ర మణ్యం స్వామి, వినాయ కుడు, భక్తకన్నప్ప, చండీ కేశ్వరుల విగ్రహాల్ని అలంకార మం డపంలో అలం కార గురుకుల్ రాజేష్ చక్కగా ముస్తాబు చేసి బోయిలు మోసుకొస్తుండగా శాసనసభ్యుని సతీమణి బొజ్జల రిషితారెడ్డి, ఇఒ డి.బాపిరెడ్డి ఆల యాధి కారు లు, సిబ్బంది మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో సన్నిధివీధి గుండా జలవినాయకుని ఆలయం నుంచి సువర్ణముఖి నదిలోకి తీసుకొచ్చారు.

ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సంకల్పంతో పంచమూర్తులకు పూజలు అభిషేకాలు,

హోమాలు ప్రారంభించారు. ఆలయ వేద పండితులు సద్యోముక్తి ఉత్సవానికి సంబంధించి స్థలపురాణంలోని కథను చదివి భక్తులకు వినిపించి పరవశింపజేశారు. తరువాత త్రిశూలాన్ని నదీ స్నానానికి తీసుకెళ్ళారు, త్రిశూలాన్ని వెంట వేదపండితులు మంత్రాల్ని ఘోషిస్తూ నదిలో స్నానమాచరింపజేశారు.

### విజయవాడ సితార సెంటర్‌లో

## భారీ అగ్నిప్రమాదం



**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధివిజ**యవాడ సితార సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం జరిగింది. సితార సెంటర్ వద్ద కశ్మీర్ జలకన్య ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు. ఎగ్జిబిషన్‌లో బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. భారీగా మంటలు ఎగసి పడ్డాయి. దీంతో ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో నివశిస్తున్న ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైరింజన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. మంటలు ఎగసిపడటానికి షార్ట్ సర్క్యూట్ కారణమని కొంతమంది, సిలిండర్ పేలుడు కారణమని మరికొంతమంది భావిస్తున్నారు.

## దేవుని ఆశీస్సులతో శుభాలు కలగాలి

### - ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్



**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** బీహార్‌కు చెందిన రాజకీయవేత్త, పలురాష్ట్రాల రాజకీయ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ దంపతులు బుధవారం వేకువజామున తిరుమల శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. వేకువజామున స్వామి వారికి జరిగే సుప్రభాతం, తోమాల సేవలో పాల్గొని వెంకన్నను దర్శించుకున్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ అన్నీ శుభాలు కలగాలని కోరుకున్నట్లు తెలిపారు. స్వామివారి దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.


భారత ప్రభుత్వము
కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ
కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ వారి కార్యాలయము
ఆంధ్రప్రదేశ్ సర్కిల్, మైక్రోవేవ్ బిల్డింగ్,
పీ & టి గాంధీ కాలనీ, ఎం.జి.రోడ్, విజయవాడ-520010
టెలిఫోన్ : 0866-2484047. టోల్ ఫ్రీ: 1800-425-4405
తేది: 06.01.2025

పత్రికా ప్రకటన

టెలికాంశాఖ, ఆంధ్రప్రదేశ్ సర్కిల్ - 'త్రైమాసిక పింఛను అదాలత్'

ఆంధ్రప్రదేశ్ టెలికాంశాఖ యొక్క పింఛనుదారుల కొరకు 'త్రైమాసిక పింఛను అదాలత్' తేది: 21.03.2025 (శుక్రవారం) 11.00గం. నుండి 13.30గం. వరకు నిర్వహించబడును. కావున, టెలికాంశాఖ మరియు బి.ఎస్.ఎన్.ఎల్. పింఛనుదారులు తమ పింఛను మరియు తత్సంబంధిత సమస్యలను లిఖితపూర్వకంగా తేది: 28.02.2025 లోపు 'అకౌంట్స్ ఆఫీసర్ (పెన్షన్), ఆంధ్రప్రదేశ్ సర్కిల్. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్స్, మైక్రోవేవ్ బిల్డింగ్, పీ & టి గాంధీ కాలనీ, ఎం.జి. రోడ్, విజయవాడ - 520010' కు లేదా ఈ-మెయిల్ ద్వారా 'appension.ccaap-dot@gov.in' నకు పంపవలెను. గడువు తరువాత అందిన అర్జీలు పింఛను అదాలత్ ముందు ఉంచబడవు. కేవలం పింఛనుదారుల నుండి వచ్చే అర్జీలు మాత్రమే అదాలత్‌నకు స్వీకరించబడును.

పింఛనుదారులు తమ అర్జీలలో వారి పింఛను పేమెంట్ ఆర్డర్ నంబరు, పదవీ విరమణ తేదీ, యూనిట్ మరియు తమ మొబైల్ నంబరును విధిగా వ్రాయవలెను. అర్జీపై మరియు అర్జీ పంపు కవరు మీద 'త్రైమాసిక పింఛను అదాలత్' అని విధిగా వ్రాయవలెను.

సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ (పెన్షన్)
కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ కార్యాలయం
ఆంధ్రప్రదేశ్ సర్కిల్, విజయవాడ.

CBC 06255/12/0004/2425


## కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలిసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలిసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 12ప్రభాత వార్త** బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరితో కలిసి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు బుధవారం కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖమంత్రి నితిన్‌గడ్కరీని ఢిల్లీలో కలిశారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో అవసరమైన రహదార్లు, బ్రిడ్జీల నిర్మాణానికి నిధులు కేటాయించి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఇఆర్ కేంద్రమంత్రిని కోరారు. నియోజకవర్గం అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యేకు మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం అత్యధిక మోజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన ఎన్ఇఆర్‌ను ఆయన అభినందిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించి పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరును తీసుకురావాలని ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌కు కేంద్రమంత్రి సూచించారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి అచ్చెన్నాయుడు

### హత్యకు గురైన తహసీల్దార్ రమణయ్య భార్య అనూష డిప్యూటీ తహసీల్దార్‌గా నియామకం



**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంకు చెందిన తహసీల్దార్ రమణయ్య గత ఏడాది ఫిబ్రవరి 2 వ తేదీ హత్యకు గురయ్యారు. ఈ నేపథ్యంలో రమణయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని, రమణయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎన్నికల ముందు ప్రస్తుత రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ హత్యకు గురైన రమణయ్య భార్య అనూషను డిప్యూటీ తహసీల్దార్ గా నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వు లను విజయవాడలోని తన కార్యాలయంలో అచ్చెన్ననాయుడు అనూషకు స్వయంగా అందించారు. రమణయ్య భార్య అనూషకు కారుణ్య నియామకంలో భాగంగా డిప్యూటీ తహసీల్దార్‌గా నియమించేందుకు మంత్రి ప్రత్యేకంగా కృషి చేశారు. తమను ఆదుకుని, న్యాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైల్వే బడ్జెట్ కోసం ఎదురు చూస్తున్న ఆశావహులు



**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో ఏటా ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించే నిధుల వివరాలకు సంబంధించిన బడ్జెట్ రైలు బండి (పింక్ బుక్‌ను)రాక కోసం ఆశావాహులు,రైల్వే యంత్రాంగం ఆతృతగా ఎదురు చూస్తోంది. ఈ ఏడాది పింక్ బుక్ ఇప్పటివరకు విడుదల చేయకపోవడంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఏప్రిల్ నుండి అమలులోకి రానున్న 2025-26ఆర్థి ఆర్థిక సంవత్సరంలో ఆయా రైల్వే జోన్‌లు,ఉత్పత్తి కార్మాగారాలకు,నూతన రైలు మార్గాలు,నూతన రైలు మార్గాల సర్వేలు,డబ్లింగ్,విద్యుదీకరణ రైలు మార్గాల పునర్నిర్మాణం,ట్రాఫిక్ సదుపాయాల కల్పన,ప్రయాణికుల,సిబ్బంది విభాగాలకు సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పన ఇతరాత్ర ప్రాజెక్టులకు కేటాయించిన నిధుల మంజూరుకు సంబంధించిన సమగ్ర వివరాలు గల పింక్ బుక్‌ను రైల్వే మంత్రిత్వ శాఖ ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి(గతంలో రైల్వే మంత్రి)బడ్జెట్ ప్రవేశపెట్టిన కొద్దిరోజుల్లోనే విడుదల చేసేది. కానీ ఈ ఏడాది ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టి 12రోజులు అయినా ఇంతవరకు పింక్ బుక్ ఊసే లేకపోవడం అందర్ని ఆశ్చర్యపరుస్తోంది. ఈ విషయమై రైల్వే బోర్డు అధికార వర్గాలతో ప్రస్తావించగా ఈ ఆర్థిక సంవత్సరంలో విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌తో పాటు,రాయగడ రైల్వే డివిజన్‌లు ఏర్పాటు కానున్న నేపథ్యంలో వాటికి సంబంధించిన కేటాయింపుల వివరాలను,పాలనాపరమైన ఇతరాత్ర అంశాల కారణంగా పింక్ బుక్ రూపొందించడంలో రైల్వే బోర్డు యాజమాన్యం సంస్కరణల విభాగం అధికారులు నిమగ్నమై ఉన్నందున కొంతవరకు ఆలస్యం అవుతుందని,ఏమైనా ఏప్రిల్ నాటికి పింక్ బుక్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు.

## ముంతాజ్ హోటల్ నిర్మాణం ఆపేయండి

### - టిటిడి పరిపాలనభవనం ముందు స్వామీజీల నిరసన

**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం...పుణ్యక్షేత్రం తిరుపతిలో అలిపిరి సమీపంలో ముంతాజ్‌హోటల్ నిర్మాణానికి అనుమతులివ్వడం, ఆ యాజమాన్యం హోటల్ నిర్మాణాలు చేపట్టడాన్ని వెంటనే ఆపేయాలని, అనుమతులు రద్దుచేయాలని సాధువులు డిమాండ్ చేశారు. ముంతాజ్‌హోటల్‌ను రద్దుచేయాలని తిరుపతిలో టిటిడి పరిపాలన భవనం వద్ద స్వామీజీలు, హిందూ సంఘాలు, సాధుపరిషత్ ప్రతినిధులు ఆమరణదీక్షకు దిగారు. ముందుగా శ్రీవేంకటేశ్వకస్వామి చిత్రపటానికి పూజలు చేసిన అనంతరం దీక్షల్లో పాల్గొన్నారు. సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి దీక్షను ప్రారంభించారు. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. స్పష్టమైన ఆదేశాలు వచ్చేవరకు దీక్ష విరమించేప్రసక్తేలేదని తెగేసి చెప్పారు. హిందుత్వ నినాదంతో ఉపన్యాసాలు ఇచ్చిన డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పైన కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హోటల్ నిర్మాణానికి 2021లో భూమిని కేటాయించడం కూడా వివాదాస్పదమన్నారు. అక్కడ నిర్మాణపనులు ప్రారంభమయ్యాయని, వెంటనే రద్దుచేయాలని నిరసన తెలిపారు. వారాహి డిక్లరేషన్ అని చెప్పిన నాయకుడు కూడా దీనిపై స్పందించాలన్నారు.

## ప్రజలకు ఉపయోగకరంగా తపాల సేవలు: సిజిఎం ప్రకాశ్

**తిరుమల,ఫిబ్రవరి 12 ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి, వారికి ఉపయోగ కరంగా తపాల సేవలు అందిస్తున్నామని తపాలశాఖ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ ప్రకాశ్ తెలిపారు. బుధవారం ఉదయం ఆయన తిరు మలకు చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ NIWAS HOUSING FINANCE
(పూర్వపు) ఇండోస్టార్ హోమ్స్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై లిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093
ఇ-మెయిల్ :- connect@niwashfc.com CIN Number:- U65990MH2016PTC271587 సంప్రదించవలసిన నం:- శ్రీ దేవేంద్రబాబు-9700003700 , కాగిత కిషోర్- 9966111777

[ అనుబంధం-IV-A] స్థిరాస్తుల యొక్క అమ్మకానికి విక్రయ ప్రకటన [8(6) నిబంధనకు పర్కాటు చూడండి]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకానికి ఇ-వేలం విక్రయ ప్రకటన.
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 క్రింద NHFPL అధీకృత అధికారిచే ఋణగ్రహీత(లు) నుండి ఋణబకాయి మొత్తం వసూలు కొరకు ఇక్కడ క్రింద పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకొనుట విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)కు ఇందుమూలముగా ప్రకటన జారీచేయడమైనది. దిగువ సంతకందారునిచే క్రింద ఇక్కడ వివరింపబడిన విధంగా స్థిరాస్తి కొనుగోలు నిమిత్తం మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి M/s ఇన్వెంటన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (INVENTON) అనగా https://auctions.inventon.in యొక్క వెబ్ పోర్టల్ పైన ఆన్‌లైన్ దాఖలుకు ఆఫర్‌లు కోరబడుతున్నవి.
సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి సమయ లభ్యతకు సంబంధించి చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క ఏర్పాటు విషయం ఋణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది. 'ఏది ఎక్కడ ఉన్నదీ అక్కడ అలా', ప్రాతిపదికన ఏది ఎలా ఉన్నదీ అలా ప్రతిపాదికన ఆక్కడ ఉన్నది అలా' ప్రాతిపదికన, సహాయంపై ఆధారపడకుండా ప్రాతిపదికన సదరు ఆస్తి భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది. దాని వివరాలు ఇక్కడ క్రింద పేర్కొనబడిన విధంగా.

| ఋణగ్రహీత(లు) వివరాలు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క మొత్తం మరియు తేదీ | రిజర్వ్ ధర బయానా బిడ్ పెంపు మొత్తం | ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం |
| --- | --- | --- | --- |
| LNANDLAP-06210017171 బ్రాంచ్ : ఆంధ్రప్రదేశ్-విజయనగరం ఋణగ్రహీత: జగదీష్ ఖాపా సహ-ఋణగ్రహీత(లు): టూకె ఖాపా | 24/02/2023 రూ.5,13,631/-(రూపాయలు ఐదు లక్షల పదమూడు వేల ఆరు వందల ముప్పై ఒకటి మాత్రమే) 10/02/2023 నాటికి తిరిగి చెల్లింపు వరకు ఆపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో సహా | రూ.10,90,000/- రూ.1,09,000/- రూ.10,000/- | 04/03/2025 సమయం : ఉ.10.30గం. నుండి మ.12.30గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |

ఆస్తి కలిగి వున్నది : విజయనగరం-535101, గరివిడి మండలం, కొండపాలెం, Adm 429 చ.అ. ఇం.నం.4-67, TS నం. 153-2, 48 చ.గజాలు విస్తీర్ణంలోని నివాసిత భవనం, RCC స్లాబ్ భవనం, వార్డ్ 4 బ్లాక్, ఇం.నం.4-4-67. ఆస్తి యొక్క అదంతా, నాలుగు సరిహద్దులు:- ఉత్తరం : CC రోడ్, దక్షిణం : మండ సూర్యారావు యొక్క ఇల్లు. తూర్పు: బొత్స రాములు యొక్క ఇల్లు. పడమర : తెల్లా సూర్యారావు యొక్క ఇల్లు.

ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు :
1. విక్రయం యొక్క సవివరమైన నియమాలు మరియు నిబంధనలకు దయచేసి www.niwashfc.com పై ఏర్పాటు చేయబడిన లింక్‌కు రిఫర్ చేయండి మరియు మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్, https://auctions.inventon.in NHFPL యొక్క వెబ్‌సైట్‌కు.
2. మా పోర్టల్‌పై https://www.niwashfc.com/Auction-Notices లింక్ క్రింద ఆవస్నీ ప్రచురింపబడినవి.
3. కాబోరు బిడ్డర్‌లు ఇ-వేలానికి సంబంధించి ఏ విచారణకైనా, ఆస్తి యొక్క సమాచారం & తనిఖీకి, సపోర్ట్, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణకు మా సేల్స్ & మార్కెటింగ్ విభాగం మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి యొక్క క్లైంట్ సర్వీస్ డెలివరీ (CSD) విభాగాన్ని సంప్రదించవచ్చును. M/s. InventON సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ టెలి.నం. +91 9833478748/9029086321 మరియు ఇ-మెయిల్ ID: care@inventon.net లేదా manoj.das@inventon.net లేదా NHFPL, యొక్క అధీకృత అధికారి శ్రీ దేవేంద్రబాబు- 9700003700/కాగిత కిషోర్-9966111777 ద్వారా.
* గమనిక :- NHFPL విక్రయ ప్రకటనను ఋణగ్రహీత(లు) అందరికీ స్పీడ్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా జారీ చేస్తున్నారని దయచేసి గమనించ కోరుతున్నాము. ఎవరైనా పార్టీలకు అవి అందని పక్షంలో ఈ విక్రయ ప్రకటన యొక్క ప్రచురణ సర్వీస్ యొక్క పద్ధతికి ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.
ప్రదేశం : విజయనగరం, ఆంధ్రప్రదేశ్
తేదీ : 13.02.2025
సం/- అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

యువకులుగా ఉన్నప్పుడు తప్పులు చేయడం, పెద్దవారయ్యాక జీవనపోరాటం, వృద్ధాప్యంలో విచారం, ఇదే సాధారణంగా అందరి జీవితం.

-డిస్రాలీ

# అవినీతి వలయంలోనే?

భారతీయుల్లో అవినీతి పాలు ఏమాత్రం తగ్గలేదని గతంకన్నా మిన్నగా ఒక అడుగుముందు కేసామని, అవినీతిలో మన వాళ్ళు ఒక ఆకు ఎక్కువే చదివారని పలుసర్వేలు బహిర్గతపరుస్తుంటే ఏంచేయాలో తెలియని పరిస్థితిలో పాలకులు తలలు పట్టుకుని కూర్చోవడం వేరే పరిస్థితి లేదు. అవినీతిఅంటే ఇప్పటికిప్పుడు వచ్చిన తమాషాకాదు భారతదేశం అవినీతిలో కూరుకుపోయి చాలాకాలం అయింది. అయితే ఎన్నో స్థానంలో ఉన్నామనేది ఇప్పుడు కరప్షన్ ఇండెక్స్‌లో ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ చేసిన నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. కన్యాశుల్కంలో గిరీశం పాత్ర చెప్పినట్లు మనవాళ్లు ఒట్టి వెధవాయిలోయ్! అని అనుకుని సరి పెట్టుకునేందుకు అసలే లేదు. ఎందుకంటే దేశ విదేశాల్లో కూడా మనం అవినీతికిపాల్పడగలం, అక్కడ వారిని అవినీతిలో ముంచేయగలం, అక్కడ వారికి లంచాలు అలవాటు చేయగలం, ప్రలోభ పెట్టగలం అని ఎన్నో సందర్భాల్లో రుజువు అయింది. మొన్నటికి మొన్న ఒక భారతీయ సంపన్నుడు తనస్వలాభం కోసం అమెరికా అధికారులని ప్రలోభ పెట్టారని, పెట్టాలని చూసిన విషయాలు మనం విన్నాం. ఆయన మీద కేసుల గురించి తెలుసుకున్నాం. ఆనక అక్కడి ప్రభుత్వం ఏకంగా ఆ సంపన్న భారతీయుని కోసం యాభైఏళ్ల నాటి విదేశీ లంచాల చట్టాన్నే చుట్టపెట్టేసింది. అసలు విషయానికొస్తే 20 ఏళ్లలో రెండు మిలియన్ డాలర్ల లాభాన్ని పొందేలా అధిక ధరకు సౌర విద్యుత్ కొనుగోలు చేసేలా ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతస్థాయి వర్గాలకు లంచాలు ఇచ్చినట్లు ఆయనపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఆ మొత్తం రూ.2029 కోట్ల మేరకు లెక్క కట్టారు. ఈ అవినీతి పురాణం గూర్చి చెప్పాలంటే ఇందుగలదందు లేదని సందేహము లేదన్న రీతిలో నూటికి నూరుపాళ్లు అవినీతి మహమ్మారివ్యాపించేసింది. గత ఏడాది దాదాపు 180 దేశాలకు సంబంధించిన అవినీతి సూచిలో (కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్)లోభారత్ 96వ స్థానంలో నిలిచిందని ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసిన నివేదిక పేర్కొంది.భారతదేశంలో అవినీతి ఏటా పెరుగుతుందన్నది గత ఐదేళ్ల సూచీలు పరిశీలిస్తే తెలుస్తుంది. ఈ సర్వేలో పాయింట్లు వేరు సూచీలో వేరు.తక్కువ పాయింట్‌లు సాధించిన దేశాల్లో ఎక్కువ అవినీతి ఉన్నట్లు లెక్క. నిపుణులు, వ్యాపారవేత్తల దృష్టిలో ఆయా దేశాల్లో అవినీతి ఏస్థాయిలో ఉందన్న అంచనాల ప్రాతిపదికన ఈ సూచీ రూపొందించినట్లు వారు వివరించారు. సున్నా నుంచి 100 వరకూ స్కోరు ఉండే ఈ సూచీలో సున్నాస్కోరు కలిగిన దేశం పూర్తి అవినీతిమయమైన దేశాన్ని 'జీరో' గా, 100 స్కోరు పొందిన దేశం అవినీతి రహితమైనది గా గుర్తిస్తారు. ఈ మధ్యలో కొట్టుమిట్టాడుతూ, 2020, 21,22 సంవత్సరాల్లో వరుసగా 40 స్కోరు నిలబెట్టు కుంటూ వచ్చిన భారత్, 2023లో 39 స్కోర్ సాధించి 93ర్యాంక్‌కి దిగజారింది. 2024లో 38ర్యాంక్‌సాధించి 96వ స్థానానికి దగ్గరలో ఆగింది. ఇవన్నీ అంటే భారత్‌లో సంవత్సర కాలంలో అవినీతి ఒక మెట్టు పెరిగిందని అర్థం. ఇక ఈ సూచీలో పాకిస్థాన్ 135వ స్థానంలో, శ్రీలంక 121వ స్థానంలో నిలిచాయి. డెన్మార్క్ మొదటి స్థానం దక్కించుకుంది. అంటే ఆ దేశంలో అవినీతి అతి తక్కువ స్థాయిలో ఉందన్న మాట.అవినీతి అంతులేని అగాథం వంటిదని ఏనాడో తేలిపోయింది. మన దేశంలో అవినీతిని అరికట్టేందుకున్న చట్టాలు తక్కువేమీ కాదు. అవినీతి నేరానికి వేసే శిక్ష కూడా కఠినంగా పదేళ్లకు పైమాటే. అవినీతి నిరోధక చట్టం 1988 కింద పెద్ద మొత్తంలో జరిమానాలు కూడా అవకాశం ఉంది. అయినా ఎవరూ భయపడడం లేదు. అవినీతిపరులను శిక్షించదగిన చట్టాలలోని లొసుగులే వారు సంవత్సరాల తరబడి తప్పించుకునేం దుకు అక్కరకొస్తున్నాయి. దేశమంతటా ఇదే పరిస్థితి ఉన్నప్పుడు ఏవిధంగా అవినీతికి అడ్డుకట్ట వేయగలం!?అవినీతికి రాజకీయ కష్మలం అంటుకోవడమూ విశేషంగా చెప్పుకోద గినదే. ఏసీబి,సీబీఐ సోదాల్లో పెద్ద ఎత్తున దొరకుతున్న నోట్ల కట్టలు, వెండి, బంగారాలు, ఖాళీస్థలాల పట్టాలు,ఆస్తుల దస్తావేజులు ఇవన్నీ అవినీతి స్థాయిని చెప్పకనే చెబుతున్నాయి. ఇన్ని ఆస్తులు అక్రమంగా కూడ బెట్టేందుకు ఉన్న దారులన్నీ చట్టాల లోపాలను, ప్రభుత్వపాలనా వైఫల్యాలను బయట పెడుతున్నాయి. అవినీతి రహిత సమాజం కోసం ప్రభుత్వాలిచ్చే నినాదాలు, వాగ్దానాలు శుష్కప్రియాలే! అవినీతికి ఇప్పుడున్న చట్టాలుచాలవంటూ కొత్తగా తెచ్చే సవరణలతో ఊదరగొట్టే ప్రభుత్వాలకు ఆ తర్వాత రోజువారీ వచ్చే సాధక బాధకాలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతం, రాజకీయ అలసత్వాలు కారణంగా అవినీతిపరులు చట్టాలకు దొరకకుండా రక్షణ పొందుతున్నారని విషయం ఎవరికీ తెలియంది కాదు. రెండు చేతులా ఎడాపెడా సంపాయిస్తే తప్ప తన కుటుంబాన్ని పోషించుకోలేమన్న బలహీనత లంచాల వైపు దృష్టి మరలుస్తుంది. ఉన్న అవకాశాల్ని వినియోగించుకుని రానున్న మూడు తరాలకు అవసరమైన ఆర్థిక వనరులను సంపాదించే యావ మరికొందరిని బల్ల కింద చేయిపెట్టే పరిస్థితులకు ప్రోధి కొలుపుతుంది. ఏదిఏమైనా ఎదుటివారి బలహీనతలను, అవసరాలని ఆసరాగా తీసుకొని మనది కాని రూపాయిని మన సొంతం చేసుకోవాలని ఆశించడం ధర్మం కాదని తెలుసుకున్న రోజున భారతీయులు అవినీతి లేని స్వచ్ఛ మానవులుగా కీర్తించబడతారు. అలాంటప్పుడే అవినీతి రహిత సమాజాన్ని చూడగలుగుతాం.

నేను మాట్లాడుతున్నప్పుడు నా దేశం మాట్లాడుతున్నదనే భావం ధ్వనించేలా మాట్లాడాలి.



స్వామి రామానందతీర్థ

మనం ఎంత నిజాయితీపరులం అయి ఉంటే, ప్రభుత్వం పరిపాలన అంత చక్కగా సాగుతుంది.



జఫర్సన్

# ప్రజావాక్కు



## కేంద్రపాలన సాగడమే మంచి మార్గం

**మణిపూర్** ముఖ్యమంత్రి నోంగ్‌తోంబమ్ బీరెన్ సింగ్ రాజీనామా చాలా ఆలస్యమైంది. మే2023లో రాష్ట్రంలో మైతీస్, కుకీల మధ్య జాతి హింస చెలరేగిన తర్వాత అతని అసమర్థతపై ఎన్ని విమర్శలు వచ్చినా అతను 21 నెలల పాటు తన పదవికి వదలుకోవడానికి ఇష్టపడలేదు. చిట్టచివరకుప్రతిపక్షాలు రాష్ట్రప్రభుత్వంపైఅవిశ్వాస తీర్మానానికి ఒక రోజుముందు మాత్రమే అతను ఇక గత్యంతరంలేక రాజీనామా చేసాడు. మణిపూర్‌లో రెండు ప్రధాన వర్గాలమధ్య అసమ్మతి జ్వాలలను చల్లార్చకుండా, బీరెన్ సింగ్ తన మైతీ కమ్యూనిటీకి బహిరంగంగా మద్దతు తెలుపుతూ ఈ వివాదంలో పక్షపాత పాత్ర పోషించాడు. ఇరువర్గాల అభిప్రాయాలను విని అర్థం చేసుకోగల నాయకుడిని ఎన్నుకునే వరకు గవర్నర్‌లో కేంద్రపాలన సాగడమే మంచి మార్గం.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## పొగాకు బోర్డును సాధించుకోవాలి

**తెలంగాణ** ప్రగతి వ్యవసాయ రంగంలోనే ఉందని పిస్తోంది.ఎందుకంటే తెలంగాణలోఎర్రభూములునల్ల భూముల మిశ్రమంగా తెలంగాణ భౌగోళి కథ ఉంది. అయితే ఈ భూముల మిశ్రమానికి పత్తి పొగాకు వంటి వాణిజ్య పంటలు కూడా ఆలావాలంగా ఉన్నది. జనగామలోని చాలా మండలాల్లో గత 40 సంవత్సరాలుగా పొగాకు సాగు చేస్తున్న నేపథ్యం ఉంది. తెలంగాణ కేంద్రంను అడగకుండానే ఎన్నికల ద్వారా పసుపు బోర్డ్ సాధించుకున్నట్లే పొగాకు బోర్డ్‌ను కూడా సాధించుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

## పూజారులను గౌరవించడం

**చిలుకూరి** బాలాజి దేవాలయ అర్చకులు రంగరాజన్ మీద రామరాజ్యం సైనికులు వచ్చి ఆర్థికసహాయం చేయాలని, అందుకు ఆయన దేవాలయ నిబంధనల ప్రకారం మాత్రమే తన ధర్మాన్ని నిర్వహిస్తానని చెప్పిన మీదట ఆసైనిక నాయకుడు చేయి చేసుకోవడం అమానుషం. ముఖ్యమంత్రితోబాటు ఇతరనాయకులు మిక్కిలి విచారం వ్యక్తం చేసారు. ఆలయ పూజారులు భక్తులకు భగవంతునికి అనుసంధానం చేసే మధ్య వర్తులు. వారిని గౌరవించడం మన సనాతన ధర్మం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## అవినీతిని అరికట్టాలి!

**రాష్ట్ర** ప్రభుత్వం ఐవిఆర్ఎస్ విధానంలో సేకరిస్తున్న అభిప్రాయాల ద్వారా రెవిన్యూ శాఖలో వేళ్ళూనుకున్న అవినీతి, అక్రమాలుబహిర్గతం అవుతున్నాయి.ఇటీవల ఎన్‌టిఆర్‌జిల్లా, కంచికచర్లలో లంచంతీసుకుంటూ తహసీల్దార్,విఆర్‌ఓ పట్టుబడ్డారు. రెవెన్యూ శాఖలో అవినీతికి రైతులు బెంబేలెత్తుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అర్జీల ద్వారా వస్తున్న ఫిర్యాదుల్లో సింహభాగం రెవెన్యూ అక్రమాలపైనే! క్షేత్రస్థాయిలో అవినీతిని అరికట్టకపోతే ప్రభుత్వం ప్రజావిశ్వాసం కోల్పోవడంఖాయం.రెవెన్యూ మంత్రి గారు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ రైతుల ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి! పార్టీ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించినంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

## కఠినంగా శిక్షించాలి

**కళ్లు** చెదరే ఉద్యోగం త్యాగం చేసి, దేవ సేవాకార్యాలకే జీవితాన్ని అంకితం చేసి, గుళ్ల లాభాల కోసం, వ్యాపారాల కోసం జరుతున్న ఈ రోజుల్లో హుండీలే తీసి, విఐపిలను సైతం క్యూలోనే నిలబెట్టి చిలుకూరి దేవుని పవిత్రతను దేవాలయ ప్రశస్త్యాన్ని కాపాడుతోన్న చిలుకూరి ప్రధాన పూజారిశ్రీ రంగరాజన్ గారి మీద దౌర్జన్యం చాలా అమానుషం.మతం,ధర్మం,దేవుని పేరుతో సౌమ్యాన్ని, సమరస్యాన్ని, ప్రేమను పంచే బదులు హింసను, దౌర్జ్యాలను ప్రోత్సహించే వారిని కచ్చితంగా కఠిన శిక్ష వేయవలసిందే. ఈ విషయంలో పార్టీ రహిత, మత రహిత, రాజకీయ రహిత, వ్యాపార రహిత ఏక కంఠంతో ఖండించి ఎటువంటి వాటిని సమూలంగా పెకిలించి వేయాలి. సమయం వచ్చినప్పుడు, తప్పనిసరి ఐయినప్పుడు దేవుని కొరకు ధర్మ సంస్థాపన కొరకు భక్తులే శిక్షింపవచ్చుననునది అందరి మనసులో మాట.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## పుస్తకాలపై ఆసక్తి పెంచాలి

**ఈ రోజుల్లో** యువత పుస్తకాలు చదవడం లేదు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం కొరకు ఇకిగై,ద సీక్రెట్, దిఅల్ కెమిస్ట్, ఆటమిక్ హేబిట్స్, కాంపౌండ్ ఎఫెక్ట్ వంటి పుస్తకాలు చదవాలి తెలుగు గీక్స్, తెలుగు బడి వంటివి చానల్స్ చూడాలి. గొప్ప వ్యక్తుల ఆత్మకథలు చదవాలి పుస్తకాలు చదవడం వలన తెలివితేటలు పెరుగుతాయి. ఆత్మ విశ్వాసం పెరుగుతుంది.

-పుట్లూరి రాంనర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఎస్సీ వర్గీకరణ ప్రభుత్వాల ఉమ్మడి బాధ్యత

*తెలంగాణలో ఈ ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీ ఆమోదించింది. అయినా ఎమ్మార్పీఎస్ ఇంకా తన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నది. వాస్తవంగా, వర్గీకరణను ప్రకటించే ముందు వర్గీకరణ కోసం ఇన్నేళ్లు పోరాడిన, వర్గీకరణ జరగటంపై ఆందోళన పడుతున్న పక్షాలతో ప్రభుత్వ బాధ్యులు ఒక కమిటీగా సమావేశమై, వర్గీకరణ డ్రాఫ్ట్‌ను వారి ముందు ఉంచి వారి అభిప్రాయాలను కూడా తీసు కుంటే ఆ కొద్ది అసంతృప్తికి కూడా అవకాశం లేకుండా ఉంటుంది. ఇక, ఇప్పుడు వర్గీకరణ జాతీయ స్థాయిలో కూడా జరగాలి. అలాగే ప్రైవేటు రంగంలో కూడా అమలు కావాలి. అందుకు కేంద్రమే తగిన చట్టాలు చేయాలి.*

డా ఎస్. తిరుపతయ్య

ఒక కుల ప్రాతిపదికన తప్ప 'పీడిత కులాలు' అనే ప్రాతిపదికన సర్దుబాటు స్వభావంతో ఆయా కులాలు ఐక్యమవటం అంత సులభం కాదని ఎస్సీ వర్గీకరణ నేర్పుతున్న మరో పాఠం. రాజకీయ నాయకులకు ఓట్ల లెక్కలు తప్ప న్యాయాన్యాయ విచక్షణ లేకపోవడాన్ని ఈ ఉద్యమం తేటతెల్లం చేస్తుంది. శాంతియుత పోరాటాల్లో లక్ష్యసాధన ఆలస్యమైనా, ఒక్కొక్కసారి ఓటమిపాలైనా, ప్రాణ నష్టం అతి తక్కువ అనేది కూడా వర్గీకరణ ఉద్యమం మరోసారి నిర్ధారిస్తున్నది. అదే సమయంలో, ఒక వివాదాన్ని పరిష్కరించుకోవటానికి ఇరుపక్షాల మధ్య ప్రజాతంత్ర చర్చలలేమి, రాజకీయ పార్టీల అవకాశవాదం, కోర్టుల నిర్లక్ష్యపూరిత తీర్పుల పర్యవసానాలేమిటో ఈ సమస్య ప్రస్థానం ఎత్తి చూపుతున్నది. ప్రజాస్వామికంగా సామాజిక, రాజకీయ, న్యాయస్థానాల స్థాయిలో పరిష్కరించాల్సిన ఒక సమస్య అక్కడ పరిష్కారం కానప్పుడు, అది తన పరిష్కారం కోసం చేరగూడని వారి దగ్గరికి కూడా చేరుతుంది. ప్రజల అభివృద్ధి ప్రమాణంగా కాక, సెంటిమెంట్ల ద్వారా మాత్రమే మనుగడ సాగించే ఫాసిజం ఆయాచితంగా కలిసివచ్చే వర్గాలను తనలో సంతోషంగా కలుపుకుంటుందని ఈ ఉద్యమం సంకేతం ఇస్తున్నది. ఎస్సీకులాల వర్గీకరణ ఆకాంక్షకుకనీసం 50 ఏళ్లు ఉంటాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ప్రధానంగా ఈ రెండు కులాల మధ్య కాలక్రమంలో రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశాలను అందుకోవటంలో తేడాలు ప్రస్ఫుటంగా బయటపడ్డాయి. ఎస్సీలు తమ వాటా తమకు కావాలని కోరుతూ, తామే కాదు తమ కంటే ఇంకా వెనుకబాటులో ఇతర ఆశ్రితకులాలు ఉన్నాయని, దీనికి పరిష్కారంగా ఎస్సీ రిజర్వేషన్లలో వర్గీకరణ చేయాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభించారు. ఆ ఉద్యమ ఫలితంగా 2000 సంవత్సరం నుండి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలైంది. అనంతరం ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిల ధర్మాసనం, ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన చట్టం రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేసింది. ఇదే తీర్పు ప్రకారం పంజాబ్‌లో 1975 నుండి ఎస్సీ కేటగిరీలో వర్గీకరణ జరిగి అమలవుతున్న చట్టం కూడా చెల్లకుండా పోయింది. 2004లో సుప్రీంకోర్టులో తమకు వ్యతిరేకంగా తీర్పు వచ్చిన తర్వాత ఎమ్మార్పీఎస్ కానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కానీ ఆ తీర్పుపై రివ్యూ పిటిషన్ వేయలేదు. పంజాబ్ ప్రభుత్వం పిటిషనర్‌గా 2010 నుండి సుప్రీంకోర్టులో పోరాడుతున్న ఫలితంగా ఎస్సీవర్గీకరణ కేసు 2014లో ఐదుగురు న్యాయమూర్తుల మరో ధర్మాసనానికి చేరి, 2020లో ఎస్సీ/ఎస్టీలు అనే స్థూల వర్గాల్లో ఉప వర్గీకరణలను రాష్ట్రాలు చేసుకోవచ్చనే తీర్పువచ్చింది. అయితే గతంలో అంతే సంఖ్యలో గల ఐదుగురు జడ్జిల ధర్మాసనం అందుకు విరుద్ధంగా తీర్పు చెప్పి ఉన్నందున కేసును ఏడుగురు జడ్జిల ధర్మాసనానికి బదిలీ చేయాలని 2020 నాటి బెంచ్, అదే తీర్పు ముగింపులో కోరింది. ఇదిలా జరుగుతుండగా 2009 ఎన్నికల నుండే బిజెపి దృష్టి తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఓటర్ల బలం ఉన్న ఎమ్మార్పీఎస్ మీదపడింది. ఎమ్మార్పీఎస్ కూడా రాజ్యాంగంలోని 341 ఆర్టికల్‌కి సవరణ ద్వారానే ఈసమస్య పరిష్కారం అవుతుందనే ఆలోచనతో కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలను ఒప్పించే పనిలో ఉంది. 2009 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మేం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసింది. 2016 నవంబర్లో హైదరాబాదు పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన ఎంఆర్పీ



ఎస్ సభకు హాజరైన బిజెపి కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు తాను మందకృష్ణను నరేంద్ర మోడీకి పరిచయం చేశాననీ, వర్గీకరణ కోసం రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెడతామనీ సభాముఖంగా ప్రకటించారు. అయితే, ఇన్నేళ్లపాటు అటువంటి ప్రయత్నమేదీ చేయకపోగా 2024 జులైలో ఒక పార్లమెంట్ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా వర్గీకరణ విషయమై బిల్లు పెట్టే ఆలోచన ఏదీ తమకు లేదని ప్రకటించారు. ఈ కాలంలో, పంజాబ్ ప్రభుత్వం 2010లోనే వేసిన రివ్యూ పిటిషన్ కేసు వివిధ దశలు దాటుతూ నాలుగేళ్లుగా విస్తృత ధర్మాసనానికైకేంద్రం విజ్ఞప్తి కోసం ఎదురుచూస్తున్నది. 2022లో తాను పదవి విరమణ చేసే సమయానికి కొద్దిరోజులు ముందు ఎన్.వి. రమణ రెండేళ్ల కిందటే ఐదుగురు సభ్యుల బెంచి కేసును విస్తృత ధర్మాసనానికి బదలీ చేయాలని సూచించినా కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా ఎందుకు స్పందించలేదని సొలిసిటర్ జనరల్‌ని ప్రశ్నించవలసి వచ్చింది. అయినా కూడా వారు ఆ కేసును అలాగే సుప్తచేతనావస్థలో ఉంచారు. ఎస్సీల న్యాయమైన, ప్రజాస్వామిక ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ, జాతీయ రాజకీయ పార్టీలన్నీ తమ అవసరాలకే వాడుకున్నాయి.ఎస్సీలకు చేకూర్చిన ప్రయోజనంకంటే, వీరిఓట్ల ద్వారా వారు పొందిన ప్రయోజనమే ఎక్కువ. పదేళ్ల కేంద్రంలో అధికారంలో ఉండి ఆ విషయంలో ఏ పనీ చేయని బిజెపి తాజా కీలక ఎన్నికల సమయంలో ఎమ్మార్పీఎస్ ద్వారా తమ శిబిరంలోకి ఎస్సీల బదలాయింపు జరుగుతుందని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే 2024 ఫిబ్రవరిలో, ఈ కేసు ఏడుగురు జడ్జిల ధర్మాసనానికి బదలీ చేయించింది. రాజ్యాంగబద్ధంగా నిర్వహించాల్సిన చిన్న పనిని సకాలంలో నిర్వహించకుండా, అందులో తమకవసరమైన రాజకీయ, సామాజిక ప్రయోజనాలు నెరవేరుతాయని నిర్ధారించుకున్న తర్వాతనే ఆ మాత్రం పని చేశారు. ఈ దేశంలో వందలకొద్దీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్లు కలిసి దేశాన్ని హైందవ రాజ్యాం (హిందూ రాష్ట్ర) గా మార్చాలని దీర్ఘకాలిక లక్ష్యంతో పని చేస్తున్న విషయం తెలిసిందే. అటువంటి హైందవ రాజ్యంలో సనాతన ధర్మంను సమాజంలో పునఃప్రతిష్ఠించటం వారిలక్ష్యం. అందుకు సహాయకారిగా ప్రాచీన రాజ్యాంగం మనుస్మృతి ఉంటుంది. ఆ హైందవ రాజ్యంలో వర్ణ వ్యవస్థ ఉంటుంది, కుల వ్యవస్థ ఉంటుంది. ఎవరి వర్ణ, కుల ధర్మాలను వారు నిర్వర్తిస్తూ వారి కర్మానుసారం పని చేసుకుంటూ జీవించాల్సి ఉంటుంది. అందులో హక్కులు అడగటం (సామాజిక న్యాయంతో సహా) అనేది ఏదీఉండదు. అసలు హక్కులనేవే ఉండవు. ధర్మాలు, అంటే పౌరులు నిర్వర్తించాల్సిన కర్తవ్యాలు మాత్రమే ఉంటాయి. ఎస్సీ కులాల ప్రజలకు సంబంధించి కేంద్రం వేసిన ఈ చిన్న ముందడుగు తప్పకుండా వారి కల నెరవేరటానికి సహాయపడుతుంది. అయితే ఈ పని ప్రజాస్వామ్య పరిపాలన విధానంలో భాగంగా సహజంగా జరిగి ఉంటే మరింత బాగుండేది. అలాగే కేంద్రంలో ఉన్న పార్టీ, దానిని నడిపే శక్తులు దేశంలోని అట్టడుగు వర్గాల పట్ల పాటిస్తున్న వివక్షపూరిత వైఖరిని కూడా దృష్టిలో ఉంచుకోవాలి. ఇప్పటివరకు, ఎమ్మార్పీఎస్ ఉద్యమం రాజకీయ పార్టీల నుండి చాలా వరకు స్వతంత్రంగానే నడిచింది. ఆయా పార్టీలు వర్గీకరణకు సహాయపడినా, పడకపోయినా ఎస్సీ జాతికి అదనంగా వచ్చిన నష్టం ఏమీ లేదు. ఇప్పుడిప్పుడే అణగారిన కులాల ప్రజలు ఆత్మగౌరవ జెండా ఎత్తుకుంటున్నారు. ఈ సందర్భంలో ఎస్సీప్రజలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, మేధావులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. తెలంగాణలో ఈ ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీ ఆమోదించింది. అయినా ఎమ్మార్పీఎస్ ఇంకా తన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నది. వాస్తవంగా, వర్గీకరణను ప్రకటించే ముందు వర్గీకరణ కోసం ఇన్నేళ్లు పోరాడిన, వర్గీకరణ జరగటంపై ఆందోళన పడుతున్న పక్షాలతో ప్రభుత్వ బాధ్యులు ఒక కమిటీగా సమావేశమై, వర్గీకరణ డ్రాఫ్ట్‌ను వారి ముందు ఉంచి వారి అభిప్రాయాలను కూడా తీసు కుంటే ఆ కొద్ది అసంతృప్తికి కూడా అవకాశం లేకుండా ఉంటుంది. ఇక,ఇప్పుడు వర్గీకరణ జాతీయ స్థాయిలో కూడా జరగాలి. అలాగే ప్రైవేటు రంగంలో కూడా అమలుకావాలి. అందుకు కేంద్రమే తగిన చట్టాలు చేయాలి. ●

# పేద విద్యార్థుల ఉన్నత విద్యకు మార్గం 'విద్యాశక్తి'

వి.వి రమణ

విద్య కోసం చేసే సంస్కరణలు,ప్రణాళికలు అనేవి భవిష్యత్ తరాలకు పెట్టుబడి లాంటివి. ఏప్రభుత్వమైనా తమ రాష్ట్రాలను మనస్ఫూర్తిగా అభివృద్ధి వైపు నడిపించాలంటే అక్కడ తలపెట్టే ప్రణాళిక అనేది రాబోవు భవిష్యత్ తరానికి పెద్ద భరోసాగా ఉండాలి అనేది సత్యవాక్కు. మరి ఈ మార్గాన్నే అనుసరించి ఆర్థిక బలహీనత కలిగిన అనగా ప్రభుత్వ కళాశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గాన్ని సులభతరం చేయడానికి కృషి చేసే ఏ ప్రభుత్వమైనా రాష్ట్ర భవిష్యత్తుకు పునాది వేసినట్లేననే అభిప్రాయం కలగక మానదు. ఈ విధంగానే నేడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం రూపకల్పన చేసిన విద్యాశక్తి అనే ప్రణాళిక నిర్ణయం అనేది అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదర్శప్రాయమైనదనే అభిప్రాయం కలుగుతుంది. రాబోవు మన భవిష్యత్ తరాలైన మన విద్యార్థులు ఈ విద్యాశక్తిని ఆసరాగా తీసుకొని ఉన్నత సాంకేతిక విద్యవైపు పరుగులు తీయడానికి ఎంతో ఉపయోగకరమైనదని భావించవచ్చు. పేద, దిగువ మధ్యతరగతికి చెందిన విద్యార్థులు ఉన్నత సాంకేతిక విద్యలో చేరడానికి విద్యాశక్తి రూపకల్పన అనేది గొప్ప నిర్ణయం అని, విద్యావేత్తలు భావించే పరిస్థితి నెలకొన్నది. ఇప్పటివరకు కూడా దిగువ మధ్య తరగతి వారు పేదవారికి ఉన్నత విద్య అయినా బీటెక్, ఐఐటి,కొన్ని టెక్నికల్ కోర్సులు అనేవి అందని ద్రాక్షగా ఉన్న విషయం తెలిసిందే. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరిన పిదప వారికి ఉన్నత విద్యకు ఎటువంటి కోచింగ్ కూడా అక్కడ దొరకని పరిస్థితి ఉండేది. అంతేకాకుండా సంవత్సరం చివర పబ్లిక్ పరీక్షలు అయిన తర్వాత వారు ఒక నెల కోసం కోచింగ్‌కు వెళ్లాలంటే అది దూరభారంతోపాటు ఆర్థిక భారంగా ఉండే పరిస్థితులున్న సందర్భాలు ఆ విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలుగా భావించాల్సిన పరిస్థితిని గమనించవచ్చు. అప్పటికి వారుశక్తిని కూడగట్టుకుని ఒక నెలపాటు ప్రైవేట్ కోచింగ్‌కు వెళ్లినప్పటికీ ఆ నెల రోజులు అన్నదివారి ఎంట్రన్స్ పరీక్షలకు ఎంతమాత్రం ప్రాక్టీస్‌కు సరిపోదుఅనేది సత్యం. ఇలాంటి పరిస్థితుల వలన పేద విద్యార్థుల భవిష్యత్తు అంతా ఉన్నత విద్య అయినా టెక్నికల్ కోర్సులకు దూరంగా ఉండిపోవాల్సి వస్తున్నట్లుగా అర్థమవుతుంది. ముఖ్యంగా ఇలాంటి పరిస్థితులు పట్టణాలకు దూరంగా ఉన్నవారికి గిరిజన ప్రాంతాల వారికి ఎదురయ్యే ప్రధాన సమస్యగా చూడాల్సిన పరిస్థితి అని అభిప్రాయపడాలి. ఇలాంటి సమస్యలను అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి విద్యాశాఖ సంస్కరణలో భాగంగా నేడు విద్య, ఐటీ శాఖ వారు పేద విద్యార్థులపై తమ ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ కళాశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులు ఇక మీదట ఉన్నత విద్యకు చేరువ అవ్వాలనే ఉద్దేశంతో వారికి, వారి కళాశాలలోనే ఉన్నత విద్య కోసం 'విద్యాశక్తి' అనే నామకరణంతో కోచింగ్ తరగతులను అందుబాటులోకి తీసుకురావడం అనేది గొప్ప నిర్ణయంగా విద్యావేత్తలు భావించాల్సిన తరుణమిది. ఇందులో భాగంగా మొదటగా వివిధ ప్రాంతాలలో సుమారుగా 1800 మంది విద్యార్థులకు చెన్నైలోని ఐఐటి ప్రొఫెసర్లతో ఆన్లైన్ క్లాసులు చెప్పించడం జరుగుతుంది. ఇది గత కొద్ది నెలలుగా స్థానిక అధ్యాపకుల పర్యవేక్షణలో నిత్యం తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కోచింగ్ విధానాన్ని విద్యాశాఖ వారు విద్యార్థుల భవితకు భరోసా ఇస్తున్నట్లుగా ఉన్నదని విద్యావేత్తలకు అభిప్రాయం కలుగుతుంది. అనగా రాబోయే రోజులలో మనం ఏ విద్యార్థి కూడా దూరాభారంతోగాని లేక ఆర్థిక పరిస్థితుల వలన గాని ఉన్నత సాంకేతిక విద్యను అందిపుచ్చుకోలేని పరిస్థితులు లేకుండా ఉండటానికి అవకాశం కలదని భావించవచ్చు. అంతేకాకుండా ఈ తరగతుల వలన ప్రభుత్వ అధ్యాపకులకు కూడా మంచి అవగాహన పెంపొందింపగా, రాబోవు రోజుల్లో మన అధ్యాపకుల ద్వారా అకాడమీ సంవత్సరం మొదలయ్యే రోజు నుండి వారివారి విద్యార్థులకు కోచింగ్ తరగతులు నిర్వహించుకోవడానికి అవకాశం ఏర్పడనున్నది.ఈ విధంగా చూసుకుంటే విద్యాశక్తి అనేది భవిష్యత్ తరానికి పెట్టుబడిగానే భావించాల్సిందే. ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం లేనివారు నిరక్షరాస్యులతో సమానం అనేదినానుడి. ఈవిధంగా చూస్తే ఆంధ్రాలో టెక్నికల్ కోర్సులకు విద్యార్థుల సంఖ్య పెరిగి వారి స్కిల్స్‌ను డెవలప్మెంట్ చేసుకోగలరని, దానితో వారికి ఉపాధి పెరిగి నిరుద్యోగ సంఖ్య తగ్గుముఖం పట్టవచ్చు అనిపిస్తుంది. ●

# ఆధ్యాత్మికంలో మృత్యుదారులు మార్చలేరా?

జయసూర్య

ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్యాత్మిక పర్యటనలకు ప్రచారం కల్పించి ప్రాధాన్యత యిస్తున్నాయి. అన్ని మతాలు సామాన్య జనావళిని పాప, పుణ్యాల విశ్వాసం మరింత పటిష్టపడే విధంగా ఆకట్టుకొంటున్నాయి. సమాజంలో ధార్మిక నైతికత పతనంచెందే స్థితిగతులలో, అత్యాధునికత, భగవదాశ్రయ ఉత్తేజంతో సమాజంలో అడుగులు వేస్తోంది. చారిత్రక, సాంస్కృతిక పర్యాటకం కంటే ప్రజలు ఆధ్యాత్మిక పర్యటనలకు మొగ్గుచూపుతున్నారు. కాటికి కాళ్లు చాచుకొనే వృద్ధులకే ఒకప్పుడు ఆధ్యాత్మికత పరిమితం అయ్యే అవకాశాలుండేవి. ఇప్పుడు మహిళలు, యువత అత్యధిక సంఖ్యలో తీర్థయాత్రలకు పవిత్రస్నానాలకు, దేవాలయ సందర్శనలకు తమ సమయాన్ని, ధనాన్ని లెక్కచేయకుండా వినియోగిస్తున్నారు. ప్రస్తుత కేంద్రప్రభుత్వం 'ఒకే దేశం, ఒకే ప్రజ' లక్ష్యం సాధించే దిశలో అడుగులు వేస్తూ 'స్పిరిచ్యువల్ టూరిజం'ను ప్రోత్సహిస్తోంది. అయోధ్య శ్రీ రామమందిర ఆవిర్భావం నుంచి భారతజనావళి హృదయాలలో ఆధ్యాత్మిక ఉత్తేజం పెల్లుబుకుతోంది. రాష్ట్రప్రభుత్వాలు పుష్కరాలు, పండుగలు, వేడుకలు, మేళాలు వంటి ప్రత్యేక సందర్భాలలోనే కాకుండా, ఏటికి ఏడాది జనాన్ని కదిలించే విధంగా నదులకు హారతులు వంటి ఆలోచనలు అవలంబిస్తున్నాయి. ఉత్తర, దక్షిణ భారతావనిలో యాత్రాస్థలాలకు, ఆధ్యాత్మిక పర్యటన కేంద్రాలకు కొదువలేదు. కేంద్రప్రభుత్వం, రైల్వేశాఖ అతి వేగవంతమైన రైలు ప్రయాణ సౌకర్యాలు కల్పించి ఆదాయం దండుకొంటోంది.పేదలు, మధ్య తరగతి ప్రజలు బస్‌లు, రైళ్లు ఆశ్రయిస్తుంటే, కొత్తగా సాంకేతికత సృష్టించిన సంపన్నత విమానయానం అందుకొంటోంది. ప్రభుత్వ ప్రోత్సాహం కారణంగా ఆధ్యాత్మిక ఆకర్షణలకు లోబడి కదులుతున్న పర్యాటక కుటుంబాలు ప్రైవేట్ వాహనాలు, లాడ్జిలు ఇతర వ్యాపారాభివృద్ధికి దోహదంగా ఉన్నాయి. మనదేశంలో దేవాలయాలు, పవిత్ర క్షేత్రాలు సహజంగా నదీతీరాలలో నెలకొని వుంటాయి. నదులు పవిత్ర స్నానాలకు, పాప పరిహారానికి, దైవ సందర్శనాలకు పూజనీయంగా విశ్వసించబడుతున్నాయి. వాహరాకపోకలలో రోడ్డుప్రమాదాలు శృతిమించుతున్నాయి.వినోద పర్యాటక ఆసక్తితో జలాశయాలలో, సముద్ర తీరాల బీచ్‌లలో, జలప్రవాహాలలో యువత కొట్టుకుపోతున్న ప్రమాద దుర్ఘటనలు తరచు సంభవిస్తున్నాయి. సరదాగా స్నానాలకు దాగిన యువకులు, విద్యార్థులు లోతు తెలియక, ఈతరాక తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నా రు. అపమృత్యు దుర్ఘటనలకు ఎందరో బలి అవుతున్నారు. హిందూమతానికి సంబంధించి ఎందరో దేవుళ్లు, దేవతలు,అమ్మవార్లు, ఏడాది పొడుగునా పర్వదినాలు, జాతరలు యాత్రాస్థలాలు కిక్కిరిసి



పోతున్నాయి. ప్రాచీన పురాణ ఆధ్యాత్మిక సంస్కృతి, ప్రత్యేకంగా పండుగలు, పర్వదినాలలో ఇహపరలక్ష్యసాధన, మొక్కులు తీర్చుకోవడం, పుణ్యక్షేత్ర సందర్శనం వ్యయభరితమైనా కొంత సులువైంది. ప్రస్తుత దైవవిశ్వాసం క్రమశిక్షణాయుత జీవితాన్ని ప్రసా దించి ప్రశాంతత, ఆధ్యాత్మిక చింతన, దైవభీతితో సమాజ కల్యాణానికి దోహదపడాలి. కాని 21వ శతాబ్దంలో, మాన వాళి ఎదుర్కొంటున్న ప్రకృతి వైపరీత్యాలు సామూహిక అపమృత్యు దుర్ఘటనలు, చార్ ధామ్ అనుభవాలు ఏం నేర్పుతున్నాయి? ఉత్తరాఖండ్ జలప్రళయాలలో వేలాది సంఖ్యలో యాత్రికులు మృత్యువాత పడటం, దైవసందర్శనం కోసం వెళ్లిన కుటుంబ సభ్యులు తిరిగి ఇల్లు చేరకపోవడం ఆ కుటుంబాలకు రంపపుకోత మిగులుతోంది. అదే విధంగా శబరిమలై, పుష్కరాలు, కుంభమేళాలు, పర్వదినాలలో దేవాలయ సందర్శనలలో తరచు తొక్కిసలాటలో నిస్సహాయంగా ప్రాణాలు కోల్పోతున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రాలు కేవలం విహారస్థలాలుగా భావిస్తూ ప్రకృతి, దైవంపట్ల విచ్చలవిడి స్వేచ్ఛగా వ్యవహరించడం, దైవంపట్ల అపరాధంగా భావించే అవగాహన కల్పించడంలో ప్రస్తుత సమాజం ఘోరంగా విఫలమవుతోంది. భగవంతుని పట్ల విశ్వాసాన్ని హృదయాలలో ఆవిష్కరించుతోంది. కాలానుగుణంగా నాగరిక ప్రపంచంలో మధ్యతరగతి కుటుంబాలలో ఆర్జనావకాశాలు పెరగడంతో,పర్యాటక ఉత్సాహం పెల్లుబుకుతోంది. యాత్రికుల సౌకర్యాలు, జీవనసంక్షేమం కోసం ప్రభుత్వాలు కోట్లు వినియోగిస్తున్నా అపమృత్యు సంక్షోభం తప్పడంలేదు. ఇటీవల తిరుపతి దుర్ఘటనలోను, మహాకుంభమేళాలో తొక్కిసలాటలో నిస్సహాయంగా అమాయక భక్తులు ప్రాణాలు కోల్పోయారు. పవిత్ర పర్వదినాలలోని ము హూర్త ఘడియలలో నదిలోమునిగి పాపప్రక్షాళన చేసుకోవాలనే ప్రభుత్వప్రచారం కారణంగా భక్త్యావేశం, కుంభ మేళాలో కట్టలు తెంచుకుంది. మృతుల కుటుంబాలకు నష్ట పరిహారంగా ఆర్థికసహాయం అందించి చేతులు దులుపుకోవడం తప్పకేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు ఏమీ చేయలేకపోవడం ప్రతి మృత్యు సంక్షోభ విషాద దుర్ఘటనలో స్పష్టమ వుతోంది. ప్రస్తుత సమాజంలో నేరప్రవృత్తి స్వేచ్ఛగా తాండవిస్తోంది. కుటుంబాలలో అత్యంత క్రూరంగా, మహిళలు హత్యలకు గురిఅవుతున్న పలుకథనాలు వినవస్తున్నాయి.యువతలో ఆత్మహత్యల శాతం పెరిగింది. వ్యక్తిగత, కుటుంబపరమైన ఘోరమరణాలతో ప్రభుత్వానికి సంబంధం అంటకట్టడం న్యాయంకాదు. కానిపవిత్ర పుణ్యస్నానాలకో, దైవసందర్శనానికో అత్యంత భక్తిప్రపత్తులతో తరలి వెళ్ళిన భక్తులు శవాలుగా మారటం, ఈ అపమృత్యు దుర్ఘ టనలకు రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించక తప్పదు. రైలు ప్రమాదం సంభవిస్తే నైతికబాధ్యతగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా యిచ్చే లాల్‌బహదూర్ శాస్త్రీజీ వంటి వారు నేడులేరు. కాని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్, సాక్షాత్తు దైవాంశసంభూతునిగా రాజకీయాలలో కొనసాగుతున్నారు. స్పందించవలసిన నైతిక ఆదర్శనీయత కనుమరుగైందని భావించక తప్పదు. ●

# మాఘపౌర్ణమి సందర్భంగా
# 1.83 కోట్లమంది పుణ్యస్నానాలు



## మహాకుంభ్‌నగర్‌లో పెరిగిన భక్తుల రద్దీ
## 46.25 కోట్లకుచేరిన కుంభమేళా భక్తులు

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 12:** ఉత్తరప్రదేశ్ ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్ మేళాలో మాఘపౌర్ణమి సందర్భంగా భక్తులు పోటెత్తారు. గంగ, యమున సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో బుధవారం తెల్లవారుజామునుంచే పెద్ద సంఖ్యలో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. ఈక్రమంలో మధ్యాహ్నం రెండుగంటలవరకూ ఏకంగా 1.83 కోట్లమంది భక్తులు పవిత్ర స్నానాలుచేసినట్లు యూపి అధికారులు వెల్లడించారు. మాఘ పౌర్ణమి స్నానాలు బుధవారం సాయంత్రం 7.22 గంటలవరకూ కొనసాగాయి. సుమారు రెండునుంచి మూడుకోట్లమంది వరకూ పుణ్య స్నానాలుచేస్తారని యుపి ప్రభుత్వం అంచనా వేసింది. మరోవైపు కుంభమేళా ప్రాంతంలో సుమారు 15 కిలోమీటర్లమేర రద్దీనెలకొంది. భక్తులపై యుపిసర్కారు హెలికాప్టర్ల ద్వారా పూలవర్షం కురిపించారు. 25 క్వింటాళ్లపూలను భక్తులపై వెదజల్లారు. భక్తులరద్దీ రోజురోజుకూ పెరుగుతుండటంతో యుపి సర్కారు ప్రయాగ రాజ్ మొత్తం నోవెహికల్‌జోన్‌గా ప్రకటించింది. మాఘపూర్ణిమ మంగళవారం సాయంత్రం 6.55 గంటలకు ప్రారంభం అయి బుధవారం రాత్రి 7.22 గంటలకు ముగుస్తుంది. మంగళవారం తెల్లవారుజామునుంచి ఈ ప్రాంతాన్ని నోవెహికల్ జోన్‌గా ప్రకటించారు. అత్యవసర, నిత్యావసర సర్వీసుల వాహనాలుమాత్రమే అనుమతించారు. దీనితో యాత్రీకులు సంగమం వద్దకు సుమారు 8నుంచి పదికిలోమీటర్లమేర నడవాల్సి వస్తోంది. ఈనెల 8వ తేదీనుంచి మహాకుంభమేళాకు వెళ్లే దారులన్నీ 300 కిలోమీటర్ల వరకూ వాహనాలతో క్రిక్కిరిసిపోయాయి. పౌష్‌పూర్ణిమ సందర్భంగా జనవరి 13వ తేదీ మహాకుంభమేళా ప్రారంభించారు. ఫిబ్రవరి 26 శివరాత్రివరకూ ఈ కుంభమేళా కొనసాగనున్నది. దాదాపు 45 రోజులపాటు జరిగే ఈ మహాకుంభమేళాకు ప్రపంచం నలుమూలలనుంచి సుమారు 55కోట్ల మంది భక్తులువస్తారని యుపిప్రభుత్వం అంచనా వేస్తోంది. అందుకు తగినట్లు ఏర్పాట్లుచేసింది. ఇక అప్పటివరకూ 46.25 కోట్లమంది పుణ్య స్నానాలు ఆచరించారు.

ప్రయాగరాజ్ మొత్తం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసామని కుంభ్‌మేళా డిఐజి వైభవ్‌కృష్ణ చెప్పారు. ఈస్నానంతో కల్పవాసి దీక్ష ముగించుకుని సుమారు 10 లక్షలమంది తిరుగుప్రయాణం అవుతారు. దీనితో వారంతా ట్రాఫిక్ నిబంధనలు పాటించి పార్కింగ్‌స్థలాలు మాత్రమే వినియోగించాలని అధికారులు కల్పవాసీలకు విజ్ఞప్తిచేసారు. సిఎం యోగి ఆదిత్యనాథ్ తన నివాసంనుంచి పరిస్థితని సమీక్షిస్తున్నారు. ఆయనవెంట డిజిపి ప్రశాంత్‌కుమార్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి సంజయ్‌ప్రసాద్ సిఎం కార్యాలయ అధికారులున్నారు. మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే తన సతీమణితోకలిసి త్రివేణి సంగమంలో పుణ్యస్నానంచేసారు. ప్రయాగరాజ్‌కు ముందురోజే వచ్చిన ఆయన సాధారణ యాత్రికుడిగా పడవపై సంగమం వద్దకు చేరుకుని పూజలునిర్వహించారు.



## రష్యాతో భూభాగం మార్పిడికి సిద్ధమే..
# అయితే..!
## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**క్యీవ్, ఫిబ్రవరి 12:** రష్యాతో భూభాగం మార్పిడికి తాము సిద్ధమేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. అయితే రష్యా ఉక్రెయిన్ భూభాగాలను విడిచిపెడితే తమ అధీనంలో ఉన్న కుర్స్క్‌ను వారికి అప్పగిస్తామని షరతు విధించారు. వాటిలో ఏఏ భూభాగాలను తిరిగి తీసుకుంటారన్న మీడియా ప్రశ్నలపై తమ భూభాగాలన్నీ ముఖ్యమైనవేనని అన్నారు. ఏవి తిరిగి తీసుకోవాలనే విషయంపై చర్చల అనంతరం నిర్ణయం తీసుకుంటామని అప్పటి వరకూ చూద్దామని బదులిచ్చారు. తాము అనుకున్నది జరగాలంటే రష్యా ఉక్రెయిన్‌ల మధ్య చర్చలుజరిగేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కృషిచేయాలనికోరారు. అమెరికాకు చెందిన సంస్థలకు ఉపయోగపడే పునర్నిర్మాణ ఒప్పందాలు చేసుకుంటునానమని జెలెన్‌స్కీ అన్నారు. తమవద్ద అరుదైన ఖనిజనిల్వలు అధికంగా ఉన్నాయని వాటివల్ల అమెరికా కంపెనీలకు ఎక్కువ లాభాలు వస్తాయాన్నరు. ఉక్రెయిన్‌లోనూ ఉద్యోగాలు సృష్టించవచ్చుని తెలిపారు. 2014లో రష్యా క్రిమియాను స్వాధీనంచేసుకుంది. అనంతరం డోనెస్క్, ఖర్సన్, లుహాన్స్క్, జపోరిజ్జియా ప్రాంతాలను తన నియంత్రణలోకి తీసుకుంది. అయినప్పటికీ వాటిపై మాస్కోకు పూర్తి నియంత్రణలేదు. రష్యా ఉక్రెయిన్‌లమధ్య యుద్ధం ఆపేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పేర్కొన్నారు.

ఈ క్రమంలో ఇటీవలే ట్రంప్ మాట్లాడుతూ ఉక్రెయిన్ ఏదో ఒకరోజు రష్యాలో భాగం కావచ్చు కాకపోవచ్చు అని అన్నారు. రష్యా ఉక్రెయిన్‌లమధ్య పోరాటాన్ని ఆపేందుకు యత్నిస్తున్న తన రాయబారి కీత్ కెల్లాగ్‌ను త్వరలో క్యీవ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. ఇక అమెరికా ఉపాధ్యక్షుడు జెడీవాన్స్ వచ్చేవారం మ్యూనిచ్‌లో జెలెన్‌స్కీతో భేటీ అవుతారని అక్కడి అదికారి తెలిపారు. ఇటీవలే తాను పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడానని ట్రంప్ తెలిపారు. యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆపాలని పుతిన్‌కోరుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్‌కు అమెరికా చేస్తున్న సాయానికి 500 మిలియన్ డాలర్ల డీల్‌నుప్రతి పాదించగా అందుకు వారుసైతం అంగీకరించారని చెప్పారు. తమకు ఖనిజాలు లభిస్తే ఆదేశానికి అవసరమైన వాటిని అందిస్తామన్నారు.

## ప్యాంట్ జేబులో పేలిన సెల్‌ఫోన్

**బ్రాసిలియా(బ్రెజిల్),ఫిబ్రవరి 12:** సాంకేతిక లోపాలతో మొబైల్‌ఫోన్లు కూడా చేతిలో ఉండగానే పేలిపోతున్నాయి. మరీ ముఖ్యంగా ఛార్జింగ్ సమయంలో ఫోన్లు పేలిన ఘటనలుచూసాం. అయితే బ్రెజిల్‌లో ఒక మహిళ ఫ్యాంటుజేబులో సెల్‌ఫోన్ పేలిపోయిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆమహిళ తన భర్తతోకలిసి సూపర్‌మార్కెట్‌లో షాపింగ్‌చేస్తోంది.

ఆ సమయంలో సెల్‌ఫోన్‌ను బ్యాక్‌పాకెట్‌లో పెట్టుకుంది ఒక్కసారిగా ఫోన్ పేలడంతో మంటలు వచ్చాయి. ఈ ప్రమాదంలో ఆమె నడుము భాగానికి చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. సూపర్‌మార్కెట్ సిసిటివి కెమేరాల్లో ఈ ఘటన మొత్తం రికార్డయి నెట్టింట వైరల్ అయింది.

## రిటైల్ ద్రవ్యోల్బణం 4.31శాతం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** రిటైల్‌ద్రవ్యోల్బణం జనవరి నెలలో 4.31శాతానికి దిగివచ్చింది. ఆహార ఉత్పత్తులదరలు తగ్గుముఖం పట్టడంతో ద్రవ్యోల్బణం కూడా కొంతమేర దిగివచ్చింది. వినియోగరంగధరల ఆధారితసూచీ రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరులో 5.22శాతం, అదేగత ఏడాది జనవరిలో 5.1శాతంగా నమోదయింది. ఆహార ఉత్పత్తుల విభాగంలో 6.2శాతంగా ఉంది.

డిసెంబరులో 8.39శాతంనుంచి కొంత మేర దిగివచ్చింది. అదే గత ఏడాది జనవరిలో 8.3శాతంగాఉంది. రిటైల్‌ద్రవ్యోల్బణం నాలుగు శాతానికి అటూ ఇటూగా నమోదవుతుందని, రెండుశాం మార్జిన్‌తో అందుబాటులోనే ఉంటుందని ఆర్‌బిఐ ప్రకటించిన సంగతి తెలిసిందే.

## హైకమాండ్‌కు జవాబిస్తా.. తొందరేమీలేదు!
### హర్యానా మాజీ మంత్రి అనిల్‌విజ్



**చండీగఢ్, ఫిబ్రవరి 12:** హర్యానాలో అధికారంలో ఉన్న బిజెపి మంత్రి అనిల్‌విజ్‌కు పార్టీ హైకమాండ్ సంజాయిషీనోటీస్ జారీచేసింది. హర్యానా బిజెపి అధ్యక్షుడు మోహన్‌లాల్ బడోలి, ముఖ్యమంత్రి నయాబ్‌సైనిలపై ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీ విధానం, అంతర్గత క్రమశిక్షణకు విరుద్ధమని పేర్కొంది. ఈ నోటీస్‌కు మూడురోజుల్లో సమాధానం ఇవ్వాలని బిజెపి ఆదేశించింది. బిజెపి హైకమాండ్ మంగళవారం పంపిన షోకాజ్ నోటీస్‌పైమంత్రి అనిల్‌విజ్ స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ త్వరలోనే పార్టీ హైకమాండ్‌కు జవాబిస్తానన్నారు. బెంగళూరునుంచి తిరిగి వచ్చా. ముందుగా ఇంటికివెళ్తా చన్నీళ్లతో స్నానం చేస్తా, రోటీ తింటా ఆ తర్వాత కూర్చుని షోకాజ్ నోటీసుకు సమాధానం రాసి పంపుతా అని అన్నారు. మరోవైపు బిజెపిలో సీనియర్ నాయకుడు అయిన అనిల్‌విజ్ గతంలోకూడా సొంతపార్టీతోపాటు కొందరు నాయకులపై తీవ్ర విమర్శలుచేసారు. అలాగేవివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. ఈ క్రమంలో హర్యానాలో రెండోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడినపుడు ఆయనకు మంత్రి పదవిరాలేదు.

# నర్సింగ్‌కళాశాలలో ర్యాగింగ్



## ప్రైవేటుపార్టులపై డంబెల్స్ వేలాడదీత
### సీనియర్ల అకృత్యాలు భరించలేక పోలీసులకు ఫిర్యాదు

**కొట్టాయమ్(కేరళ),ఫిబ్రవరి 12:** కేరళలోని ప్రభుత్వవైద్యకళాశాలలో సీనియర్లు చేస్తున్న రాగింగ్ దురాగతం ఎట్టకేలకు బయటపడింది. ఐదుగురు మూడోసంవత్సరం నర్సింగ్ విద్యార్థులను ఇందుకు సంబంధించి జూనియర్లను నెలలతరబడి ర్యాగింగ్‌చేస్తున్నారని ఆరోపణలపై అరెస్టు చేసారు. జూనియర్లను నగ్నంగాచేసి ప్రైవేటు పార్టులనుంచి వ్యాయామం చేసే డంబెల్స్‌ను వేలాడదీయడం, జామెట్రీ బాక్స్‌లోని వస్తువులతో రక్తం వచ్చేటట్లు హింసించడం వంటిచర్యలకు పాల్పడ్డారని పోలీసు దర్యాప్తులో తేలింది. మూడునెలలుగా సాగుతున్న ఈ దురాగతాలతో జూనియర్లు భౌతిక హింసకు గురికావడంతోపాటు మానసిక వేదనకు లోనయినట్లు వారు ఫిర్యాదుల్లో వివరించారు. కొట్టాయంలోని ప్రభుత్వ నర్సింగ్‌కళాశాలలో తిరువనంతపురానికి చెందిన ముగ్గురు మొదటిసంవత్సరం విద్యార్థులు స్థానిక పోలీసులకు ఫిర్యాదులుచేసారు. మూడునెలలుగా గత ఏడాది నవంబరునుంచి తమపై జరుగుతున్న అకృత్యాలను పోలీసులకు మొరపెట్టుకున్నారు. ఈ ఫిర్యాదుతో యాంటిర్యాగింగ్ చట్టం కింద వారిని సస్పెండ్‌చేయడంతోపాటు అరెస్టులుకూడాచేసారు. మొదటి సంవత్సరం విద్యార్థులను బలవంతంగా నగ్నంగా ఉంచి నిలెబట్టేవారని వారి సీనియర్లు ప్రైవేటు పార్టులకు డంబెల్స్ వేలాడదీసేవారని అన్నారు. పదునైన ఆయుధాలతో వారిని గాయపరిచేవారని జామెట్రీబాక్స్‌లోని కంపాస్ సాయంతో మరింతగా హింసించేవారని పోలీసులుసైతం తెలిపారు. గాయాలకు లోషన్లు రాసి మరింత నొప్పి కలిగేటట్లు బాధించేవారని బాధితులు అరుస్తుంటే అలోషన్ కూడా వారినోట్లోపోసేవారని పోలీసులకు వివరించారు.

ఈ దురాగతం మొత్తం చిత్రీకరించి ఎవరికి చెప్పినా తీవ్రపరిస్థితులు ఉంటాయని చెప్పారు. అంతేకాకుండా సీనియర్లు వారినుంచి రెగ్యులర్‌గా సొమ్ములు డిమాండ్‌చేస్తూ లాక్కునేవారని మద్యంకొనుగోలుకు వారే డబ్బు లివ్వాల్సి వచ్చేదని, ఎవరు తిరస్కరించినా వారిని కొట్టేవారని పోలీసుల ఫిర్యాదులో వివరించారు. ఒక విద్యార్థి ఈ వేధింపులు భరించలేక ఆతని తండ్రికి చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదుచేయాలని ఒత్తిడిచేయడంతో ఇపుడు పోలీస్ కేసు నమోదుచేసారు. ప్రస్తుతం ఐదుగురూ పోలీస్ కస్టడీలో ఉన్నారు. అంతకుముందే 15 ఏళ్ల స్కూలు విద్యార్థిని తోటి విద్యార్థులు వేధించడంవల్లనే ఆత్మహత్యచేసుకున్నాడని ఆతడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన కొద్దిరోజులకే మళ్లీ ఈ అకృత్యాలు వెలుగులోకి వచ్చాయి.

# పాక్‌లో నాకు మరణశిక్ష వేస్తారేమో!
## మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** ఎవరో ఫేస్‌బుక్‌లో పెట్టినపోస్టుకారణంగా పాకిస్థాన్‌లో తనకు మరణశిక్ష విధించాలని చూస్తున్నారని మెటా సిఇఒ జుకర్‌బర్గ్ వ్యాఖ్యానించారు. ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లో ఫేస్‌బుక్ సంస్థపై నమోదయిన దావా గురించి వెల్లడించారు. వివిధ దేశాల్లో మనం అంగీకరించని చాలా చట్టాలున్నాయి. పాకిస్థాన్‌లో నాకు మరణశిక్ష విదించాలంటూ ఎవరో దావావేసారు. ఎవరో ఫేస్‌బుక్‌లో దేవుడిని అవమానిస్తూ ఉన్న చిత్రాలను పోస్టుచేయడమే అందుకుకారణం. ఇది ఎక్కడివరకూ వెళుతున్నదో తెలియడంలేదు. ఆదేశానికి అసలు వెళ్లాలని కూడాలేదు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. భావప్రకటనస్వేచ్ఛతోపాటు వివిద దేశాల్లో పాటించే సాంస్కృతిక విలువలపై నిబంధనలున్నాయి. దీనితో యాప్‌లోని చాలా కంటెంట్‌ను అణిచివేయాల్సి వస్తోంది. ఆయా దేశాల ప్రభుత్వాలు సైతం మమ్మల్ని జైలులో పడేసేంత శక్తివంతంగా నిబంధనలు ఉంటాయి. విదేశాల్లో ఉన్న అమెరికన్ టెక్ కంపెనీలను రక్షించడంలో అమెరికాప్రభుత్వం సాయం అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గత ఏడాదిప్రారంభంలో జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా ఎక్స్, ఫేస్‌బుక్‌తో సహా పలు సామాజిక మాధ్యమాలపై పాకిస్థాన్ నిషేధం విదించింది బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులు తమ దేశ వ్యతిరేక కార్యకలాపాలను వ్యాప్తిచేసేందుకు వీటిని ఉపయోగిస్తున్నట్లు పాక్ ఆరోపిస్తూ వీటినినిషేదించింది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ రాష్ట్రపతి కుమారుడు!

**కోల్‌కత్తా, ఫిబ్రవరి 12:** మాజీ రాష్ట్రపతి దివంగత నేత ప్రణబ్‌ముఖర్జీ కుమారుడు లోక్‌సభ మాజీ ఎంపి అభిజిత్ ముఖర్జీ తిరిగి కాంగ్రెస్ పార్టీలోచేరారు. నాలుగేళ్ల తృణమూల్‌కాంగ్రెస్‌లో ఉన్న ఆయన బుధవారం పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఆపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ వ్యక్తి కాంగ్రెస్‌లోకే తిరిగి వస్తాడు. అది సహజం. కాంగ్రెస్‌ను వీడటం ఒకపొరపాటు. నేను చింతిస్తున్నా అని అన్నారు. ఇంజినీర్ అయిన అభిజిత్‌ముఖర్జీ రాజకీయాల్లోకి రాకముందు ప్రధాన కార్పొరేట్‌సంస్థల్లో పనిచేసారు. తండ్రిప్రణబ్‌ముఖర్జీ రాష్ట్రపతి అయిన తర్వాత 2012లో బెంగాల్‌లోని జాంగిపూర్‌నుంచి ఎంపిగా ఎన్నికయ్యారు. 2014లో బిజెపి అఖండ విజయం సాధించినపుడు కూడా ఆస్థానం నిలుపుకున్నారు. అయితే 2019 లోక్‌సభ ఎన్నికల్లో టిఎంసికి చెందిన ఖలీలుర్‌రెహమాన్‌చేతిలో ఆయన ఓడిపోయారు. మరోవైపు 2021 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘనవిజయం సాధించిన తర్వాత అభిజిత్ ముఖర్జీ ఆపార్టీలోచేరారు. బిజెపిని నిలువరించడం ఒక్క మమతా బెనర్జీకి మాత్రమే సాధ్యమనికితాబునిచ్చారు ఆలా చాలాకాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్న తనకు ప్రాథమిక సభ్యత్వం తప్ప ఏ పదవీలేదా ఏపాత్ర ఇవ్వలేదని ఆరోపించారు. అయితే తృణమూల్‌లో కూడా ఆయనకు ఎలాంటి పదవి దక్కలేదు. దీనితో ఆయన మళ్లీకాంగ్రెస్‌పార్టీలోకే వచ్చేసారు.

# ఢిల్లీ అల్లర్లలో మాజీ ఎంపి సజ్జన్‌కుమార్‌కు శిక్ష




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** కాంగ్రెస్ మాజీ ఎంపి సజ్జన్‌కుమార్‌కు ఢిల్లీకోర్టు శిక్ష విదించింది. సిక్కువ్యతిరేక అల్లర్లలో సరస్వతి విహార్‌ప్రాంతంలో ఇద్దరు వ్యక్తుల హత్యలో సజ్జన్‌కుమార్‌ప్రమేయం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఆయనకు శిక్ష ఖరారుచేసిన న్యాయమూర్తి తదుపరి వాదనలు ఈనెల 18వ తేదీ వింటామని వాయిదావేసారు. ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత బుధవారం తీర్పు వెలువరించారు. తీహార్ జైలునుంచి సజ్జన్ కుమార్‌ను భారీ బందోబస్తు మధ్య కోర్టులో హాజరుపరిచారు. జస్వంత్‌సింగ్; ఆయన కుమారుడు తరుణ్‌దీప్‌సింగ్‌లను 1984 నవంబరు ఒకటవ తేదీ హత్యచేసిన కేసులో సజ్జన్‌కుమార్‌ను ఆనాడు పోలీసులు నిందితునిగా చేర్చారు.

పంజాబీబాగ్ పోలీస్ స్టేషన్ ఈకేసును రిజిస్టరుచేసినప్పటికీ తర్వాత సిట్ ఈ దర్యాప్తును టేకోవర్‌చేసింది. 2021 డిసెంబరు 16న కోర్టు సజ్జన్‌కుమార్‌పై అభియోగాలునమోదుచేసి కేసునమోదుకు ప్రాథమిక ఆధారాలున్నాయని ఆరోపించింది. సాయుధులయిన గుంపు మారణాయుధాలతో భారీ ఎత్తున హింసకు పాల్పడ్డారని, సిక్కులు నివసించే ప్రాంతాల్లో భారీ ఎత్తున విధ్వంసానికి పాల్పడ్డారని అభియోగాలునమోదుచేసారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హత్యానంతరం ఈ అల్లర్లు చెలరేగాయి. జస్వంత్ భార్య ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసునమోదుచేసారు. తనభర్తను, కుమారుడిని హత్యచేయడంతోపాటు తన విలువైన వస్తువులన్నీ దోచుకుపోయారని, తర్వాత తన ఇంటిని తగులబెట్టారని ఆమె ఆరోపించింది. కుమార్‌పై విచారణ చేసిన కోర్టు ఆయన ఈహత్యల్లో ప్రమేయం ఉందనడానికి ఆధారాలున్నాయని ఆయన హత్యలో భాగస్వామి కానప్పటికీ అల్లరిమూకలను ప్రేరేపించి విధ్వంసాలకు పాల్పడటానికి కారకులయ్యారని కోర్టు అభిప్రాయపడింది.

# రాజ్యసభకు కమల్‌హాసన్?
## సీటు కేటాయించనున్న డిఎంకె



**చెన్నై, ఫిబ్రవరి 12:** సీనియర్ నటుడు కమల్‌హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారనే చర్చ తమిళనాట జోరుగా నడుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటించిన ఆయన డిఎంకె అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. ఆ ఎన్నికల్లో మొత్తం 39 సీట్లను కూటమి కైవసం చేసుకుంది. దీంతో ఆయన్ను పెద్దల సభకు నామినేట్ చేయాలని డిఎంకె భావిస్తోందన్నది ఆ ప్రచారం సారాంశం. ఈ యేడాది జూన్‌లో రాజ్యసభనుంచి ఆరు సీట్లు ఖాళీ కానున్నాయి. అయితే ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన కమల్‌ను రాజ్యసభకు పంపే యోచనలో డిఎంకె అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ ఉన్నారు. తాజాగా బుధవారం తమిళనాడు మంత్రి పికె శేఖర్‌బాబు కమల్‌హాసన్ నివాసానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. మరోవైపు కమల్ పార్టీ మక్కల్ నీది మయ్యమ్ ప్రతినిధి మురళి అప్పాస్ తమ పార్టీకి ఓ రాజ్యసభ సీటు దక్కబోతోందనే విషయాన్ని ధృవీకరించారు. అయితే అది ఎవరనేది పార్టీ అధ్యక్షుడు కమల్‌హాసనే నిర్ణయిస్తారని తెలిపారాయన. శేఖర్‌బాబుతో కమల్ జరిపిన చర్చల సారాంశాన్ని ఆయన మీడియాకు వివరించేందుకు నిరాకరించారు. 2018, ఫిబ్రవరి 21వ తేదీన కమల్‌హాసన్ ఎన్‌ఎంఎంపార్టీని మధురైలో స్థాపించారు. అప్పటి నుంచి ఏ ఎన్నికల్లోనూ ఆ పార్టీ ప్రభావం చూపలేకపోయింది.

2019 సార్వత్రిక ఎన్నికల్లో ఆయన పోటీ చేసినప్పటికీ, ఆశించిన ఫలితం సాధించలేకపోయింది. అయితే ఓటు షేర్ మాత్రం 3.72 శాతం దక్కించుకుంది. మరీ ముఖ్యంగా చెన్నై, కోయంతత్తూరు, మధురైలో భారీగా ఓట్లు పడ్డాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఆ పార్టీ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేసినా ఒక్క సీటు గెలవలేకపోయింది. కోయంబత్తూరులో పోటీ చేసిన కమల్ బిజెపి అభ్యర్థి వనతి శ్రీనివాసన్ చేతిలో ఓటమి పాలయ్యారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసినా ఒక్క సీటు గెలవలేపోయింది.

# అయోధ్య రామాలయ ప్రధాన పూజారి కన్నుమూత

**అయోధ్య, ఫిబ్రవరి 12:** అయోధ్యరామాలయ ప్రధానపూజారి ఆచార్య సత్యేంద్రదాస్(85) కన్నుమూసారు. బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో ఇటీవలే ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూనే తుదిశ్వాస విడిచారు. కొంత కాలంగా ఆయనకు ఆరోగ్యం సజావుగా లేకపోవడంతో లక్నోలోని ఆసుపత్రిలోచేర్పించారు. సత్యేంద్రదాస్ మధుమేహం, బిపితో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో ఆయన పరిస్థితి విషమించిందని వారం రోజులుగా మృత్యువుతో పోరాడుతూ బుధవారం ప్రాణాలు కోల్పోయారని వైద్యులు తెలిపారు. సత్యేంద్రదాస్ అంత్యక్రియలను గురువారం అయోధ్యలోని సరయూ నది తీరంలో నిర్వహించనున్నట్లు ఆయన శిష్యుడు ప్రదీప్‌దాస్ వెల్లడించారు. 1992 డిసెంబరు 6న బాబ్రీ మసీదు కూల్చివేసిన సమయంలోనూ సత్యేంద్రాస్ తాత్కాలిక రామమందిరానికి పూజారిగా ఉన్నారు. ఆ సమయంలో ఆయనే



విగ్రహాలను సమీపంలోని ఫకీర్ మందిర్‌కు తీసుకెళ్లారు. కూల్చివేతల అనంతరం ఆవిగ్రహాలను మళ్లీ రామజన్మబూమికి తీసుకొచ్చి తాత్కాలిక మందిరంలో ఉంచారు. సత్యేంద్రదాస్ 20 ఏళ్లవయసులో నిర్వాణి అఖాడాలో చేరి ఆధ్యాత్మిక దీక్ష తీసుకున్నారు. అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం, బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సమయంలో కీలకభూమిక పోషించారు. ప్రస్తుతం రామాలయ ప్రధాన పూజారిగా వ్యవహరిస్తున్నారు.

# ఢిల్లీ మేయర్ పదవిపై కన్నేసిన బిజెపి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన బిజెపి ప్రభుత్వం ఏర్పాటుపై శ్రద్ధచూపించింది. దీనికి తోడు ఇపుడు ఢిల్లీ మేయర్‌ను కూడా చేజిక్కించుకునేందుకు కసరత్తులుప్రారంభించింది. ఢిల్లీ కార్పొరేషన్‌ను హస్తగతం చేసుకోవడంద్వారా ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పరిచినట్లవుతుందని బిజెపి భావిస్తోంది ఇందుకోసమే ఇపుడు మేయర్ పదవిపై ధృష్టిపెట్టింది. ఆమ్ ఆద్మీపార్టీ గత మేయర్ ఎన్నికల్లో విజయం సాధించింది. కేవలం మూడు ఓట్లమెజార్టీతోనే బిజెపిపై విజయం సాధించింది. ఇపుడు బిజెపి అత్యంత సులువుగా తమ కౌన్సిలర్‌ల నుంచి మేయర్‌ను గెలిచే అవకాశం ఉందని బిజెపి నాయకులు పేర్కొంటున్నారు. ఎంసిడిలో ఉన్న 14 మంది నామినేటెడ్ సభ్యుల్లో ఇపుడు పది మందివరకూ వస్తారని నేతలు చెపుతున్నారు. ఆప్‌కు నలుగురు మాత్రమే అవకాశం ఉంది. ఆప్‌కు 121 మంది కౌన్సిలర్లు ఉన్నారు. మొత్తం 120మంది కౌన్సిలర్లలో ఎనిమిది మంది ఇపుడు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2022 ఎంసిడి ఎన్నికల్లో ఆప్ 134 వార్డుల్లో గెలిచింది. బిజెపి 104 మంది సభ్యులే వచ్చారు. ఇపుడు బిజెపి మేయర్‌కనుక వస్తే ఢిల్లీలో ఇకపై ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వమే నడుస్తుందని బీజెపి నేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు.

13-02pg6exHMNWJQEP.qxd:13-02pg6exHMNWJQEP.qxd 1/1/02 6:43 AM Page 1



# మూడో రోజు ఆద్యంతం ఆసకికరంగా సాగిన ఐఎ అండ్ ఎడి సౌత్ జోన్ టోర్నమెంట్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లు

**- తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ లో తమిళనాడు జట్టుపై నెగ్గిన కేరళ టీం**

**- రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఆంధ్రాతెలంగాణ జట్టుపై సునాయసంగా గెలుపొందిన కర్ణాటక టీం**

**- నేటిఉదయం 9.30 గం.లకు కర్ణాటక, కేరళ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్**

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్,అకౌంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ 2025 లో భాగంగా మూడో రోజు జరిగిన రెండు సెమీ ఫైనల్ మ్యాచ్ లు ఆద్యంతం ఆసక్తిగా సాగాయి. తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ తమిళనాడు, కేరళ జట్ల మధ్య జరగగా, రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల జట్టు, కర్ణాటక రాష్ట్ర జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కేరళ, కర్ణాటక జట్లు సెమీ ఫైనల్ మ్యాచ్ ల్లో విజేతలుగా నిలిచి ఫైనల్ కు చేరడం విశేషం. ఉదయం కేరళ, తమిళనాడు జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. తొలుత టాస్ గెలిచిన కేరళ ఫీల్డింగ్ ను ఎంచుకుంది. బ్యాటింగ్ కు దిగిన తమిళనాడు టీం నిర్దేశిత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 172 పరుగులు చేసింది. బ్యాట్స్ మెన్ వేదాంత్ భరద్వాజ్ ఈ మ్యాచ్ లో కూడా తన అద్భుతమైన ఫామ్ ను కొనసాగిస్తూ 56 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్ లతో అత్యంత వేగంగా 81 రన్స్ చేశారు. అంకిత్ మిశ్రా 3 ఓవర్లలో 32 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య సాధనకు దిగిన కేరళ జట్టు కేవలం 17.4 ఓవర్లలో భారీ లక్ష్యాన్ని ఛేదించి గెలుపొందింది. కేరళ బ్యాట్స్ మెన్ సచిన్ సురేష్ కేవలం 39 బంతుల్లోనే 5 ఫోర్లు, 3 సిక్స్ లతో 62 పరుగులు చేయగా, అతనికి పోటాపోటీగా ఎంఎస్ అఖిల్ 28 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్ లు కొట్టి 55 పరుగులు చేసి మ్యాచ్ ను విజయపథం వైపు నడిపించారు. తమిళనాడు బౌలర్ విఘ్నేష్ 4 ఓవర్లలో 20 రన్స్ ఇచ్చి రెండు వికెట్లు తీశారు. మధ్యాహ్నం ఆంధ్రా తెలంగాణ వర్సెస్ కర్ణాటక మధ్య జరిగిన మ్యాచ్ లో తొలుత కర్ణాటక టాస్ నెగ్గి ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ జట్టు లో బ్యాట్స్ మెన్ ఎస్. తరుణ్ 28 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి 36 పరుగులు చేశారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ జట్టు ను పరుగులు చేయనీయకుండా ఎప్పటికప్పుడు వికెట్లు తీస్తూ కర్ణాటక టీం స్కోర్ ను కట్టడి చేసింది. కర్ణాటక బౌలర్లు ఏఎం. కిరణ్ 4 ఓవర్లలో 28 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీయగా, అర్జున్ గౌడ 3 వికెట్లు తీసి 38 పరుగులు ఇచ్చారు. ఈ క్రమంలో బ్యాటింగ్ కు దిగిన కర్ణాటక టీం మరో 15 బాల్స్ మిగిలి ఉండగానే 17.3 ఓవర్లలో నిర్దేశిత లక్ష్యం ఛేదించి విజయం సాధించింది. కర్ణాటక టీంలో బ్యాట్స్ మెన్ జె.సుచిత్ 38 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్ లతో 64 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచారు. ఆంధ్రాతెలంగాణ జట్టులో కె.భీమా రావు 3 ఓవర్లలో 29 పరుగులు సమర్పించుకొని 2 వికెట్లు తీశారు. సెమీఫైనల్ మ్యాచ్ లో గెలిచిన కర్ణాటక, కేరళ టీం ల మధ్య గురువారం ఉదయం 9.30 గం.లకు ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మొదటి నుండి కర్ణాటక, కేరళ జట్ల ఆటగాళ్లు తమ అత్యుత్తమ ప్రదర్శన చేస్తూ టీంలను గెలిపిస్తూ వచ్చారు. గురువారం జరిగే ఫైనల్ మ్యాచ్ లో విజయం ఏ జట్టును వరిస్తుందో ప్రేక్షకులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సౌత్ జోన్ టోర్నమెంట్ లో గురువారం మధ్యాహ్నం 12.30 గం.లకు జరిగే ముగింపు వేడుకకు మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు ముఖ్య అతిథిగా మంగళగిరి స్టేడియానికి విచ్చేయనున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందించి వారి చేతుల మీదుగా విజేతగా నిలిచే జట్టుకు ఛాంపియన్ ట్రోఫీని అందజేయనున్నారు.

# రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ముఖ్యం

## లీడర్ అంటే కేడర్ కాలర్ ఎగరేసేలా ఉండాలి:మాజీ సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:.** మంచి పాలన అందిస్తే ప్రజలు ఆదరిస్తారు, అన్యాయాలు చేస్తే ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయుడుకి ప్రతి వైయస్సార్సీపీ కార్యకర్త తరపున చెబుతున్నా మరలా వచ్చేది జగన్ 2.0 పాలన అన్నారు. చట్టవిరుద్ధంగా అన్యాయాలు చేసే వారెవ్వరినీ వదిలిపెట్టేది లేదన్నారు. తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెడతామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు, ఇతర స్థానిక సంస్థల ప్రజా ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతో క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జగన్ మాట్లాడుతూ మన పరిపాలనకాలంలో అంటే 20192024 మధ్య జగన్ 1.0 ప్రభుత్వం నడిచింది. చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా, చరిత్ర మార్చిన పాలన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నడిచింది. మన ప్రభుత్వం రాకమునుపు మేనిఫెస్టో అంటే చక్కటి అబద్దాలను, రంగు రంగు కాగితాలలో ముద్రించి ఎన్నికల్లో పంచడం, ఎన్నికల అయినపోయిన తర్వాత ఆ మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేయడం జరుగుతుంది. అలాంటి పరిస్థితుల నుంచి పాలనలో తులసిమొక్కలా వ్యవస్థను మార్చిన పాలన కేవలం వైయస్సార్సీపీ హయాంలోనే జరిగింది. చరిత్రలో మునుపెన్నుడూ లేని విధంగా మేనిపెస్టోను కేవలం రెండే రెండు పేజీలకు కుదించి.. ఈ మేనిపెస్టో మాకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ వంటిదని చెపుతూ... దాన్ని ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రభుత్వ కార్యాలయం, సీఏంఒ, ప్రతి మంత్రి కార్యాలయంలోనూ, ప్రతి కలెక్టర్ కార్యాలయంలోనూ కనిపించే విధంగా ఏర్పాటు చేశామన్నారు. ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో ఇది అమలు కావాలని. ఏకంగా బడ్జెట్ ప్రవేపెట్టినప్పుడే సంక్షేమ క్యాలండర్ ను కూడా బడ్జెట్ తోపాటు ప్రవేశపెట్టి ఏ నెలలో ఏ పథకం అమలవుతుందో చెప్పి..అలా చెప్పిన తేదీకి బటన్ నొక్కి నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన చరిత్ర రాష్ట్ర చరిత్రలోనే కాకుండా దేశ చరిత్రలోనే మన పార్టీ హయాంలోనే జరిగింది. అంతగా వ్యవస్థను మార్పు చేశాం.గతంలో ప్రభుత్వ సొమ్ము రూపాయి ఇస్తే, పదిహేనుపైసలు మాత్రమే ప్రజలకు చేరుతుందన్న నానుడి మార్చి.. ప్రభుత్వం ఇచ్చే సొమ్ము లంచాలు, వివక్ష లేకుండా ఏకంగా రూ.2.73 లక్షల కోట్లు బటన్ నొక్కి ప్రజలకు ఇచ్చింది కూడా వైయస్సార్సీపీ ప్రభుత్వమే. ఒకవైపు కోవిడ్ లాంటి పరిస్థితులు ఉన్నా.. రాష్ట్రం అతలాకుతలం అవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నా.. కోవిడ్ వల్ల ఆదాయాలు తగ్గిన పరిస్థితులు ఉన్నా, అనుకోని ఖర్చులు పెరిగినా ప్రజలకు మేలు చేసేందుకు ఏ రోజూ సాకులు వెదకలేదు. కారణాలు చూపలేదు. చెప్పిన ప్రతి మాటను ఒక్క వైయస్సార్సీపీ ప్రభుత్వం మాత్రమే నెరవేర్చింది. ఒకవైపు చెప్పిన ప్రతి మాటనూ నెరవేరుస్తూ.. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ మరోవైపు రాష్ట్రంలో కనీవినీ ఎరుగని అభివృద్ధి కూడా చేశాం. గవర్నమెంటు బడులలో నో వేకెన్సీ బోర్డులు వస్తాయని ఎప్పుడూ కలగనలేదు. ప్రభుత్వ బడులు ప్రయివేటు బడులతో పోటీపడతాయని ఎప్పుడూ వినలేదు. తొలిసారిగా చరిత్రను మార్చాం. ప్రభుత్వ బడులలో పిల్లలు అడ్మిషన్లకు నో వేకెన్సీ బోర్డులు వస్తాయని ఎప్పుడూ కలగనలేదు. ఎప్పుడూ కలగనని విధంగా ప్రయివేటు బడులు ప్రభుత్వ బడులతో పోటీ పడే పరిస్థితి వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే వచ్చింది. ప్రభుత్వ బడుల రూపురేఖలు మారాయి. నాడు నేడు అనే ఉజ్వల కార్యక్రమం ప్రభుత్వ బడులలో మొదలైంది. ప్రభుత్వ బడులన్నీ ఇంగ్లిషు మీడియం, సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకు ప్రయాణం మొదలైంది. మూడోతరగతి నుంచి టోఫెల్ క్లాసులు మొదలయ్యాయి. మొట్టమొదటిసారిగా పిల్లల చేతుల్లో బైలింగువల్ పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి. ఆరోతరగతి నుంచి డిజిటల్ బోధన అందించాం.ఎనిమిదో తరగతి వచ్చేసరికి పిల్లలకు ట్యాబులు అందించాం. ఇవన్నీ వచ్చేసరికి ప్రయివేటు బడులు ప్రభుత్వ బడులతో పోటీ పడాల్సి వచ్చింది.

# పాలకులు మారినా ఆగని ఇసుక దందా

**అమరావతి క్రైమ్, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం కొందరు అధికారులు పెద్దల తీరుతో అభాసుపాలవుతుంది. ఇసుకను సామాన్య ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు కూటమి సర్కార్ ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టింది. గతంలో వైసీపీ సర్కార్ సమయంలో ఇసుక కావాలంటే ఇసుక రీచ్ లు కొందరు చేతుల్లో ఉండిపోవడంతో ఇసుక దొరక్క నిర్మాణరంగం కుదేలైపోయింది. ఇష్టానుసారం ఇసుక ధరలు పెంచడంతో కాంట్రాక్టర్లు నిర్మాణ పనులు ఆపేయగా కూలీలు ఉపాధి లేక అర్ధాకులతో అలమటించారు . కాదా 8 నెలల కింద టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే ఆ సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక హామీని నిలబెట్టుకుంటూ జీవో జారీ చేశారు. నామ మాత్రం ఫీజు చెల్లించి సామాన్యులు ,అర్హులైన వారు తగిన పత్రాలు చూపించి ఇసుకను తరలించుకునేందుకు అవకాశం కల్పించారు. ఇసుక రీచ్ లో అప్పటికే నిలువున్న లక్షల టన్నుల ఇసుకను నిర్మాణంగానికి తరలించడంతో కూలీలు ఊపిరిపించుకున్నారు .కాంట్రాక్టర్లు హమ్మయ్య అనుకున్నారు. అయితే ఇసుకను తమ అక్రమ సంపాదన వనరుగా మార్చుకున్న కొందరు తమ హవా ను ఇప్పటికీ చలా స్తున్నారు. వారికి స్థానిక అధికారులు సైతం వంత పాడుతుండడంతో కూటమి సర్కార్ ఆశయం నీరు గారి పోతుంది. అదేవిధంగా దీని ప్రభావం నిర్మాణరంగంపై కూడా పడడంతో దానిపై ఆధారపడి ఉన్న ఎన్నో వేలమంది కూలీలు మేస్త్రీలు తిరిగి పనులు దొరక్క విలవిల లాడుతున్నారు. ఉదాహరణకు తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి రీచ్ వద్ద పరిస్థితిని గమనిస్తే ఈ ఇసుక దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోగలుగుతాం. ఇక్కడ టన్ను సుమారు 57 నుంచి 84 వరకు అమ్మేందుకు ప్రభుత్వ అనుమతి పొందిన కాంట్రాక్టర్ ఏకంగా 250 రూపాయలు వరకు వసూలు చేస్తూ అడ్డగోలుగా సంపాదిస్తున్నాడని తెలుస్తుంది. గత ప్రభుత్వ హయాంలోనే ఈ ఇసుక రీచ్ ను పొందిన కాంట్రాక్టర్ ఇప్పుడు కూడా అడ్డదారిలో రీచ్ ను తన గుప్పెట్లో పెట్టుకున్నాడు అని తెలుస్తుంది. ఇసుక రీచులకు టెండర్లు పిలిచినప్పుడు చక్రం తిప్పిన ఆర్కే అనే సదర బడా బాబు ప్రస్తుతం కూటమి సర్కారులో కూడా తన హవాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది . స్థానికంగా పనిచేస్తున్న అధికారులు సదర్ వ్యక్తికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ వస్తుండడంతో అతని వ్యాపారం మూడు లారీలు 60 టన్నులు గా కొనసాగుతోంది. ప్రతిరోజు ఈ రిచ్ నుంచి కొన్ని వందల లారీల ఇసుక బయటమార్కెట్కు తరులుతున్నట్లు తెలుస్తోంది . రీచ్ లో జరుగుతున్న ఈ తతంగం పై ఎన్నో ఫిర్యాదులు అందినప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోవట్లేదు అని తెలుస్తోంది. దీంతో పలువురు బాధితులు కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో ఆయన ఆదేశానుసారం రీచ్ పే టాస్క్ ఫోర్స్ అధికారులు దాడి చేసి అనుమతులు లేకుండా బయటకు వెళ్తున్న ఇసుక లారీని అదుపులోకి తీసుకున్నారు. అధికారుల దాడి గురించి ముందుగానే సమాచారం అందుకున్న రీచ్ నిర్వాహకుడు మిగిలిన లారీల్లో లోడ్ చేసిన ఇసుకను రీచ్ లోనే దింపేసి లారీలు అక్కడ నిలిపివేసినట్లు సమాచారం .

ఇద్దరి జిల్లా స్థాయి అధికారుల అండ వంగలపూడి రీచ్ లో జరుగుతున్న తతంగానికి ఇద్దరు జిల్లా అధికారుల అండ దండలున్నట్లు సమాచారం. కొన్నేళ్లుగా ఈ రీచ్ ను తన గుప్పెట్లో పెట్టుకుని ఇసుకను ఆదాయ వనరుగా మార్చుకున్న సదరు ఆర్కే కు లోపాయికారి వ్యవహారాల్లో సదర అధికారులు పాత్ర కీలకంగా ఉంటుందని తెలిసింది. అర్ధరాత్రి సమయంలో సదర్ రీచ్ నుంచి లారీలు బయట ప్రాంతాలకు తరలి ఎందుకు ఈ అధికారులే తమ వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు సమాచారం.

# భక్తులకు తప్పని నడక కష్టాలు! -పెరిగిన బస్సులు-చాలని బస్టాండు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల-తిరుపతి మధ్య డీజిల్‌తో నడిచే బస్సులు 400వరకు , విద్యుత్‌తో నడిచే బస్సులు 70వరకు ఉండటంతో ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తున్నాయి. రోజుకు లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తుంటే ఇందులో అత్యధికశాతం 50వేలమంది వరకు యాత్రికులు,టిటిడి ఉద్యోగులు, స్థానికులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నట్లు ఆర్టీసి వర్గాల అంచనా. ప్రస్తుతం తిరుమలకు దేశం నలుమూలల నుంచి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ వస్తున్న భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోతుండటం...అందుకు అనుగుణంగా కీలక రవాణాసౌకర్యం కల్పిస్తున్న ఆర్టీసి బస్సుల సంఖ్య ఎక్కువవడంతో తిరుమలలో బస్సులకు బస్టాండు సమస్య ఎదురవుతోంది. ప్రతి నిమిషానికి ఓ బస్సు కొండపైకి వస్తుండటంతో భక్తులను బస్టాండుకు చేర్చడంలో కొన్ని సందర్భాల్లో వంద,రెండవందల అడుగుల దూరంలోనే బస్సులు ఆగిపోతున్నాయి. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో తిరుమలలో యాత్రికుల సౌలభ్యంకోసం అంజనాద్రి నగర్ ప్రాంతంలో ప్రధాన బాలాజీబస్టాండు ,అదనంగా వెంకన్న ఆలయానికి సమీపంలో రాంభగీచా బస్టాండు ఉన్నాయి. తిరుమల డిపోతోబాటు చిత్తూరు జిల్లాలోని పుత్తూరు, పుంగనూరు,చిత్తూరు,మదనపల్లి,కుప్పం,శ్రీకాళహస్తి,సత్యవేడు డిపోలకు చెందిన బస్సులు తిరుమల ప్రధాన బాలాజీబస్టాండుకు చేరుతున్నాయి. ఈ బస్టాండు కొన్ని దశాబ్ధాల క్రిందట అప్పటి భక్తుల రద్దీకి తగ్గట్లు నిర్మించారు. ఇక్కడ దిగిన భక్తులు తమకు గదుల కేటాయింపుకు సిఆర్‌ఓ వద్దకు కాలినడకన వెళుతుంటారు.

# అంగరంగ వైభవంగా గిరిప్రదక్షిణ



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 12, ప్రభాత'వార్త' :** ప్రతి పౌర్ణమి పర్వదినాన వేడుకగా నిర్వహించే గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని బుధవారం మాఘ శుద్ద పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆదిదంపతుల ముందు భజనలు, కోలాట ప్రదర్శనలు, నృత్యాలు ప్రదర్శిస్తూ ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షణ చేశారు. ఇఒ కె రామచంద్రమోహన్ ముందుగా ఇంద్రకీలాద్రి పాత గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామథేను మాత, శ్రీ గణపతి స్వామివార్లకు పూజాదికాలు జరిపిన అనంతరం టెంకాయలు కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తబృందాలు ప్రదర్శించిన గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, పలు దేవతా మూర్తులతో కూడిన ప్రదర్శనలు ఆద్యంతం భక్తిపారవశ్యాన్ని నింపుతూ గిరి ప్రదక్షణ వైభవంగా జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్లకు దారిపొడవునా ఆయా ప్రాంత ప్రజలు మంగళహారతుల స్వాగతం పలుకుతూ టెంకాయలు, పూలు పలు పూజా ద్రవ్యాలను సమర్పించి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా రథం ముందు ప్రదర్శనలతో అలరించిన కళాకారులను ఇఒ అభినందించి వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, చిత్రపటం అందించారు.

**- లోకరక్షణార్థం సూర్యోపాసన:** దుర్గమ్మవారి ఆలయంలో మాఘమాసం పౌర్ణమి సందర్భంగా సూర్యోపాసన సేవను నిర్వహించారు. ఆదిత్యహృదయం, సూర్యాష్టకం, అరుణ పారాయణం, సూర్యనమస్కారాలు తదితర మంత్రపఠనాల నడుమ పూజాదికాలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

# యూనిక్ ఐడి కోసం 4,72459 రైతుల పేర్లు నమోదు

**- వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు**

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ..పొలంపిలుస్తోంది కార్యక్రమం వేదిక గా రాష్ట్రములోని వ్యవసాయ అధికారులు రైతులకు యూనిక్ ఐడి విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు పై చేపట్టిన ప్రచార కార్యక్రమం సత్ఫలితాలను రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు మీడియాకు తెలిపారు.సోమవారం నుండి మన రాష్ట్రములో లాంఛనంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం మూడవ రోజైన బుధవారం సాయంకాలానికి 4,72459 రైతులలో నమోదు పూర్తి చేసుకుంది. బుధవారం ఒక్కరోజే 2 లక్షల నమోదు మైలు రాయిని దాటింది 2025- 26 సంవత్సరం నుండి ప్రభుత్వ వ్యవసాయ పథకాలైన పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ ,వడ్డీలేని పంట రుణాలు ,పంటల బీమా ,పంట రుణాలు,పెట్టుబడి సాయం ,రాయితీపై వనరులు ,సూక్ష్మ సేద్యం తదితర పథకాలను పారదర్శకంగా అమలుచేయడానికి ,రైతులు ఈ పథకాలలో లబ్ధికి రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ లో విశిష్ఠ గుర్తింపు సంఖ్య (యునిక్ ఐడి) కొరకు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని రైతులను కోరారు.

సొంత భూమి కలిగిన ప్రతి రైతు వారి గ్రామ పరిధి లోని రైతు సేవా కేంద్రం లోని వ్యవసాయ సహాయకులను సంప్రదించి ,ఆధార్ కార్డు ,పొలం పాస్ పుస్తకం ,ఆధార్ లింక్ తో అనుసందానించబడిన ఫోన్ ను కలిగి వుండి,ఆంధ్ర ప్రదేశ్ రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు ప్రక్రియ చేసుకుని 11 అంకెలు గల విశిష్ట గుర్తింపు సంఖ్య (యునిక్ ఐడి).ని పొంద వలసినదిగా కోరారు.

# కుంకీ ఏనుగుల్ని త్వరగా తీసుకురండి

**- సిఎం చంద్రబాబునాయుడు**

**విజయవాడ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** చిత్తూరువంటి జిల్లాల్లో జనావాసాలు, పంట పొలాలపై ఏనుగుల బెడద నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.చిత్తూరు జిల్లాలో ఎనుగుల దాడులు ఎక్కువగా ఉన్నాయని, వాటిని అడ్డుకునేందుకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగుల్ని త్వరగా తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరామును ఆదేశించారు. కుంకీ ఏనుగుల్ని నియంత్రించే విధానాల్లో 15 మంది కర్ణాటకలో శిక్షణ పొందుతున్నారని, త్వరలోనే వాటిని తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని అనంతరాము తెలిపారు. 2029 నాటికి అటవీ విస్తీర్ణం ఇప్పుడున్న 29 నుంచి 33 శాతానికి పెంచేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారని సీఎం ప్రశ్నించారు. మంత్రులు, కార్యదర్శుల వర్క్‌షాప్‌లో అటవీశాఖపై సమీక్ష సందర్భంగా గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అటవీ ప్రాంతంలో కాంటూర్ ట్రెంచ్‌లు పూడుకుపోయాయని, ట్రెంచ్‌లు తవ్వేందుకు కార్యాచరణ రూపొందించారా అని అడిగారు. గాలి నాణ్యతలో ప్రపంచ ప్రమాణాలతో పోలిస్తే రాష్ట్రం ఎక్కడుంది. గాలి నాణ్యత కొలిచేందుకు మన దగ్గరున్న పరికరాలేంటి. వంటి వివరాలన్నీ తనకు అందజేయాలని సూచించారు. దిల్లీలో వాయు కాలుష్యం, చెత్తతో విసిగిపోయిన ప్రజలు అక్కడ ఇచ్చిన తీర్పుని చూశామని సీఎం వ్యాఖ్యానించారు. ప్రపంచంలోని అత్యుత్తమ నివాసయోగ్యనగరాల తరహా వాతావరణం మన దగ్గరా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్2 పరీక్ష హాల్ టికెట్లు విడుదల

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్దులను అప్రమత్తం చేసింది.వారు హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది.ఈ నెల 23వ తేదీన జరగాల్సిన గ్రూప్2 పరీక్షలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హాల్ టికెట్లను బుధవారం విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సైట్ నుంచి హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని ఏపీపీఎస్సీ తెలిపింది. 23న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు పరీక్ష జరగనుంది. కాగా.. పరీక్షా కేంద్రాలకు కేవలం హాల్ టికెట్ మాత్రమే తీసుకురావాలని, వేరే వస్తువులను ఏమీ తీసుకురావొద్దని ఏపీపీఎస్సీ సూచించింది. ఫిబ్రవరి 23వ తేదీ ఉదయం, మధ్యాహ్నం రెండు పేపర్లకు ఆఫ్ లైన్‌లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పింది. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లా కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఏపీపీఎస్సీ వివరించింది. అసలు అయితే గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష ఈ ఏడాది ప్రారంభంలో అంటే జనవరి 5వ తేదీన నిర్వహించాలని ఏపీపీఎస్సీ నిర్ణయించింది. ఈ మేరకు పరీక్షా తేదీని సైతం ఖరారు చేసింది. కానీ సిలబస్ మార్పుతోపాటు పూర్తి స్థాయి సన్నద్ధత కోసం మరింత గడువు కావాలని అభ్యర్థులుఏపీపీఎస్సీని కోరారు.

ఈ నేపథ్యంలో ఈ పరీక్షా తేదీని ఫిబ్రవరి 23వ తేదీకి మార్చింది. గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు 92, 250 మంది అర్హత సాధించారు. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 905 ఉద్యోగాలు భర్తీ కానున్నాయి .2023, డిసెంబర్ 7వ తేదీన గ్రూప్ 2 నోటిఫికేషన్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. డిసెంబర్ 21వ తేదీ నుంచి ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. 2024, జనవరి 10వ తేదీ దరఖాస్తు చేసుకొనేందుకు చివరి తేదీగా నిర్ణయించింది. 2024, ఫిబ్రవరి 25వ తేదీన ఈ గ్రూప్ 2 ప్రిలిమ్స్ పరీక్షను ఏపీపీఎస్సీ నిర్వహించింది. ప్రిలిమ్స్ ఫలితాలు వెలువడిన అనంతరం మెయిన్స్ పరీక్షలు పలు దఫాలుగా వాయిదా పడుతూ వస్తున్న సంగతి తెలిసిందే. చివరకు 2025, ఫిబ్రవరి 23వ తేదీన గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తున్నారు.

# నిర్దేశిత సమయానికి క్యూలైన్లో ప్రవేశించండి

**- సాఫీగా శ్రీవారిని దర్శించుకోండి**



**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనానికి టోకెన్లు, టిక్కెట్లు కలిగిన భక్తులునిర్దేశిత సమాయానినికి క్యూలైన్లలోనికి ప్రవేశించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఈ విషయాన్ని ప్రసారసాధనాలద్వారా,ప్రసారమాధ్యమాల ద్వారా తెలియజేస్తోంది. అప్పటికీ కొందరు భక్తులు తమకు కేటాయించిన సమయానికి ముందే క్యూలైన్ల వద్దకు చేరుకుని అనుమతించాలని సిబ్బందితో వాగ్వాదానికి దిగడమేగాక అసత్యప్రసారాలు చేస్తున్నారని టిటిడి తెలిపింది .దర్శనానికి టోకెన్, టిక్కెట్ కలిగిన భక్తులు సమాయానికి మాత్రమే క్యూలైన్లలోనికి ప్రవేశించాలని టిటిడి కోరింది.

# ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్(ఆడిట్) గా శరత్ చతుర్వేది



శరత్ చతుర్వేదిబాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయనను అభినందిస్తున్నఎస్. శాంతి ప్రియ

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్(ఆడిట్) గా శరత్ చతుర్వేది పదోన్నతిపై నియమితులయ్యారు. ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్ కు చెందిన శరత్ చతుర్వేది బుధవారం విజయవాడ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో కోల్‌కతాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఆడిట్ గా, అంతకుముందు ఇండియన్ ఆడిట్ అకౌంట్స్ విభాగంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్)। గా పని చేశారు. పశ్చిమ బెంగాల్ లోని కోల్‌కతా, ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాద్ ల్లో అకౌంటెంట్ జనరల్ (ఎ అండ్ ఇ)గా బాధ్యతలు నిర్వర్తించి గుర్తింపు తెచ్చుకున్నారు.డిప్యూటేషన్ ప్రాతిపదికన సుల్తానేట్ ఒమన్ లో నిపుణుడిగా నియమితులై విశేషమైన సేవలు అందించారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఎ అండ్ ఇ) ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) గా ఇన్‌ఛార్జ్‌గా ఎస్. శాంతిప్రియ వ్యవహరించారు. నేటి నుండి శరత్ చతుర్వేది ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) గా పూర్తిస్థాయి బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

# ముగ్గురు అంతర్ రాష్ట్ర దోపిడీ దొంగలు అరెస్టు

**- సుమారు రూ 25 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, కారు స్వాధీనం**

**- నేరాలను అదుపు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ - ఎస్పీ వి. హార్షవర్ధన్ రాజు**

**తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త** ముగ్గురు అంతర్ రాష్ట్ర దోపిడి దొంగలను అరెస్టు చేసుకుని సుమారు 25 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలు, ఒక కారు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హార్షవర్ధన్ రాజు, బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అంతర్ రాష్ట్ర దోపిడీ దొంగల అరెస్టు కేసు వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 18వ తేదీన ఉదయం 12.30, నుండి 23 వ తేదీ 04.20 గంటలకు తిరుమల నగర్, శెట్టిపల్లి పంచాయతి, తిరుపతి రూరల్ మండలం వద్ద ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో రాత్రి వేళ ముందుగా వేసుకున్న పథకంలో భాగముగా ఇంటిలోకి వెళ్ళి బీరువా, ఆలమరలలో ఉన్న బంగారు నగలు, డబ్బులు దొంగిలించుకుని దొంగలు అక్కడి నుండి పారిపోయినారని తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిదిలో తిరుమల నగర్, శెట్టిపల్లి పంచాయతి, తిరుపతి రూరల్ మండలం నందు కాపురం ఉంటున్న ఎస్.వి. రవి ఫిర్యాదు చేయగా, తిరుచానూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనదని అన్నారు. జిల్లా ఎస్పీ వి. హార్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు తిరుపతి అడిషనల్ ఎస్పీ నాగభూషణం రావు పర్యవేక్షణలో చంద్రగిరి, డిఎస్పి ప్రసాద్, ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్, అరుణ, జగన్నాధ రెడ్డి, సాయినాథ్ చౌదరితో తిరుచానూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి, పాత నేరస్తుల గురించి విచారించి, వారి యొక్క కదలికల పైన నిఘా పెట్టి, 12వ తేది బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకు తిరుపతి కరకంబాడి రోడ్, మంగళం ఆఫీస్ వద్ద పై కనబరిచిన నేరాలు చేయడానికి అలవాటు పడిన అంతర్ రాష్ట్ర ముద్దాయిలను అదుపులోకి తీసుకొని వారి నుండి సుమారు 20 లక్షల రూపాయల విలువైన 277 గ్రాముల బంగారు ఆభరణములు, సుమారు 40,000 రూపాయల విలువైన 550 గ్రాముల వెండి ఆభరణములు, ఒక కారును స్వాదినం చేసుకోవడం జరిగి దన్నారు. ముద్దాయిలు గుంజపోగు సుధాకర్ సాయి కాక డేంజర్ అంథోని, పిల్లే శేఖర్ గిరి, గాజులపల్లి శ్రీనివాసులు రెడ్డి లు కలసి చెడు అలవాట్లుకు అలవాటు పడి, యుక్త వయసు నుండి దొంగతనలు చేయడం మొదలు పెట్టినారు. ఆ క్రమంలో వీరు రాత్రి సమయంలో దొంగతనములు చేస్తూ అలాగే ఒక గ్రూప్‌గా ఏర్పడి ఒదన్నారు.



## చిన్న శ్రీనుకు అభినందనలు తెలిపిన పద్మావతి

⏭ వివరాలు 8లో..



## వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్‌గా కన్నబాబు

8 లో..



## క్రూజ్ షెడ్యూల్ వచ్చేసింది!

విశాఖ వాసులకు పండగే



- వార్త 8లో..

# సముద్ర తీరం.. రాష్ట్రానికి ఆదాయమార్గం



- రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- గ్లోబల్ షిప్ యార్డ్ మోడల్ అభివృద్ధి లక్ష్యం
- ఆదాయం సమకూర్చేందుకు 'గేమ్ చేంజ్'

**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**

సంపద సృష్టిపై అవగాహన కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుంది. ఆదాయాన్ని సమకూర్చుకుంటూ దానికి తగ్గట్టుగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించగల సమర్థ నాయకత్వం ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తుంది. అప్పులు కుప్పగా మారిన ఆంధ్రప్రదేశ్ను మళ్ళీ ధనిక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. ఇందుకు అనువైన మార్గాలను కూడా అన్వేషిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఈ రాష్ట్రాన్ని పాలించిన నాయకులకు రాని ఆలోచన ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వచ్చింది. రాష్ట్రంలో సుమారు 974 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్రతీరాన్ని

⏭ తరువాయి 8లో..



## జగన్నాథ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్..

కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే..





**ఎలమంచిలి, ఫిబ్రవరి 12 ,ప్రభాతవార్త:**

నియోజకవర్గ అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామంలో జగన్నాథ స్వామి మాఘ పౌర్ణమి జాతర సందర్భంగా జగన్నాథ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందర విజయకుమార్. ఈ సందర్భంగా జగన్నాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కబడ్డీ

⏭ తరువాయి 8లో..

## ప్రసూతి, శిశు మరణలు సంభవిస్తే

# కఠిన చర్యలు

ప్రసూతి కేసులను ఇతర ఆసుపత్రి లకు రిఫర్ చేయవద్దు

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్నన్

**అనకాపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాత వార్త :**

ఇక నుంచీ జిల్లాలో ఒక్క ప్రసూతి, శిశు మరణలు సంభవించినా, ప్రసూతి కేసులను ఇతర ఆసుపత్రి లకు రిఫర్ చేసిన సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ హెచ్చరించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి ప్రసూతి, ప్రసూతి మరియు శిశు మరణాల కమిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. జూలై నుండి డిసెంబర్ వరకు జిల్లాలో ప్రసూతి తల్లుల మారణాలు, నావజాత శిశు మరణాలు సంభవించగా, వాటిపై కలెక్టర్ సమీక్షించారు. ఆయా మరణాలకు కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ, ఇకనుంచి జిల్లాలో ఒక్క ప్రసూతి, శిశు మరణం కూడా సంభవించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. సిబ్బంది నిర్లక్ష్యాన్ని విడనాడాలని,

⏭ తరువాయి 8లో..



## గీతం దూర విద్య కోర్సులలో అడ్మిషన్లు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ (సిడిఓఈ) ఆధ్వర్యంలో దూర విద్యా విధానంలో ఎమ్.ఎ ఇంగ్లీష్ మరియు బిఎ, బికామ్ డిగ్రీ కోర్సులలో-2025 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు సిడిఓఈ డైరక్టర్ డాక్టర్ టి.శ్రీనివాస్ తెలిపారు. ఇంటి వద్ద నుంచి దూర విద్యా విధానంలో ఈ కోర్సులను అభ్యసించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడిరచారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో సూచనల మేరకు ప్రవేశ ధరఖాస్తు తేదీలను పొడిగించినట్లు ఆయన తెలిపారు. పూర్తి చేసిన ధరఖాస్తులను ఈ ఏడాది మార్చి 31వ తేదీలోగా అందజేయవలసి ఉంటుందన్నారు. పూర్తి సమాచారం దొండపర్తిలోని గీతం సిటీ సెంటర్‌ను సంప్రదించాల్సిందిగా సూచించారు. ఆన్‌లైన్ ధరఖాస్తుల కోసం cdl.gitam.edu వెబ్‌సైట్‌ను పరిశీలించాల్సిందిగా సూచించారు.



# సైబర్ కేటుగాళ్లతో జరభద్రం..!


- నగరాన్ని చుట్టేసిన సైబర్ భూతం..!
- సోషల్ మీడియా అడ్డాగా రెచ్చిపోతున్న నేరగాళ్లు...
- విశాఖలో పెరుగుతున్న సైబర్ నేరాలు
- విద్యార్థిని, మహిళలనే టార్గెట్ చేస్తున్న మోసగాళ్ళు
- ఆన్ లైన్ లింక్ లతో మోసం
- పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్న బాధితులు
- రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ కేసులు
- అప్రమత్తంగా ఉండాలని పోలీస్ హెచ్చరికలు

**విశాఖ క్రైం:ఫిబ్రవరి12 ప్రభాత వార్త**

**సోషల్ మీడియా మాటున విశాఖలో ఎన్నో దారుణాలు జరుగుతున్నాయి. చాలావరకు మహిళలను నిందితులు టార్గెట్ గా చేసుకుంటున్నారు. వాట్సప్ అలాగే ట్విట్టర్, ఫేస్బుక్,ఇంస్టాగ్రామ్ వంటి యాప్ ల ద్వారా వలవేసి బాధితులను సులువుగా మోసం చేస్తున్నారు. ఇటీవల ఆరోగ్యశ్రీ ఫ్రాడ్ కాల్స్,బెట్టింగ్ ల ద్వారా కూడా మోసాలు చేస్తున్న ఘటనలు అనేకంగా వెలుగు చూసాయి.పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేస్తున్న ఆ మాయగాళ్ల మాటలను నమ్మి మోసపోతున్నారు.**

నిందితులు సోషల్ మీడియా ద్వారా లింకులు లేదా కాల్స్ చేసి వారి నుంచి విలువైన సమాచారం సేకరించి వారు బ్యాంకు ఖాతాల నుంచి లక్షలాది రూపాయలను కొల్లగొడుతున్నారు. అలాగే న్యూడ్ కాల్స్ చేసి దానిని రికార్డ్ చేసి బాధితులను బ్లాక్ మెయిల్ చేస్తూ వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇటువంటి కేసులు కూడా విశాఖలో

⏭ తరువాయి 8లో..



## మాఘ పౌర్ణమి జాతరకు పోటెత్తిన భక్తులు..

### రేవు పోలవరం తీరమంతా జనసంద్రం... భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానాలు..!



**(నక్కపల్లి ,ప్రభాతవార్త )**

మాఘ పౌర్ణమి సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించే భక్తులతో ఎస్. రాయవరం మండలం రేవు పోలవరం తీరం భక్తసంద్రముగా మారింది. బుధవారం తెల్లవారుజాము నుంచి ఉమ్మడి విశాఖ జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రేవు పోలవరం తీరానికి పుణ్యస్నానం ఆచరించడానికి వేలాదిగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే పుణ్య స్నానాలు ఆచరించి కొండపైనున్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఈ సముద్ర స్నానాలకి వచ్చే వేలాది మంది భక్తులకు ఎటువంటి అవాంఛనీయమైన సంఘటన జరగకుండా డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిఐలు ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టారు. సాయి భజన మండలి తో పాటు స్వచ్ఛంద సంస్థలు గ్రామ పెద్దలు సహకారంతో అనేకమైన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఎక్కడ ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా

⏭ తరువాయి 8లో..





## గందవరం గ్రామ భూముల రీసర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాదు

-మిగతా 2 లో..

## జర్రెల గిరిజన సంక్షేమ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

విధులలో నిర్లక్ష్యం వహించిన వార్డెన్ సస్పెండ్, ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ

నిర్లక్ష్యంతో విధులు నిర్వహిస్తే విధుల నుండి తొలగిస్తాం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

నిర్లక్ష్యంతో విధులు నిర్వహిస్తే విధుల నుండి తొలగిస్తామని పాఠశాలలలో మెరుగైన వైద్యం అందించకపోతే చర్యలు తీసుకుంటామని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పాఠశాలల సిబ్బందికి హెచ్చరించారు.బుధవారం జీకేవీది మండలం జర్రెల బాలుర గిరిజన సంక్షేమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో మెనూ విద్యా వ్యవస్థ అంతంతమాత్రంగా ఉండడంతో కలెక్టర్ సీరియస్ అయ్యారు.మెనూ సక్రమంగా అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించిన వార్డెన్ ను సస్పెండ్ చేశారు. సక్రమంగా విధులు నిర్వహించని ఉపాధ్యాయులకు

⏭ తరువాయి 8లో..

## ఆర్‌డిపి ప్రాజెక్టు ద్వారా నష్టం

### నష్టపోయిన వారికి న్యాయం చేయాలి : కార్పొరేటర్ పి.వి. నరసింహం

**సింహాచలం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త...**

98 వ వార్డు పాత అడవివరం నుండి 8 కిలోమీటర్ల పరిధిలో నష్టపోయిన రైతులకు, ఫ్లాట్ యజమానులకు న్యాయం చేయాలని వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ కు బుధవారం 98 వ వార్డ్ కార్పొరేటర్ పీవీ నరసింహం వినతి పత్రం అందజేశారు. ఆర్ డి పి ప్రాజెక్ట్ ద్వారా భూమి , ఇల్లు, కోల్పోయిన ప్రతి వ్యక్తికి న్యాయం చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పునరావసం కోసం టిడిఆర్ మంజూరు చేయాలని, గోసాల నుండి పాతడివరం వరకు బి ఆర్ టి ఎస్ బాధితుల ఇచ్చిన విధంగా అఫిడవిట్ ద్వారా అందజేయాలి. ముందుగా రైతులు ,ఫ్లాట్ యజమానులు సంప్రదించి అభిప్రాయాలు సేకరించాలని అన్నారు. ప్రభుత్వం తరఫున న్యాయం జరగకపోతే అడివరం ప్రాంత ప్రజలందరితో కలిసి ప్రాజెక్టు వ్యతిరేకంగా కదలిక ప్రారంభిస్తామని కార్పొంటర్ పీవీ నరసింహారావు తెలియపరిచారు



## 'పెర్త్' స్కూట్ ఎయిర్లైన్స్ బంపర్ ఆఫర్

- 8లో..

## చిన్న శ్రీనుకు అభినందనలు తెలిపిన పద్మావతి

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:
విజయనగరం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస్ భీమిలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నియమితులైన సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా జోనల్ ఇంచార్జ్ బెందాళం పద్మావతి మజ్జి శ్రీనివాసరావు స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన దృశ్యం.

## 'పెర్త్' స్కూట్ ఎయిర్లైన్స్ బంపర్ ఆఫర్
## అతి తక్కువ ధరతో ప్రయాణం
### వివరాలు వెల్లడించిన ఆస్ట్రేలియన్ టూరిజం బోర్డ్ అధికారులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:
ఆస్ట్రేలియన్ టూరిజం బోర్డ్ ఆస్ట్రేలియాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు వివిధ దేశాల నుంచి పర్యాటకులను ఆకర్షించాలన్న లక్ష్యంతో అతి తక్కువ ధరకే స్కూట్ ఎయిర్లైన్స్ విశాఖ నుంచి వెస్ట్ ఆస్ట్రేలియాలోని పెర్త్ కు విమానాన్ని నడుపనుంది. సుమారు 6 గంటల పాటు సాగే ఈ విమాన ప్రయాణానికి సాగే ఈ విమాన ప్రయాణానికి కేవలం ఒక్కో వ్యక్తికి 13,200 మాత్రమే ఛార్జ్ చేస్తోంది. ఈ విమానం విశాఖ పెర్త్ మధ్య ప్రయాణించే షెడ్యూల్లు విడుదల చేశారు ఫిబ్రవరి 20 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు, 16 మే నుంచి జూన్ 14వ తేదీ వరకు, జులై 2 నుంచి, అక్టోబర్ 28 వరకు ఈ విమానం పై ధరకు నడపనున్నట్టు స్కూట్ ఎయిర్లైన్స్ జనరల్ మేనేజర్ మిస్టర్ బ్రెయిన్ తెలియజేశారు.

## గందవరం గ్రామ భూముల రీసర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాదు

పద్మనాభం,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:
మండలంలో గందవరం గ్రామంలో మండల రెవిన్యూ అధికారులు చేపడుతున్న భూముల రీసర్వే కార్యక్రమంను బుధవారం జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాదు పరిశీలించారు.ఈ సందర్భంగా భూములకి సంబందించి రెవిన్యూ రికార్డులలో ఉన్న సర్వే నెంబరులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను ఎటువంటి ఇబ్బందులకు గురిచేయకుండా భూముల రీసర్వేను పూర్తి చేయాలని ఆయన రెవిన్యూ అధికారులను, సర్వే సిబ్బందిని ఆదేశించారు. అలాగే భూముల రీసర్వేకు రైతులు కూడా సహకరించాలని ఆయన సూచించారు.గ్రామంలో శెంటు భూమిని వదలకుండా సర్వే చేయాలని అన్నారు. అనంతరం అనంతవరం గ్రామంలో ఈపంట నమోదు, గ్రామాలలో అమలులో ఉన్న పలు సర్వేలను, అభివృద్ధి పనులలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు ఆనందరావు, ఎండిఒ విజయకుమార్, ఎ.ఒ.సింహాచలం,ఎంపిటిసి రమణరాజు, రైతులు జుత్తాడ గణేష, స్వామినాయుడు, గోవింద పాల్గొన్నారు పాల్గొన్నారు.

## క్రూజ్ షెడ్యూల్ వచ్చేసింది!
### విశాఖ వాసులకు పండగే

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:
విశాఖ నుంచి చెన్నై, పాండిచ్చేరి ప్రాంతాలకు వెళ్లే కార్డెలియా క్రూజ్ షెడ్యూల్ విడుదలైంది. జూన్ 30వ తేదీన చెన్నై నుంచి బయలుదేరి జూలై రెండవ తేదీన విశాఖకు చేరుకుంటుంది. అదే రోజు రాత్రి విశాఖ నుంచి బయలుదేరి నాలుగవ తేదీన పాండిచ్చేరి చేరుకుంటుంది. నాలుగో తేదీ రాత్రి పాండిచ్చేరి నుంచి బయలుదేరి ఐదవ తేదీన చెన్నై తిరిగి వెళుతుంది. అలాగే జూన్ 7వ తేదీన చెన్నైలో బయలుదేరి 9వ తేదీన విశాఖకు వస్తుంది. అదేరోజు రాత్రి విశాఖ నుంచి బయలుదేరి 11వ తేదీన పాండిచ్చేరికి చేరుకుంటుంది. అదే రోజు రాత్రి పాండిచ్చేరి నుంచి బయలుదేరి 12వ తేదీన చెన్నై చేరుకుంటుంది. అదేవిధంగా జూన్ 14వ తేదీన చెన్నై నుంచి బయలుదేరి 16న విశాఖ వస్తుంది. అదే రోజు రాత్రి విశాఖ నుంచి బయలుదేరి 18వ తేదీన పాండిచ్చేరి చేరుకుంటుంది. అదే రోజు రాత్రి పాండిచ్చేరి నుంచి బయలుదేరి 19న చెన్నై చేరుకుంటుంది

## సముద్ర తీరం ... రాష్ట్రానికి ఆదాయ మార్గం

(మొదటి పేజీ నుంచి)
వినియోగించుకొని తద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పోర్టులను అభివృద్ధి చేసి తద్వారా ఆదాయాన్ని రాబట్టుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించే ఆలోచనలో కూడా ప్రభుత్వం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ ఓడరేవుల సమీపంలో అదనపు పోర్ట్ టెర్మినల్స్, పారిశ్రామిక క్లస్టర్‌లను అభివృద్ధి చేయడం ద్వారా, రెండు దశాబ్దాలలోపు దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం కార్గోలో హ్యాండ్లింగ్ 20 శాతం నిర్వహణను ఆంధ్రప్రదేశ్ నుంచి జరగాలన్న లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా ఏపీలో పోర్టు ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి సిద్ధమైంది. రాష్ట్రంలో మచిలీపట్నం, మూలపేట, రామాయపట్నం ఓడరేవుల పనులు వేగవంతం చేయడంతో పాటు, కొత్త పోర్ట్ నగరాలను సృష్టించడానికి, పారిశ్రామిక క్లస్టర్‌లను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇవి 2-3 సంవత్సరాలలో కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం, ఈ పోర్టులలో 16,000 కోట్లకు పైగా పెట్టుబడులు ఉన్నాయి. ఇందులో దేశంలోనే తలమానికంగా ఉన్న విశాఖపట్నం పోర్టు నిర్వహణ బాధ్యతను విశాఖపట్నం పోర్ట్ అథారిటీ తీసుకుంది. రాష్ట్రంలో 974 కి.మీ తీరప్రాంతాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని రాష్ట్రానికి ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాష్ట్ర స్థాయి డ్రైవ్‌లో భాగంగా విశాఖపట్నం పోర్టు ప్రధాన అప్‌గ్రేడేషన్‌కు సిద్ధమవుతోంది . ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, పరిశ్రమలు, పెట్టుబడులు (ఓడరేవులు) శాఖతో కలిసి, 2030 నాటికి 75 శాతం పోస్టులను వినియోగంలోకి తీసుకురావాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. 2028 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఒక మ్యారీటైం యూనివర్సిటీ, నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా 5,000 మంది నిపుణులకు శిక్షణ ఇవ్వాలన్న ఆలోచన కూడా కూడా ప్రభుత్వం ముందు ఉన్నట్టు తెలుస్తోంది. పోర్టు టెర్మినల్స్, పారిశ్రామిక క్లస్టర్‌లను స్థానిక ప్రయోజనాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తారు. అదెలాఅంటే మచిలీపట్నం ఓడరేవు పొగాకు, గ్రానైట్ ఇతర సహజ రాళ్ళు, ఫార్మా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతికి అనుగుణంగా మార్గాలను సుగమం చేయనున్నారు. రూ .5,155 కోట్ల వ్యయంతో మచిలీపట్నం పోర్టును అభివృద్ధి చేస్తున్నారు. దీని ద్వారా 35 మిలియన్ టన్నుల సామర్థ్యంతో నాలుగు బెర్త్‌లు (సాధారణ వస్తువులకు మూడు, బొగ్గు కోసం ఒకటి) నిర్మించనున్నారు. ప్రకాశం జిల్లాలోని వాడరేవు పోర్టు, గుంటూరు జిల్లాలోని నిజాంపట్నం ఓడరేవును ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో బి.వో.ఓ.టి ప్రాతిపదికన నిర్మించాలన్న ప్రతిపాదన ప్రభుత్వ ముందు ఉంది. ఆంధ్రప్రదేశ్ కొత్త మారీటైం విధానం, పెద్ద టెర్మినల్స్ ద్వారా ఓడరేవు సామర్థ్యాన్ని పెంచడం, , ఓడరేవులలో నౌకానిర్మాణంలో పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా ఓడరేవు ఆధారిత ఆర్థిక అభివృద్ధికి త్రిముఖ వ్యూహాన్ని రూపొందిస్తుంది. ఇతర మార్గాల కంటే జలరవాణా చౌకగా ఉందనే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని, పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడానికి సహాయపడే భారీ ఓడరేవులను అభివృద్ధి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గంగవరం, కాకినాడ, కృష్ణపట్నంతో సహా ఏడు ఓడరేవులు ఉన్నాయి. ప్రధాన పోర్టులతో వీటిని అనుసంధానం చేసి రాష్ట్రంలో గ్లోబల్ షిప్‌యార్డ్ మోడల్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## జగన్నాథ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్..

(మొదటి పేజీ నుంచి)
పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి వాతావరణంలో క్రీడలను పెట్టి క్రీడాకారులను ప్రోత్సహించడం మంచి కార్యక్రమమని కమిటీ వారిని ప్రోత్సహించారు. పూడిమడక సముద్రతీరంలో మాఘ పౌర్ణమి పుణ్యస్నానాలు ఏర్పాట్లపై స్వయంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సముద్రం ఒడ్డున భక్తులతో ఆప్యాయంగా గడిపారు. ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. సముద్రపు తీర ప్రాంతంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు గురికాకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ప్రసూతి, శిశు మరణాలు సంభవిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ నుంచి)
మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. మరణాల తరువాత సమీక్షించడం కంటే, వాటిని సంభవించకుండా అరికట్టడమే మనకు అత్యంత ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు. ప్రయివేటు ఆసుపత్రి వాళ్ళు చికిత్స చేయగాల సమర్థ్యం ఉంటేనే చికిత్స చెయ్యల్లన్నారు లేని యెడల వెంటనే చికిత్స లభించే ఆసుపత్రి లకు తరలించాలన్నారు. వైద్యారోగ్య సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవ హరించినా, ఏమరుపాటుగా ఉన్నా ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు.ఇంత యంత్రాంగం ఉండికూడా మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, అంగన్‌వాడీలు ఉండికూడా ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. జరుగుతున్న మరణాల్లో 90శాతం వరకు అరికట్టదగినవేనని ఆమె స్పష్టం చేశారు. ఇకనుంచీ ఎక్కడైనా ప్రసూతి, శిశు మరణం సంభవిస్తే, సంబంధిత అధికారులు, సిబ్బందిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోనని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో డి.ఎం.అండ్. హెచ్.ఒ.డాక్టర్ పి రవి కుమార్, డి.సి.హెచ్.ఎస్ డా.ఎస్. శ్రీనివాస రావు, డి.ఐ.ఓ డా, చంద్ర శేఖర్, డి.పి .హెచ్.ఎన్.ఓ.నాగమణి, ఎన్ టి ఆర్ ఆసుపత్రి డాక్టర్లు, సి .హెచ్.సి, పి.హెచ్.సి., మెడికల్ ఆఫీసర్లు, ఎ.ఎన్ .ఎమ్.లు, ఆశ వర్కర్లు, ఎమ్.ఎల్.హెచ్.పి.లు, కమిటీ సభ్యులు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 14న నగరానికి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు రాక

విశాఖపట్నం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:
ఈ నెల 14వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి,గొండు సీతారాం,కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణ, జె.రాజేంద్ర ప్రసాద్ లు నగరానికి రానున్నారు. శుక్రవారం ఉదయం విశాఖకు చేరుకోనున్న వీరు ఉదయం 10.30 ని.లకు కె.జి.హెచ్ లో ఆసుపత్రి పర్యవేక్షణాధికారి,చిన్న పిల్లల వైద్య నిపుణులు,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారులు,జిల్లా బాలల సంరక్షణా విభాగం,కార్మిక శాఖాధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. పిల్లల జనన,మరణాల నమోదు ధ్రువీకరణ పత్రాల్లో తప్పొప్పులు సవరణలు సరిచేయుటలో అనుసరిస్తున్న విధానాలపై చర్చించనున్నారు. అనంతరం పిల్లల వార్డును పరిశీలించనున్నారు.సాయంత్రం నగరంలో వివిధ ప్రభుత్వ,ప్రైవేటు,కార్పొరేట్ స్కూల్స్,కళాశాలలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించే అవకాశం ఉంది.

# సైబర్ కేటుగాళ్లతో జరభద్రం..!

(మొదటి పేజీ నుంచి)
నమోదయ్యాయి ఇటీవల ఇటువంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. విశాఖ సిపి ఆదేశాలతో సైబర్ క్రైమ్ పోలీసులు కూడా సైబర్ నేరస్తులపై ఉక్కు పాదం మోపుతున్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును కులంకషంగా పరిశీలించి, విచారణ జరిపి తగు ఆధారాలతో నిందితులను పట్టుకొని అరెస్టు చేసి వారిని రిమాండ్ కు తరలిస్తున్న రోజుకొక సైబర్ కేటుగాళ్ళు పుట్టుకొస్తూనే ఉన్నారు.

**బరితెగిస్తున్న నేరగాళ్లు..**

ఇతర ప్రాంతాలకు చెందిన నేరస్తులు కూడా విశాఖను టార్గెట్ చేసుకున్నారు. విశాఖ రాకుండానే అక్కడి నుంచే నేరుగా ఫోన్ కాల్స్ లేదా సోషల్ మీడియా ద్వారా పలువురిని మోసం చేస్తూ అడ్డంగా డబ్బు గుంజేస్తున్నారు. ఇటువంటి కేసులకు సంబంధించి ఈ మధ్యన అనేక ముఠాలను పోలీసులు అరెస్ట్ చేశారు.ఆ తర్వాత గిఫ్ట్ లంటూ జనాలను బురిడీ కొట్టిస్తున్న మరో గ్యాంగ్ భరతం పట్టారు.సోషల్ మీడియా ను ఉపయోగించుకుని బ్లాక్ మెయిల్ చేసే ముఠాను కూడా పోలీసులు పట్టుకున్నారు. ముఖ్యంగా మహిళలను, విద్యార్థినిలను టార్గెట్ చేస్తూ మానవ మృగాళ్లు విజృంభిస్తున్నాయి. మాయ మాటలతో లోబర్చుకుని ఆ తర్వాత అన్ని రకాలుగా భయపెట్టి
లక్షలాది రూపాయలు అడ్డంగా దోచుకుంటున్నారు. వీరి డిమాండ్లకు లొంగని మహిళలను, విద్యార్థినిలను సోషల్ మీడియా లోని ఫేస్ బుక్,వాట్సాప్,ట్విటర్, ఇన్స్టాగ్రామ్ లలో వారికి తెలీకుండా తీసిన అసభ్యకర ఫోటోలను, వీడియోలను పోస్ట్ చేస్తామని,కుటుంబ పరువు ప్రతిష్టలను మంటగలుపుతామని బ్లాక్ మెయిల్ చేస్తూ తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారు. వారి పై పలుసార్లు అత్యాచారానికి కూడా పాల్పడుతున్నారు. వారికి జరిగిన అన్యాయాన్ని బయటకు చెప్పుకోలేక కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. విశాఖలోనే కాకుండా రాష్ట్రంలో ను,దేశంలో ను కూడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రజలకు అనేక రకాలుగా ఉపయోగపడే సోషల్ మీడియా క్రిమినల్ గ్యాంగ్ లకు అక్రమంగా డబ్బులు సంపాదించేందుకు ఒక వరంగా మారింది.

**పెరుగుతున్న నేరాల సంఖ్య...!**

విశాఖలో సోషల్ మీడియా ద్వారా నేరాల సంఖ్య అంతకంతకూ పెరుగుతూనే ఉంది.కేసుల సంఖ్య కూడా అదే స్థాయిలో నమోదవుతున్నాయి అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో కూడా ఇప్పుడు సోషల్ మీడియా ద్వారా నేరాల సంఖ్య



పెరుగుతోంది. ఫేస్ బుక్,వాట్సాప్, ట్విటర్, ఇన్స్టాగ్రామ్ వంటి ద్వారా నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. చాలామంది సోషల్ మీడియా ద్వారానే మోసపోయామని పలువురు భాదితులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగడం నేడు ఆనవాయితీగా మారింది. ఎక్కువగా మహిళలు, యువతులు ప్రేమ పేరుతో మోసపోతున్నారు. ఫేస్ బుక్ ప్రేమ అనేది నేడు బాగా ప్రాచుర్యం పొందింది. ఫేస్ బుక్ ద్వారా అయిన పరిచయం అది ప్రేమ వరకు వెళ్లి తర్వాత ఒకరినొకరు కలుసుకుని వేరే పరిస్థితులకు దారి తీస్తుంది. ప్రేమ అనే పరిచయం ద్వారా పెళ్లి అనే పేరుతో అమ్మాయిలను శారీరకంగా వాడుకుని తర్వాత మొఖం చాటేస్తున్నారు. పెళ్లి మాట ఎత్తే సరికి అమ్మాయిల నుంచి తప్పించుకుని తిరుగుతున్నారు. మోసపోయిన బాధితురాలు తర్వాత పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగడం అనవాయితీ గా మారింది.

**విఫలమవుతున్న ఫేస్ బుక్ ప్రేమలు..!**

ఫేస్ బుక్ ద్వారా అయిన పరిచయంతో చాలామంది తమ వాట్సాప్ నంబర్లను ఇవ్వడంతోనే అసలు కథ ప్రారంభమవుతోంది. అటు పెళ్లి అయిన వారి మధ్య అక్రమ సంబంధాలు కొనసాగడానికి సోషల్ మీడియా కూడా కారణమనే పోలీసులు చెప్తున్నారు.దీంతో పాటు మోస పూరిత ఉద్యోగ ప్రకటనల ద్వారా కూడా చాలామంది పెద్ద మొత్తంలో నగదు కట్టి మోసపోతున్నారు. పూర్తి వివరాలు తెలుసుకోకుండానే ఉన్న సొమ్మును మాయగాళ్ల జేబులో పెడుతున్నారు. మోసం అని తెలిసాక వారు లబోదిబో మంటున్నారు. సైబర్ క్రైమ్ పై పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదు. నిర్లక్ష్యం గా వ్యవహరిస్తూ, ఇష్టానుసారంగా తమకు నచ్చినట్లు సోషల్ మీడియాలో వుంటున్నారు. మోసం జరిగాక తర్వాత లబోదిబోమంటూ గుండెలు బాదుకుంటున్నారు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు.

**మహిళలు, విద్యార్థినిలే టార్గెట్..**

ముఖ్యంగా మహిళలు,విద్యార్థినిలు సోషల్ మీడియా లో ఎక్కువగా ఉండటం. అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడం, తర్వాత హద్దులు దాటి ప్రవర్తించడం, పెద్దలు చెప్పిన వినకపోవడం, పోలీస్ హెచ్చరిక లను ఖాతరు చేయకపోవడం, తీరా మోసపోయాక భాద పడటం జరుగుతుంది. కొన్ని జాగ్రత్తలు తీసుకోక పోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం, గంటలు తరబడి ఫేస్ బుక్,వాట్సాప్ లలో గడపడటం వలనే విపత్కర పరిస్థితులను పలువురు భాదితులు ఎదుర్కొంటున్నారని పోలీసులు చెబుతున్నారు. ఇప్పటికైనా సోషల్ మీడియా ద్వారా ఎలాంటి మోసాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

**చిన్న లింక్ తో డబ్బులు లూటీ..**

సైబర్ కేటుగాళ్ళు ఎత్తని అవతారం అంటూ ఏదీ లేదు.అమాయక ప్రజలను బురిడీ కొట్టించి వారి నుండి భారీగా వారి అకౌంట్ల నుండి నగదు దోచేస్తున్నారు. వాట్సప్,మెసేజ్ ద్వారా ఆఫర్ల లింక్స్ పంపించడం అది క్లిక్ చేస్తే ఆ కౌంట్ ను హాక్ చేస్తూ వారి అకౌంట్లు నుండి డబ్బులు కొట్టేయడం వంటి సైబర్ మాయగాళ్ల అమాయకుల పై పంజా విసురుతూనే ఉన్నారు. ముందస్తుగా పోలీసులు అవగాహన కలిపిస్తున్న ఎక్కడో దగ్గర ఎలాంటి మోసాలకు బలి అవుతూనే ఉన్నారు.

**అప్రమత్తంగా ఉండాలి..**

సైబర్ మోసగాళ్ల నుంచి ప్రజల అప్రమత్తంగా ఉండాలని విశాఖ సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ హెచ్చరిస్తున్నారు. పోలీసుల హెచ్చరికలను ఖాతరు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవడం జరుగుతుందని పేర్కొంటున్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ అలాగే ఇతర లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఇప్పటికే ఇటువంటి కేసులను సైబర్ క్రైమ్ పోలీసులు చేదించడం జరుగుతుందని చెప్పారు. ఇటీవల కాలంలో ఈ తరహా కేసులు ఎక్కువ అయ్యాయని అన్నారు. ప్రజలను మోసం చేసే వారిని ఎవరిని కూడా వదిలే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. వారిపై కేసులను నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## మాఘ పౌర్ణమి జాతరకు పోటెత్తిన భక్తులు..



(మొదటి పేజీ నుంచి)
మంచినీటితోపాటు పీహెచ్సీ సిబ్బంది మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలు తో పాటు డ్రోన్ కెమెరాల ద్వారా పరిస్థితిని సమీక్షించారు. అనకాపల్లి నర్సీపట్నం ఆర్టీసీ డిపోలు రేవు పోలవరం తీరానికి ప్రత్యేక బస్సులు నడిపింది. ఇది ఇలా ఉండగా నక్కపల్లి మండలం లోని సముద్ర తీర ప్రాంతాల్లో మాఘ పౌర్ణమి సందర్భంగా పుణ్యస్నానాలను భక్తులు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. కుటుంబాలు కుటుంబాలుగా తరలివచ్చి పుణ్యస్నానాలు చేశారు. రాజయ్యపేట, బోయపాడు, డిఎల్ పురం, తదితర తీరాల్లో సందడి కనిపించింది. బోయపాడు, రాజయ్యపేట తీరాల్లో మత్స్యకార యువకులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సిఐకే. కుమార స్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీ బాబు సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వచ్చారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, రెవిన్యూ సిబ్బంది ,ఇంచార్జ్ ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు లతోపాటు ఆయా పంచాయతీ కార్యదర్శులు, సచివాల సిబ్బంది ఎప్పటికప్పుడు పరిస్థితులు సమీక్షిస్తూ సేవా కార్యక్రమాలు నిమగ్నమయ్యారు. తీర ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు.

## జర్రెల గిరిజన సంక్షేమ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ నుంచి)
షోకాజ్ నోటీసులు జారీ చేశారు.జిల్లా వ్యాప్తంగా విద్యా వ్యవస్థ మెరుగుకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ఉపాధ్యాయులు వార్డెన్లు సక్రమంగా విధులు నిర్వహించాలని హెచ్చరించారు.పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యా విధానం పై ఆరా తీశారు.పదవ తరగతి పరీక్షలు దగ్గర కావస్తుండడంతో ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటూ ఉత్తీర్ణత మెలకువలను విద్యార్థులు అలవర్చుకునేలా తయారు చేయాలని సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు రాత్రి సమయంలో అందుబాటులో లేకపోతే విద్యార్థులకు అకస్మాత్తుగా ఏదైనా ప్రమాదం సంభవిస్తే బాధ్యులు ఎవరంటూ ఉపాధ్యాయులను ప్రశ్నించారు. సక్రమంగా విధులు నిర్వహించాలని నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఉత్తీర్ణత లక్ష్యంగా విద్యార్థులకు విద్య బోధన అవసరమన్నారు.

**గ్రామాలలో సమస్యలను పరిష్కరిస్తాం**

గ్రామాలలో సమస్యల పరిష్కారానికి వంతెనల మంజూరుకు కృషి చేస్తామని కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. జర్రెల పర్యటించిన ఆయనకు స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలు పలు సమస్యలపై వివరించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ గ్రామాలలో సమస్యలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిత్యం రాకపోకలు సాగించే జర్రెల వంతెన శిథిలావస్థకు చేరడంతో గుర్తించిన కలెక్టర్ వంతెనను పరిశీలించారు. వంతెన మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.మండల అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వాణిశ్రీ కి గ్లోబల్ ఎడ్యుకేషన్ ప్రమోషన్ అవార్డు



విశాఖపట్నం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:
భారతదేశం అంతట టీచర్ అండ్ రీచ్మెంట్ వర్క్ షాపుల ద్వారా అవగాహన కల్పించినందుకు సిఐటిడి గ్లోబల్ ఎడ్యుకేషన్ ప్రమోషన్ అవార్డును ఎం. వాణి అందుకున్నారు. పిల్లలకు ఒత్తిడి లేకుండా సంపూర్ణ విద్య ను అందించే మెలకువలను ఆమె తెలిపారు. విద్యారంగంలో మార్పాలని అభిరుచితో దూర దృష్టి గల విద్యావేత్తగా గత రెండు శతాబ్దాలుగా తన నైపుణ్యంతో స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ లో పాఠ్యాంశాలు బోధన విధానాన్ని రూపొందించారు.

## రైతులకు ఆధార్ బదులు గుర్తింపు సంఖ్య కేటాయింపు

ఆనందపురం ఫిబ్రవరి 12, ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతి రైతుకు ఒక గుర్తింపు సంఖ్యను కేటాయించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు మండల వ్యవసాయాధికారి సంధ్యా రత్న ప్రభ తెలిపారు. ప్రతి రైతుకి ఒక ప్రత్యేక గుర్తింపు పత్రాన్ని అందజేసి అందులో ఉన్న గుర్తింపు సంఖ్య ఆధారంగా ఇక నుంచి రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ అమలు చేయటానికి నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈ మేరకు ప్రతి రైతు వారి యొక్క ఆధార్ కార్డు, భూమి 1బి రికార్డు, ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబర్ తో ఆయా రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని చెప్పారు. ఫిబ్రవరి 28 తర్వాత ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఉన్నవాళ్ళకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం అందించే పిఎం కిసాన్ నగదు బ్యాంక్ ఖాతాలలో జమ అవుతుందని వ్యవసాయాధికారి సంధ్యా రత్న ప్రభ చెప్పారు.



## మాధవస్వామి ఆలయంలో నాగవెల్లి ఉత్సవం



మాధవధార :ఫిబ్రవరి 12 ప్రభాతవార్త
మాధవధారలో గల శ్రీ లీలా మాధవస్వామి దేవాలయంలో బుధవారం నాగవెల్లి ఉత్సవం నిర్వహించారు.మాఘా పౌర్ణమి పురస్కరించుకొని ఆలయ ఆవరణలో ఆలయ అనువంశిక అర్చకులు సనపల. రవీంద్ర కుమార్,శ్రీనివాసన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఏడాది మాధవ స్వామి కళ్యాణం అనంతరం ఐదు రోజులు తరువాత ఈ ఉత్సవం చేయడం ఆనయితీగా వస్తుంది.ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి విశేష హారతులు అందజేశారు. అనంతరం ఆలయ ఆవరణంలో ప్రసాద వితరణ చేశారు.

## తారకరామా కళ్యాణ మండపం నిర్మాణ పనులను తక్షణమే పునఃప్రారంభించాలి



గాజువాక,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:
తారకరామా కళ్యాణ మండపం పనులను తక్షణమే పునఃప్రారంభించాలని తెలుగు శక్తి అధ్యక్షులు బివి రామ్ గ్రామ ప్రజలందరి తరపున డిమాండ్ చేశారు. బుధవారం జీవీఎంసీ 69వ వార్డ్ కాపు తుంగ్లాం గ్రామంలో ఉన్న కళ్యాణ మండప ప్రాంతాన్ని తెలుగు శక్తి అధ్యక్షులు బివి రామ్ గ్రామ ప్రజలతో కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 30 ఏళ్ల కిందట అప్పటి ఎంపీ స్వర్గీయ ఎం వి వి ఎస్ మూర్తి ఎంపీ నిధులతో నిర్మించిన ఈ కళ్యాణ మండపానికి తారకరామా కళ్యాణ మండపంగా నామకరణ చేసి ఇక్కడ గ్రామ ప్రజలకు అందుబాటులో తెచ్చారు. ఐతే ఇప్పుడు ఈ కళ్యాణ మండపం శిథిలావస్థకు చేరుకోవడంతో ఇక్కడ గ్రామ ప్రజలఅందరూ కలిసి స్థానిక కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి దగ్గరికి వెళ్లి కళ్యాణ మండపాన్ని కూడా పునః నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేయడంతో ఆయన తక్షణమే స్పందించి స్థానిక అధికారులతో మాట్లాడి జీవీఎంసీ నిధుల నుండి సుమారు 49 లక్షల 95 వేల రూపాయల నిధులను విడుదల చేయడం జరిగిందని, దీనికి ఎస్ ఎన్ ఎంటర్ప్రైజెస్ వారిచే మార్చి 12వ తేదీ నుండి ఈ కళ్యాణ మండపం పునః నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిద్ధపడుతున్న సమయంలో కొత్తగా వచ్చిన జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ (సీఈ) ప్రసాద్ రాజు కళ్యాణమండపం నిర్మాణ పనులను ఎటువంటి కారణాలు చూపకుండా ఎక్కడ పనులను అక్కడే ఆఫ్ చేయడం ఎంతవరకు సమంజసమో అర్థం కావడం లేదన్నారు. దీనిపై రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు స్థానిక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు తక్షణమే స్పందించి ఈ కళ్యాణ మండపం పనులను నిర్మాణం చేసే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజల అందరి తరపున విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించకపోతే ఈ సమస్యను ఇక్కడితో వదిలేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళైనా తమ సమస్యను పరిష్కరించుకుంటామని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న పల్లా శ్రీనివాసరావు తన సొంత నియోజకవర్గం లోనే ప్రజలు ఇటువంటి సమస్యలను ఎదుర్కొంటూ ఉంటే స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాకి శ్రీదేవి, ఎక్స్ కౌన్సిలర్, కొల్లి అప్పల రెడ్డి, గ్రామ అభివృద్ధి సంఘం అధ్యక్షులు కోన తాతారావు, సలాది అచ్చిబాబు, నావన సింహాచలం, పెట్లి అర్జున్, బలంకి అప్పారావు, డాక్టర్ శ్రీనివాస్, మజ్జి రాజు, ఎం.ఎల్.పి.రాజు, అధిక సంఖ్యలో మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జేఈఈ మెయిన్స్ టాపర్ దుర్గతేజ

జగదాంబ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త
జేఈఈ మెయిన్స్ టాపర్ దుర్గతేజ కు సంస్థ యాజమాన్యం అభినందనలు తెలిపారు . సిబిఎం కాంపౌండ్ విశాఖపట్నం. విడుదలైన జేఈఈ మెయిన్స్ సెషన్ వన్ రిజల్ట్స్ లో భాగంగా నగరంలోని సిబిఎం కాంపౌండ్ విశాఖపట్నం చెందిన దుర్గతేజ తన సత్తా చాటాడు. తనకి ఫిజిక్స్ లో 99.42, కెమిస్ట్రీలో 96.19, మ్యాథ్స్ లో 99.22 మార్కులు సాధించాడు. జేఈఈ మెయిన్స్ సెషన్ వన్ లో 99.27 పర్సంటైల్ సాధించి టాపర్స్ లో ఒకనిగా నిలిచాడు. ఈ సందర్భంగా కాలేజీ యాజమాన్యం, కుటుంబ సభ్యులు చాలా సంతోషించి దుర్గతేజ కి అభినందనలు తెలిపారు.

## గందవరం గ్రామ భూముల రీసర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాదు.





పద్మనాభం,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:
మండలంలో గందవరం గ్రామంలో మండల రెవిన్యూ అధికారులు చేపడుతున్న భూముల రీసర్వే కార్యక్రమంను బుధవారం జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాదు పరిశీలించారు.ఈ సందర్భంగా భూములకి సంబందించి రెవిన్యూ రికార్డులలో ఉన్న సర్వే నెంబరులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను ఎటువంటి ఇబ్బందులకు గురిచేయకుండా భూముల రీసర్వేను పూర్తి చేయాలని ఆయన రెవిన్యూ అధికారులను, సర్వే సిబ్బందిని ఆదేశించారు. అలాగే భూముల రీసర్వేకు రైతులు కూడా సహకరించాలని ఆయన సూచించారు.గ్రామంలో శెంటు భూమిని వదలకుండా సర్వే చేయాలని అన్నారు. అనంతరం అనంతవరం గ్రామంలో ఈపంట నమోదు, గ్రామాలలో అమలులో ఉన్న పలు సర్వేలను, అభివృద్ధి పనులలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు ఆనందరావు, ఎండిఒ విజయకుమార్, ఎ.ఒ.సింహాచలం,ఎంపిటీసీ రమణరాజు, రైతులు జుత్తాడ గణేష, స్వామినాయుడు, గోవింద పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ లలితా పీఠ 76వ బ్రహ్మోత్సవాలు



విశాఖపట్నం ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:
శ్రీ సిద్దేశ్వరానంద భారతీయ మహాస్వామి వారి ఆశీస్సులతో శ్రీ లలితా పేట 76వ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నాగ పౌర్ణమి సందర్భంగా లలిత దీక్ష విరమణ గురుపూజ తోపాటు గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేసిన కర్ర సాము, కత్తి సాము పలువురిని ఆకర్షించాయి.

## వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ గా కన్నబాబు

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాత వార్త :
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ గా మాజీమంత్రి కురసాల కన్నబాబు ను నియమిస్తూ ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ నుంచి విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఈ పదవులు నిర్వహించిన విషయం తెలిసిందే. తాజాగా విజయసాయిరెడ్డి ఈ పదవికి, పార్టీ కి రాజీనామా చేయడంతో కీలకమైన ఉత్తరాంధ్ర సారధ్య బాధ్యతను ఎవరికి అప్పగించాలని అధిష్టానం మల్లగుల్లాలు పడింది. పేర్ని నాని కి ఈ బాధ్యతలు అప్పగించాలని పార్టీ అధినేత జగన్ భావించారు. దీనిపై పార్టీ లో, ఉత్తరాంధ్ర లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఉత్తరాంధ్ర జిల్లాలపై అవగాహన కలిగిన, పార్టీ నాయకులకు అమోదయోగ్యం అయిన వ్యక్తి ని నియమించాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర జిల్లాలతో, నాయకులతో మంచి పరిచయాలు ఉన్న మాజీమంత్రి కురసాల కన్నబాబు పేరు తెరపైకి రావడం, ఉత్తరాంధ్ర నాయకులు ఇందుకు సుముఖత వ్యక్తం చేయడంతో అధిష్టానం కన్నబాబు పేరును ప్రకటించింది. కన్నబాబు విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి గా పని చేసారు. మాజీ మంత్రులు గుడివాడ అమర్, బొత్స సత్యనారాయణ తో మంచి సత్సంబంధాలు ఉన్నాయి. అలాగే ఉత్తరాంధ్ర జిల్లాల సమస్యలపై మంచి అవగాహన కన్నబాబు కు ఉంది. కాగా కాకినాడ జిల్లా అధ్యక్షునిగా మాజీమంత్రి దాడి శెట్టి రాజాను నియమిస్తూ వైసీపీ కేంద్ర కమిటీ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

13-2pg10exB.qxd:13-2pg10exB.qxd 1/1/02 5:52 AM Page 1





## మిస్టర్ ఆంధ్ర సంతోష్‌కు సన్మానం

అనకాపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

శ్రీకాకుళంలో ఈనెల 9న జరిగిన" 30వ మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్- 2025" పోటీలలో 70 కేజీల విభాగంలో అనకా పల్లికి చెందిన పి.సంతోష్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అనకాపల్లి అవినాష్ పవర్ జిమ్‌లో సంతోష్‌ని ఘనంగా సత్కరించారు. అవినాష్ పవర్ జిమ్ చైర్మన్, న్యాయవాది ఐ.ఆర్.గంగాధర్ మాట్లాడుతూ యువత శారీరక దారుఢ్యంపై అవగాహన పెంచుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. సంతోష్ అనతి కాలంలోనే మిస్టర్ ఆంధ్ర పోటీలలో పాల్గొని మొదటి స్థానాన్ని కైవసం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంతోష్ ని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది శారీర దారుఢ్య పోటీల్లో పాల్గొని అనకాపల్లికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. జిమ్ మేనేజర్ గొర్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ అవినాష్ పవర్ జిమ్ నుండి ఇప్పటికే అనేక మంది రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి నిత్యం శారీరక శ్రమ సాధన ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ న్యాయవాది అవినాష్ ఇళ్ళ, బుద్ధ గణేష్, పినపాత్రుల సంతోష్, దొడ్డి వెంకటరావు, అయినాల కృష్ణ, డి. హేమంత్, లాలం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ పంపిణి..

### ఘనంగా మాఘ పౌర్ణమి.. భక్తుల పుణ్యస్నానాలతో పులకించిన రేవుపోలవరం తీరం..! మునలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ

నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మాఘ పౌర్ణమి సందర్భంగా రేవుపోలవరం సముద్రంలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులకు ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి చేసారు. డిఎస్పీ శ్రీనివాస్ మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మజ్జిగ పంపిణి చేపట్టారు. ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బంగారు చిట్టి మాట్లాడుతూ రేవుపోలవరం తీరంలో పుణ్యస్థానాలు ఆచరించిన పదివేల మందికి మజ్జిగ పంపిణి చేసా మని, భక్తులు నుండి అనుహ్య స్పందన వచ్చిందని అని అన్నారు. బంగారు చిట్టిని పలువురు అభినం దించారు. కార్యక్రమంలో చేపల రాజేరావు, ఎరిపల్లి ముసిలి, వాసు, దూడ నూకరాజు, నగేష్, చోడిపల్లి శంకర్,గరికిన అప్పలరాజు,రమణ, గోవిందు, బంగారి, శ్రీను, గోపి, సుషాంత్ రోహిత్ పాల్గొన్నారు.

## రేవుపోలవరం తీరంలో పుణ్యస్నానం ఆచరించిన హెూం మంత్రి వంగలపూడి అనిత.!





నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఎస్. రాయవరం మండలం రేవుపోలవరం సముద్ర తీరంలో మాఘ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పుణ్యస్నానం ఆచరించారు. అనంతరం తీరం వద్ద ఉన్న లక్ష్మి మాధవ స్వామిని దర్శించు కున్నారు. పుణ్యస్నానం ఆచరించడానికి వచ్చిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితకు రేవు పోలవరం గ్రామానికి చెందిన ఆలయ కమిటీతో పాటు టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడికి వచ్చిన ఆమె తీరంలో ఉన్న భక్తులను ఆప్యాయతగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత భక్తులందరి కి మాఘపౌర్ణమి తీర్థ మహెూత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ప్రతీ సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో వేలాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ వివి రమణ తాసిల్దార్ ఎండిఓ మండల స్థాయి అధికా రులు సచివాలయ సిబ్బంది ఘనంగా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ సమస్య రాకుండా డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిఐలు లద్దు రామకృష్ణ, అప్పన్న, కె .కుమార్ స్వామి ల సారధ్యంలో ఎస్సైలు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గ్రామ పెద్దలు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను ఘనంగా సత్కరించి ఆశీర్వచనం ఇచ్చిన అనంతరం స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. గత ఐదు సంవత్సరాలగా రేవుపోలవరంలో మఘాపౌర్ణమి ఏర్పాట్లు గాలికి వదిలేశారు అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్ళు రథం పర్యవేక్షించారు. అనుకోని పరిస్థితుల్లో ఏదైనా జరిగితే భక్తులను రక్షించేందుకు రెండు బోట్లను కూడా సిద్ధంగానే ఉంచాం అని హెూంమంత్రికి తెలిపారు. ఇదిలా ఉండగా ఎటువంటి అవాంఛినమైన సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఒక డిఎస్పీ, నలుగురు సిఐలు,పది మంది ఎస్సైలు, 220 మంది కానిస్టేబుల్‌తో బందోబస్తు ఏర్పాట్లుపై భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు

నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త





నక్కపల్లి జాతీయ రహదారిని అనుకుని చేనేత కాలనీ వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సుబ్రమణ్య, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయాల ప్రారంభ వేడుకల్లో భాగంగా కలశాలు, ప్రతిష్ట విగ్రహాలతో ఉపమాక నుంచి నక్కపల్లిలో చేనేత కాలనీ వరకు భక్తిశ్రద్ధలతో బుధవారం సాయంత్రం శోభాయాత్ర భారీగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ మహిళలు ముందు భాగంలో ఉండి కలశాలు ఊరేగింపు నిర్వహించారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో శనివారం పూజా కార్యక్రమాల అనంతరం విగ్రహాలను ప్రతిష్ట చేయనున్నారు. అనంతరం వచ్చిన వేలాది మంది భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గురువారం జాతీయ రహదారిని అనుకుని నిర్మించిన విఘ్నేశ్వర ఆలయ ప్రథమ వార్షికోత్సవం జరగనున్నది.

## కేశవ స్వామి వారికి ఘనంగా వసంతోత్సవ కార్యక్రమం

చోడవరం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



చోడవరంలో పురాతన శ్రీ కేశవ స్వామి దేవాలయంలో జరుగుతున్న 752 వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు చక్ర స్నానం, పూర్ణాహుతి, వసంతోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అలాగే పారాయణం కార్యక్ర మం కూడా చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో ఈ నెల ఏడో తేదీ నుంచి ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఈనెల 13వ తేదీతో ముగిస్తాయి. ఆలయ ప్రధాన అర్చకుడు సుదర్శన సీతారామ చార్యులు ఆధ్వర్యంలో ప్రతిరోజు కూడా ప్రత్యేక కార్యక్రమాలు పూజల అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఎండోమెంట్ కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ, అల్లు తాతమ నాయుడు, ఉపాధ్యాయుల శ్రీనివాస్ అనేక మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ ఆలయానికి అనువంశిక ధర్మకర్తగా పూసపాటి అశోక్ గజపతిరాజు వ్యవహరిస్తున్నారు.



## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎండిఓ దెందుకూరి

నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## తూనికల్లో మోసాలను గుర్తించిన జిల్లా ఇన్ చార్జి అధికారిణి అనురాధ

గొలుగొండ ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



కిరాణా షాపుల్లో తూనికల్లో జరుగుతున్న మోసాలను గుర్తించామని తూనికలు కొలతలు శాఖ జిల్లా ఇన్ చార్జి అధికారిని అనురాధ తెలిపారు. మండలంలో అకస్మాత్తుగా పర్యటించి పలు కిరాణా షాపులను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో చీడిగుమ్మల, జోగంపేట జంక్షన్, గొలుగొండ లో నాలుగు షాపులపై కేసులు నమోదు చేశామని తెలిపారు. తూనికలకు ఉపయోగించే కాటాల్లో వ్యత్యాసాలు గుర్తించామని అన్నారు. భారీ స్థాయిలో తేడాలు ఉన్నాయని వాటిపై నాలుగు కేసులు నమోదు చేసామన్నారు. వినియోగదారులను మోసగిస్తే కఠిన చర్యలు తప్పవని తూనికలు కొలతలు విషయంలో పూర్తిస్థాయి పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. జోగుంపేట కోడలి లో ఉన్న కిరాణా షాపులో మోసాలు అధికంగా ఒక గుర్తించామని గతంలో తనిఖీలు చేసినప్పుడు షాపులు మూసేసి పరారీ అయ్యారని,ఈరోజు జరిగిన తనిఖీల్లో ప్యాకింగ్‌లో వస్తున్న వస్తువులు కూడా కొలతల్లో తేడాలను గుర్తించామన్నారు. మరిన్ని దాడులు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈమె వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ రికార్డులు పరిశీలన.!





నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట సచివాలయాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు బుధవారం పరిశీలించారు. పంచాయతీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సచివాలయ సేవలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయి అనేది అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉన్న క్షమించేది లేదని హెచ్చరించారు. ముందుగా గ్రామంలో జరిగిన శానిటేషన్ పనులను ఆయన దగ్గరుండి పరిశీలించారు. గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులు విషయమై గ్రామానికి చెందిన యువకులు పిక్కి గంగరాజు, కోదండరావ్, సత్తయ్య రాము ఎండిఓ దృష్టికి తీసుకెళ్లారు.

## బోయపాడు తీరంలో పుణ్యస్నానాలు..!



నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మాఘ పౌర్ణమి సందర్భంగా మండలంలోని రాజయ్యపేట శివారు బోయపాడు సముద్ర తీరంలో పుణ్యస్నాల ఆచరించే భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయమైన పరిస్థితి ఎదురు కాకుండా సీఐకే. కుమార స్వామితో పాటు గ్రామ మాజీ ఉప సర్పంచ్ సిరిపిల్లి అప్పలరాజు, పలువురు మత్స్యకార యువకులు భక్తులకు పలు సేవా కార్యక్రమాలు అందించారు. ఎటువంటి పరిస్థితులు ఎదురు కాకుండా సముద్రంలో బోట్లు ఏర్పాటు చేశారు. ముందస్తుగా జాగ్రత్తలు తీసుకున్న మత్స్యకార యువకులను పోలీసులు, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, పలువురు అధికారులు అభినందించారు.

## ఘనంగా టిడిపి పార్టీ కార్యాలయం ప్రారంభం..





నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

నక్కపల్లి పట్టణంలోని మండల కేంద్రానికి సంబంధించిన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిం చిన టిడిపి పార్టీ కార్యాలయాన్ని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వం లో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా వేదమంత్రాలు నడుమ ప్రారంభించారు. ముందుగా పార్టీ జెండాని కార్యాలయావరణంలో ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం కొప్పిశెట్టి వెంకటేష్ దంపతులు హేమ కుటుంబ సభ్యులు కలిసి ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## చిల్లపల్లిని సత్కరించిన బోడపాటి

నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుని మంగళగిరిలో పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ముందుగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను శివ దత్త కలిసి పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాస్థాయిలో కమిటీని వెయ్యాలని మంత్రిని కోరారు.

## జిల్లా ఆసుపత్రి పనులు వేగంగా పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



జిల్లా ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ యూనిట్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధ వారం సాయంత్రం జిల్లా ఆసుపత్రి ని ఆమె తనిఖీ చేశారు. క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులను పరిశీలించి, జరుగుతున్న నిర్మాణ పనులు వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావాలన్నారు.అనంతరం జిల్లా ఆసుపత్రిలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. పనులు పురోగతి పై అధికారులకు సూచనలు, అదేశాలు జారీ చేశారు. నిధులకు ఇబ్బంది లేదని, వెంటనే పనులు మొదలుపెట్టి పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లకు తెలిపారు. ఆసుపత్రి సమావేశ మందిరంలో డాక్టర్స్, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో గల సదుపాయాలు, మెరుగైన సేవలు అందించుటకు కావలసిన సదుపాయాలు గూర్చి, బ్లాక్ లలో ఇబ్బందులు గురించి బ్లాక్ వారిగా డాక్టర్స్ ను అడిగి తెలుసు కున్నారు. సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించాలని తెలిపారు. కేసులను యితర ఆసుపత్రి లకు రిఫర్ చేయకూడదన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పి. రవికుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్. శ్రీనివాసరావు, డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం వద్ద గిరిప్రదక్షిణ కార్యక్రమం



నర్సీపట్నం,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలో బలిఘట్టంలో గల శ్రీబ్రహ్మ లింగేశ్వరస్వామి ఆలయం వద్ద బుధవారం మాఘపౌర్ణమి సందర్భంగా గిరి ప్రదర్శణ కార్యక్రమం నిర్వహించారు. ముం దుగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గిరి ప్రదర్శన చేపట్టారు.

## గూడుపమ్మ ఆలయంలో మంత్రి అనిత ప్రత్యేక పూజలు



నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మండలంలోని రేబాక గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్మించిన గుడుపమ్మ ఆలయాన్ని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత బుధ వారం సాయంత్రం దర్శించు కున్నారు. ముందుగా మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు స్వాగతం పలికారు. అనంతరం గోత్రనామాల తో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశీర్వచనం ఇచ్చి అమ్మవారి చిత్రపటం అందజేశారు. ఆమెతోపాటు పలువురు టిడిపి నాయకులు దర్శించుకున్నారు.

## వినోద్ రాజును పరామర్శించిన హెూం మంత్రి వంగలపూడి అనిత



నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

యస్. రాయవరం మండలం తెలుగుదేశం పార్టీ సినీయర్ నాయకులు, మాజీ ఎం.పి.పి యేజర్ల వినోద్ రాజును పెదగుమ్ములూరులో తన నివాసం వద్ద రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు.వినోద్ రాజు యోగక్షేమాలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. వినోద్ రాజు ఆరోగ్యం బాగులేక ఇటీవలే విశాఖ పట్నంలో ఓ ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స పొందారు.హెూం మంత్రి వెంట టిడిపి అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, యస్. రాయవరం మండలం టిడిపి అధ్యక్షులు అబద్ధం,నక్కపల్లి మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, తెలుగు యువత నాయకులు రామకృష్ణ ఉన్నారు.

## బాక్సింగ్‌లో పతకాలు సాధించిన నర్సీపట్నం క్రీడాకారులు



నర్సీపట్నం,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో విశాఖలో ఈ నెల 11, 12 తేదీల్లో రైల్వే స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి మహిళా బాక్సింగ్ చాంపియన్ షిప్ టోర్నమెంట్లో నర్సీపట్నం బాక్సింగ్ అకాడమీకి చెందిన క్రీడాకారులు ఏడు పతకాలు సాధించారు. బొగ్గు మౌనిక (75 కేజీల) విభాగంలో బంగారు పతకం, వడ్డాది నలిని(80 కేజీలు) విభాగంలో బంగారు పతకం సాధించారు. ఎల్. సమంత (60 కేజీలు) విభాగంలో సిల్వర్ పతకం, సీహెచ్.రోహిణి(80 కేజీలు), కే. కృష్ణవేణ్(70) కే. తేజస్విని (80 కేజీలు) ల విభాగంలో కాంస్య పతకాలు సాధించారు. అదే విధంగా కాంస్య పతకంతో పాటు బెస్ట్ టూసర్ అవార్డును వై. తేజస్విని (78కేజీల) దక్కించుకున్నారు. వీరికి ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు, అనకాపల్లి జిల్లా సెక్రటరీ శ్రీనివాస్, రైల్వే సెక్రటరీ రెడ్డి శ్రీనివాస్, ఏపీ బాక్సింగ్ సెక్రటర్ లక్ష్మణ్ దేవ్ లు మెడల్స్ను అందించారు. శాప్ కోచ్ అబ్బు శిక్షణ పర్యవేక్షణలో వీరు మెడల్స్ సాధించారు. జిల్లా టీమ్ కోచ్ గా రెహమన్ ఖేల్ ఇండియా కూడా పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో చార్లెస్ డార్విన్ జన్మదిన వేడుకలు




చోడవరం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జువాలజీ విభాగం అధ్యాపకులు ఆధ్వర్యంలో బుధవారం చార్లెస్ డార్విన్ జన్మదిన వేడుకలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐవీ వి సత్యవతి, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ నారాయణమూర్తి ప్రారంభించారు. అనంతరం జంతు శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ రత్న భారతి, ఐవివి సత్యవతి జీవశాస్త్రం, జీవపరిణామ సిద్ధాంతం మొదలగు జీవశాస్త్ర అంశాలలో చార్లెస్ డార్విన్ జరిపిన విస్తృత పరిశోధనలు గూర్చి విద్యార్థులకు వివరించారు. వృక్ష శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ జీవశాస్త్రం ,మానవ జీవ పరిణామం డార్విన్ చేసిన పరిశోధనలు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన క్విజ్ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు అధ్యాపకులు బహుమతులు అందజేశారు.

## పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు మిలీషియా కమాండర్

చింతూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త




సిపిఐ (మావోయిస్టు) పార్టీ మిలిషియా కమాండర్ కూరం సంతు బుధవారం చింతూరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా ఓఎస్‌డి జగదీష్ అడహల్లి,మాట్లాడుతూ చత్తీస్గడ్ లోని సుకుమార్ జిల్లా కొంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మైత్రా పంచాయితీలోని దుర్మ గ్రామానికి చెందిన సంతు గత ఐదు సంవత్సరాలుగా మావోయిస్టు మిలీ షియా సభ్యుడుగా పనిచేస్తున్నాడని, ఇటీవలే అతని మిలీషియా కమాండర్‌గా బాధ్యతలు అప్పగించారని వారు వివరించారు, 2023లో వెలి పోచ్చా గ్రామంలో రెండు టాటా ఎక్సుకైన్లు దగ్గం చేసిన ఘటనలో ఇతను పాల్గొన్నాడని, అదే సమయంలో పోలీసులు వస్తే ఐ. ఈ. డి.లను అమర్చి హతమార్చాలని వ్యూహరచన చేశారని, అందులో పాల్గొన్నాడని, ధర్మవరం సిఆర్పి ఎఫ్ క్యాంపు దాడి చేసిన ఘటనలో మావోయిస్టులకు సహకరించినట్లు పోలీసులు తెలిపారు. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసిగిపోయి, పోలీసుల గస్తీ పెరగడంతో తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని, స్వేచ్ఛగా తిరగలేక ప్రాణభయంతో బిక్కుబిక్కుమనాల్సి వస్తుందని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలవడం కోసం లొంగిపోయినట్లు పోలీసులు ప్రకటించారు. పోలీసుల నుంచి అతనికి పూర్తిస్థాయిలో సహకారం ఉంటుందని ప్రభుత్వపరంగా రావాల్సిన అన్ని రాయితీలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పంకజ్ కుమార్ మీనా, చింతూరు సిఐ దుర్గాప్రసాద్ సిఆర్పి ఎఫ్ కమాండర్ దివాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జమాల్ ఖాన్ జన్మ దినోత్సవ సందర్భంగా 60 మంది రోగులకు పాలు, పండ్లు పంపిణీ

చింతూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసిటి ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ జన్మ దినోత్సవ సందర్భంగా బుధవారం చింతూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 60 మంది రోగులకు పాలు,పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు రోగులకు అందుబాటులో ఉండాలని, ప్రధానంగా గర్భిణీ స్త్రీలు పలు జాగ్రత్తలు తీసుకుంటూ మంచి పౌష్టికాహారం ప్రతిరోజు ఆహారంలో ఉండేలా చూసుకోవాలని ఆస్పత్రి సిబ్బంది వైద్యులు మందులు సరిపడా ఉండేందుకుగాను ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది ప్రవర్తన రోగులకు అందుతున్న సేవలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఒక మంచి సాధనం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన తెలియజేశారు.ప్రభుత్వ వైద్యులు టి.జ్యోష్టప్రియ భవాని. ఈఎన్టీ స్పెషలిస్ట్, ఎముకల కళ్ళ శస్త్ర చికిత్స నిపుణులు వై.కృష్ణ కౌశిక్ రెడ్డి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ఎల్ శ్రీహర్ష, ఎం సాయి కిషోర్ జనరల్ మెడిసిన్ నిపుణులు, ఎస్ శశికళ స్త్రీల వైద్య నిపుణులు, వై. రమణ రావు, స్త్రీల వైద్య నిపుణు, కే భరద్వాజ్, సాధారణ వైద్య నిపుణులు ఎంబిబిఎస్, ట్రస్ట్ సభ్యులు ఎస్కే రసూల్, ఎస్ కే రియాజ్, రాచూరు చంద్రశేఖర్, అజీజ్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ బోల్తా- డ్రైవర్ మృతి

### శోకసంద్రంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు

కొయ్యూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ఇసుకలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన మండలంలో నడింపాలెం వంతెన వద్ద చోటు చేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బట్టపనుకులు పంచాయతీ గన్నవరపాలెం గ్రామానికి చెందిన డ్రైవర్ చెదల పెద్దబ్బాయి(40) నడింపాలెం వంతెన వద్దగల కాలువలో నుంచి ఇసుక లోడుతో వస్తుండగా ట్రాక్టర్ వెనకకు బోల్తాపడి ఇంజన్కు ట్రక్కు మధ్యలో ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య రాజేశ్వరి, కుమార్తె లోవకుమారి, కుమారుడు దుర్గాప్రసాద్ ఉన్నారు. భార్య రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సంఘటనతో గన్నవర్ల పాలెంలో విషాదఛాయలు అలముకోగా, మృతుని కుటుంబీకులు శోకసంద్రంలో నిండిపోయారు.

## గంజాయి నిర్మూలనకు సహకరిస్తున్న గిరిజనులకు అభినందించిన జిల్లా ఎస్పీ

### పోలీసు శాఖ ఆధ్వర్యంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం వినియోగించుకోండి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



గంజాయి నిర్మూలన లక్ష్యంగా పోలీ... శాఖ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తు... యని గ్రామాలలో గంజాయి సాగుకు... గిరిజనులు దూరంగా ఉండడం అ... నందించాల్సిన అంశమని అల్లూ... సీతారామరాజు జిల్లా ఎస్పీ అమి... బర్దర్ అన్నారు. బుధవారం జికెవీ... మండలం జర్రెల పంచాయితీల... ఆయన ఆకస్మికంగా సందర్శించారు... ఈ సందర్భంగా మీడి యాతో మాట్ల... డుతూ గంజాయి నివారణ లక్ష్యంగా... పోలీసు శాఖ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయని నిర్మూలనకు సహకరిస్తున్న గిరిజనులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.గంజాయి సాగుకు దూరంగా ఉండడం అభినందించాల్సిన అంశమని కొనియాడారు.గతంలో గంజాయి సాగుకు రవాణాకు పాల్పడి వేలాది మంది గిరిజనులు కారాగారాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని పోలీసు శాఖ గిరిజనుల సమన్వయంతో అవగాహనతో నేడు తగ్గుముఖం పట్టడం సంతోషమన్నారు.గిరిజన యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఇప్పటికే వేలాదిమంది గిరిజన యువతకు మైదాన ప్రాంతాలకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు.జాతీయ స్థాయి సంస్థలలో వేలాది మంది గిరిజన యువతి యువకులు పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మేళాలలో ఎంపికై ఉద్యోగాలు చేసుకుంటున్నారని గుర్తు చేశారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనేక ప్రాంతాలలో సమస్యలు గుర్తించి పరిష్కరిస్తున్నామన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై అవగాహన కలిగి గిరిజనులు ముందుకు రావడం భవిష్యత్తు అభివృద్ధికి పునాది అన్నారు. పోలీసు శాఖతో మరింత సమన్వయంతో ముందుకు సాగితే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని గిరిజనుల సమస్యలను ఎప్పటికప్పుడు కలెక్టర్కు వివరించడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ ఉపాధి అవకాశాలను వినియోగించుకుంటూ యువతి యువకులు అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు.చింతపల్లి ఏఎస్పి నవజ్యోతి మిశ్రా, జికేవీధి సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి, చింతపల్లి సబ్ఇన్స్పెక్టర్ పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## 14న పాడేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పాడేరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త

ఈ నెల 14వ తేదీ శుక్రవారం ఉద యం 11 గంటలకు పాడేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపీ సొనారి రత్నకుమారి అధ్యక్షతన మం డల ప్రజా పరిషత్ కార్యాలయ సమా వేశ మందిరంలో జరగ నుందని పాడే రు ఎంపీడీఓ ఎస్.డేవిడ్ రాజు బుధ వారం పేర్కొన్నారు. కావున మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి మండల పరిధిలో గల జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, మండ లంలో ఉన్న సర్పంచ్‌లు అన్నీ శాఖల అధికారులు హాజరు కావాలని ఎంపిడిఓ డేవిడ్ రాజు కోరారు.

## ఉపాధిపనులను తనిఖీ చేసిన ఏపీడి సీతయ్య

కొయ్యూరు, ఫిబ్రవరి12 ప్రభాతవార్త

బుధవారం మండలంలోని పలు పంచాయతీలలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను చింతపల్లి ఏపీడి లాలం సీతయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కొండ గోకిరి పంచాయతీలో ల్యాండ్ లెవెలింగ్, సోక్ ఫిట్స్ పనులను పరిశీలించి, నడింపాలెం పంచాయతీలోని నల్లగొండలో మినీ గోకులంను సందర్శిం చారు. అలాగే శరభన్నపాలెం పంచాయ తీలో స్వయంగా ఉపాధి పనులు వద్దకు వెళ్లి పనివారీగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఇజిఎస్ కొయ్యూరు ఏపీవో అప్పలరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, రైతులు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.




## అంగన్వాడీలలో మెనూ పక్కాగా అమలు చేయండి ..

పాడేరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



పోషకాహార లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పోషకాహారం అందించాలని ఐటిడి ఏ ఇన్చార్జి పి.ఓ, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ ఆదేశించారు. బుధవారం ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో 11 మండలాల సిడిపి ఓలతో అంగన్వాడి సేవలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలలో మెనూ సక్రమంగా అమలు చేయాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యావసర సరుకులకు సకాలంలో ఇండెంటు పెట్టాలన్నారు. టేక్ హెూం రేషన్ గర్భవతులు బాలింతలు సక్రమంగా వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అంగన్వాడీలకు సరఫరా చేస్తున్న పాలు, గుడ్లు నాణ్యతలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. ఏ పంచాయతీలలో పోషకాహర లోపం ఉన్న పిల్లలు ఎక్కువగా ఉన్నారని అడిగి తెలుసు కున్నారు. చిన్నారుల హాజరు, డేటా ఎంట్రీ సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదలను పర్యవేక్షించాలని అన్నారు. కిషోర వికాసం, సఖీ గ్రూపుల ఏర్పాటుపై ఆరా తీసారు. బాల్య వివాహాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట పోలీస్ సహకారం తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పి.డి. ఎన్. సూర్యలక్ష్మి, 11 మండలాల సిడిపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## మన్యం బంద్ సహకరించిన అన్నివర్గాల ప్రజలకు కృతజ్ఞతలు

### పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

పాడేరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



వైసిపి, ఆదివాసీ అఖిల పక్ష ప్రజా సంఘాలు ఇచ్చిన మన్యం బంద్ విజయవంతం చేసి సహకరించిన ప్రజలకు, వ్యాపారులకు, ప్రజా సంఘాలకు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. వైస్సార్సీపీ అఖిల పక్షం చేపట్టిన బంద్‌తో ప్రభుత్వం దిగివచ్చి 1/70 చట్టం సవరణ జరగదని సీఎం ప్రకటన చేశారన్నారు. ప్రజాసమస్యలు కోసమే పోరాటం చేస్తా మన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి ఏజెన్సీ ప్రాంత చట్టాలపైన అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతానని పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు స్పష్టం చేశారు.

## జిసిసి డిపోను, ఎఫ్ పి షాపులను తనిఖీ చేసిన జేసీ

పాడేరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



పాడేరు మండలంలోని జిసిసి డిఆర్ డిపోను, కిండంగి ఎఫ్ పి షాపును ఐటీడీఏ ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిత్యవసర సరుకులు నిల్వలను, బియ్యం నిల్వలను పరిశీలించారు. ఆయిల్ ఇతర నిత్యవసర వస్తువుల ఎక్స్పైరీ తేదీలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి గోడౌన్ ఇంచార్జ్ సంతకాలు లేనందున అసంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం కిండంగి చౌక ధరల దుకాణం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. సకాలంలో రేషన్ అందుతుంది, లేనిది ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎండియు ద్వారా ఎం డి యు ద్వారా సరఫరా చేస్తన్న నిత్యవసర వస్తువులను పరిశీలించారు. కందిపప్పు సరఫరా తక్కువగా ఉండటంపై ప్రశ్నించారు. రాజ్మా సరఫరా ఎక్కువగా ఉన్నప్పుడు, కందిపప్పు తక్కువ అమ్మకాలు జరుగుతున్నందున సరఫరా తగ్గించినట్లు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ బి.గణేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ బి .గణేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నల్లన్న, స్థానిక విఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలి...

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



సచివాలయ ఉద్యోగులు గ్రామాలకు వెళ్ళినప్పుడు సచివాలయ మూమెంట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలియజేస్తున్నారు. బుధవారం కింద్ర సచివాలయాన్ని ఆకస్మికంగా ఎంపిడిఓ తనిఖీ చేశారు. కొంతమంది సచివాలయ ఉద్యోగులు మూమెంట్ రిజిస్టర్ లో నమోదు చేయకుండా గ్రామాలకు వెళ్లినట్లు గుర్తించి మరలా ఇలా జరుగకుండా చూడాలని పంచాయితీ కార్యదర్శికి సూచించారు. అనంతరం సర్పంచ్ తో కలిసి చెత్తసంపద కేంద్రాలను పరిశీలించారు. ఎంపిడిఓ తగు సూచనలను ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ బూసరి సత్యనారాయణ, ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు, కార్యదర్శి గోవింద్ పాల్గొన్నారు.

## 28 తేదీ లోపు భూమి గల రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.. పి. చక్రధర్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



సొంత భూమి గల ప్రతీ రైతు వివరాలతో రిజిస్ట్రేషన్‌ను ఈనెల 28 తేదీ లోపు తప్పనిసరిగా చేసుకోవడం వల్ల వచ్చే ఉపయోగాలను వివరించాలని వీఆర్వోలు, సచివాలయ అగ్రికల్చర్, హార్టీ కల్చర్ అసిస్టెంట్స్‌కు మండల వ్యవసాయాధి కారి పి.చక్రధర్ తెలిపారు. బుధవారం మండల తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు కరీముల్లా అధ్యక్షతన ఏ.ఓ చక్రధర్ ఆధ్వరంలో సమావేశం జరిగింది. ఏ.ఓ మాట్లా డుతూ ప్రతీ రైతు తమ పట్టా, ఒన్ బి జిరాక్స్, ఆధార్, ఆధార్ తో లింకు అయిన ఫోన్ వెంట తీసుకొని సచివాలయ రైతు సేవా కేంద్రానికి వెళ్లి అక్కడ ఉన్న సహాయకులకు వివరాలను అం దించి నమోదు చేసుకోవాలన్నారు. సబ్సిటీ పై విత్తనాలు, ఎరువులు, పంటల బీమా, వ్యవసాయ రాయితీలను పొందవచ్చునని అన్నారు. ఇలా నమోదు చేయించుకొన్న రైతు ఆధార్ తరహాలో గుర్తింపు కార్డు వస్తుందని ఏ.ఓ వెల్లడించారు. ఈకార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దారు కరీముల్లా, వీఆర్వోలు, సచివాలయాల హార్టీకల్చర్, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు

## రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు ..

మంచంగిపుట్టు ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు 1/70 చట్టాన్ని సవరించాలంటూ చేసిన అనుచిత వాక్యాలను నిరసిస్తూ ఈనెల 11,12 తేదీలలో చేపట్టిన నిరవధిక రాష్ట్ర మన్యం బంద్ లో భాగంగా 11వ తేదీ మంగళవారం జరిగిన మన్యం బంద్ లో పాల్గొని బందును విజయవంత ం చేసిన ప్రతి ఒక్కరికి వైఎస్ఆర్ సీపీ ముంచంగిపుట్టు మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ. ఆదివాసి గిరిజనులు రోడ్డెక్కి ఆందోళనలు నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జిల్లా కలెక్టర్ సమక్షంలో అఖిలపక్షం, గిరిజన సంఘం నేతలతో చర్చలు జరిపి గిరిజన ఆదివాసుల హక్కులను చట్టాలను పరిరక్షిస్తామంటూ హామీ ఇవ్వడంతో 12వ తేదీన జరగబోయే మన్యం బంద్ విరమించుకోవడం జరిగిందని. మొదటి రోజు బంద్ పాల్గొన్న అఖిలపక్షం నేతలు, గిరిజన సంఘాలు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు మహిళా సంఘాలు, సచివాలయ ఉద్యోగుల సంఘాలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అభిమానులకు మండల ప్రజలు,అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మన్యం బంద్ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసారు.గిరిజన ప్రాంతంలో మన హక్కులను చట్టాలను పరిరక్షించేందుకు ఇలానే ఐక్యమత్యంగా కలిసి పోరాటాలతో హక్కులు చట్టాలను కాపాడుకోవచ్చునని ఆయన అన్నారు.

## తాజంగి మ్యూజియం నిర్మాణాలు వేగవంతం చేయాలి..

చింతపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



తాజంగిలో నిర్మాణంలోనున్న గిరిజన స్వాతంత్ర్య సమర యోధుల మ్యూజియం నిర్మాణాలను వేగవంతం చేయా లని టీడబ్ల్యూ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తాజంగి పంచాయతీలో పర్యటించిన కలెక్టర్ మ్యూజియం నిర్మాణాలను పరిశీలించి, తాజా పరిస్థితి ఏఈఈ యాద కిశోర్ ని అడిగి తెలుసుకున్నారు. మ్యూజి యం నిర్మాణాలకు సంబంధించి పాత టెండర్ రద్దుకావడంతో నూతన టెండర్లు పిలువడం జరిగిందని, ఎవరు బిడ్ వేయకపోవడంతో రెండో విడత టెండర్లు పిలిచామన్నారు. దీంతో కలెక్టర్ టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలన్నారు. గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. పెండింగ్లోనున్న మ్యూటేషన్లు వెం టనే పూర్తి చేయాలన్నారు. అక్కడ నుంచి తాజంగి జలాశయానికి వెళ్లిన కలెక్టర్ కుడి, ఎడమ కాలువాలను పరి శీలించారు. కాలువాల మరమ్మతులకు రూ.30లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని, పనులు వేగవం తం చేయాలన్నారు. సప్పిడిమెట్ల గిరిజనులు తమ గ్రామానికి రహదారి సదుపాయం కల్పించాలని కోరారు. రహదారి నిర్మాణానికి మధ్యలో ప్రైవేటు భూమి ఉన్నదని అధికారులు కలెక్టర్కి వివరించారు. దీంతో ప్రైవేటు భూమికి నగదు చెల్లిస్తామని, సాధ్యమైనంత వేగంగా రహచారి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని గిరిజనులకు హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో యూఎస్వి శ్రీనివాసరావు, తహసీల్దార్ రవికుమార్ పాల్గొన్నారు.

## 1/70 చట్టం పటిష్టంగా అమలుకు అసెంబ్లీలో ప్రకటన చేయాలి

### పాడేరు మాజీ ఎమ్మెల్యే,వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



1/70 భూ బదలాయింపు చట్టాన్ని సవ రించే ఆలోచన కూటమి ప్రభుత్వానికి లేదని, గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టు బడి ఉన్నామంటూ ప్రకటించిన సి ఎం చంద్రబాబు నాయుడు, దేశం పార్టీ నాయ కులు... 1/70 చట్ట సవరణ చేయాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్య లపై గిరిజన ప్రజలకు బేషరత్‌గా క్షమాపణ చెప్పించాలని పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. అంతేకాకుండా జరగ నున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ అయ్యన్న పాత్రుడు అసెంబ్లీ సాక్షిగా గిరిజనులకు క్షమాపణ కోరితే హుందాగా ఉంటుందని ఆమె అన్నారు.ఇటువంటి వ్యాఖ్యలు భవిష్యత్లో ఎవరు మాట్లాడకుండా ఉండేలా సిఎం చంద్రబాబు చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే ఎన్నికల ప్రచారంలో జిఓ 3 పునరుద్ధరిస్తామని సి ఎం చంద్రబాబు గిరిజనులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. సిఎం హామీ అమలుకై గిరిజన ప్రజా ప్రతినిధులు,కూటమి ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు. అయ్యన్న వ్యాఖ్యలను ఖండిస్తూ వైసిపి,ఆదివాసీ ప్రజా సంఘాల వేదుక ఇచ్చిన మన్యం బంద్ పిలుపుతో బంద్ విజయవంతానికి బంద్‌లో పాల్గొన్న అన్నివర్గాల ప్రజలకు, వ్యాపారులకు,ప్రైవేటు వాహన యజమానులకు, ఆటో యజమానులకు, ఆర్టీసీ యాజమాన్యానికి విద్యార్దులకు ప్రత్యేక కృతజ్ఞతలు మాజీ ఎమ్మెల్యే,వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి తెలిపారు.

## చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో గుండెపోటు బాధితులకు అత్యధిక చికిత్సలు

### ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ ఇందిర ప్రియాంక




చింతపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో గుండెపోటు బాధితులకు ఎస్టీ ఎలివేషన్ మయూ కార్డియల్ ఇన్ఫ్రార్క్షన్ (స్టేమి) పద్ధతిలో చికిత్స అందించి ప్రాణాలు కాపాడేందుకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు స్థానిక సూపర్డెంట్ డాక్టర్ పి. ఇందిర ప్రియాంక తెలిపారు. బుధవారం ఆమె ఏరియా ఆసుపత్రిలో సెమీపై రోగులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాతినొప్పి శ్వాస సక్రమంగా అందకపోవడం, చెమటలు పట్టడం, వికారం ,వాంతులు గుండె నొప్పికి కారణమన్నారు. ఈ లక్షలతో ఆసుపత్రికి వచ్చిన రోగికి ఆక్సిజన్ పెట్టి ఈసీజీ తీస్తామన్నారు. రోగికి వచ్చింది గుండెనప్పు కాదా అని నిర్ధారించి సెమి పద్ధతిలో తన ప్లస్ 40 ఎంజి ఇంజక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. స్టెమి అంటే గుండె రక్తనాళం నూరు శాతం పూసుకు పోవడంతో వచ్చే సమస్య. తే నెక్ట ప్లస్ 40 ఎంజి ఇంజక్షన్ ఇవ్వడంతో కొద్దిసేపటికి రోగికి అవరోధం తొలగిపోతుందన్నారు. ఈ చికిత్స విధానం రాష్ట్ర ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. గుండెపోటు వ్యాధి లక్షణాలతో ఆసుపత్రికి వచ్చిన చింతపల్లి మండల కేంద్రానికి చెందిన తంగేటి నారాయణమ్మ, అలాగే కిన్నెర్ల గ్రామానికి చెందిన పాంగి బాలమూర్తి, లోతుగడ్డ పంచాయతీ కోటకొండ గ్రామానికి గెమ్మెలిసోమరాజులకు చికిత్స అందించడం వల్ల ప్రాణాలు కాపాడగలిగేమన్నారు. ఈ ఇంజక్షన్ ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని. గుండె నొప్పి సంబంధిత రోగులు ఏరియా ఆసుపత్రిలో అందిస్తున్న శ్రమి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూపరిండెంట్ ఇందిరా ప్రియాంక తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ భారతి, డాక్టర్ లావణ్య, డాక్టర్ సరోజినీ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 14న విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త

ఈ నెల 14వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు సబ్ స్టేషన్ పరిధిలోని ఫీడర్ మరమ్మతులు నిమిత్తం పలు మండలాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుదని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవియన్ఎం అప్పారావు పేర్కొన్నారు. నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులు నిమిత్తం జి.మాడుగుల మండలంలో అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. పాడేరు సబ్టేషన్‌లో 11కేవీ బొక్కెళ్ల ఫీడర్ పరిధి గ్రామాలు అయినా కోరాపుట్టు, డి.గొందూరు, కోడాపల్లి, బోకెళ్ళ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. చింతపల్లి సబ్ స్టేషన్‌లో 11కేవీ అన్నవరం ఫీడర్ మరమ్మతులు నిమిత్తం అన్నవరం, లోతుగెడ్డ బలపం, బెన్నవరం గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉండును. వినియోగదారులు గమనించి సహకరించవల సిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవియన్ఎం అప్పారావు తెలియజేసారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2), ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

(రూల్-8(1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(2) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి తేది 09.12.2024 నాటికి రూ.33,55,985/- (అక్షరాల ముప్పై మూడు లక్షల యాభై ఐదు వేల తొమ్మిది వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) + తేది 09.12.2024 నుండి ఒప్పందపు రేటు ప్రకారం తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు): 1) శ్రీ. భాను చందర్ అమలకంటి, తండ్రి: ఎ సత్య రావు, డి.నెం. 71-31-603/1, క్రాంతి నగర్, సింధియా, గాంధీగ్రామ్, విశాఖపట్నం-530005, మరియొక చిరునామా: శ్రీ. భాను చందర్ అమలకంటి, తండ్రి: ఎ సత్య రావు, ఫ్లాట్ నెం. 406(O), మూడవ అంతస్తు, ఆర్కిడ్ బ్లాక్, చక్రి మిడోస్, విశాఖపట్నం-530049 వారిని కోరుతూ తేది.09.12.2024 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది 11.02.2025న నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా తేది 09.12.2024 నాటికి రూ.33,55,985/- (అక్షరాల ముప్పై మూడు లక్షల యాభై ఐదు వేల తొమ్మిది వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) + తేది 09.12.2024 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఒకవేళ జమలు ఉన్నచో వాటిని తగ్గించబడును. చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు:

(సేల్ డీడ్ నెం.3607/2023 తేదీ. 03.06.2023 ప్రకారం) విశాఖపట్నం జిల్లా, గాజువాక ఉమ్మడి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం పరిధి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పెందుర్తి మండలం, సత్తివానిపాలెం, నరవ గ్రామం, సర్వే నెం॥. 349/3, 349/5, 349/6, 349/7, 349/8, 349/9 నందు మొత్తం స్థలం 4321.22 చ॥గ॥ లేదా 3613.09 చ॥మీ॥. మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు: శ్రీ ఆదారి చక్రధర్ యొక్క మిగతా భూమి, దక్షిణం: ఇతరుల ప్లాట్లు & 40 అ॥ల వెడల్పు గల రోడ్డు, పడమర: సర్వే నెం.348తో 16 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: సర్వే నెం. 349/2లోని ప్లాట్లు & సర్వే నెం.349/3 లోని భూమి.

పై షెడ్యూల్ విస్తీర్ణంలోని అవిభాజ్యపు మరియు అనిర్దేశపు స్థలం 42.74 చ॥గ॥ లేదా 35.74 చ॥మీ॥ వాటాతో "చక్రి మిడోస్" "ఆర్కిడ్" బ్లాక్‌లో మూడవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 970 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని 100 చ॥అ॥ కారు పార్కింగ్ ఏరియా కలిగిన ఫ్లాట్ సెమీ రెసిడెన్షియల్ యూనిట్, ఫ్లాట్ నెం.406 (O). హద్దులు: తూర్పు: శూన్యాకాశము, దక్షిణం: శూన్యాకాశము, పడమర: 6'6" వెడల్పు ఉమ్మడి వరండా, ఉత్తరం: లిఫ్ట్, శూన్యాకాశము & ఫ్లాట్ నెం.407.

తేది: 11.02.2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రీకాకుళం వార్త



# ఒకే పేజీలో 2025 సంవత్సరం క్యాలెండర్

కంచిలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ఒకే పేజీలో రెండు విధాలుగా అందరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టారు తయారు చేసిన 2025వ సంవత్సరపు క్యాలెండర్‌ను ఈ రోజు చోట్రాయిపురం గ్రామానికి విచ్చేసిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు చూసి మద్దు తిరుపతిరావు మాస్టార్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి క్యాలెండర్‌ను చూసి ఎంతో ఆసక్తి కనబర్చి వారం పేరు ఏవిధంగా చూడాలి, ఎలా గణన చేయాలి అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు గుమ్మడి రామదాసు,ఎఎంసి మాజీ అధ్యక్షులు బదకల మోహనరావు, నర్తు ప్రేమ్, కొర్రాయి శివాజీ, కొనపల సురేష్ పాల్గొన్నారు.

# బారువ ఆసుపత్రిలో గుండెపోటు ఇంజక్షన్

సోంపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



సోంపేట మండలం బారువ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో గుండెపోటు వచ్చిన రోగుల కొరకు అత్యవసరంగా అందించాల్సిన స్టేమి ఇంజక్షన్ అందుబాటులో ఉందని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.బాలకృష్ణ తెలిపారు. ఎవరైనా గుండెపోటుకు గురైన వ్యక్తులు వేల రూపాయలు ఖరీదైన ఇంజక్షన్‌ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటుందని, అవసరమైనవారు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఎవరైనా గుండెపోటుకు గురైనవారు సమీపంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రానికి మొదటి గంటలో చేరుకోవాలని సూచించారు.

# జీఓ నెం.3 పునరుద్ధరణకు గిరిజన జేఏసీ డిమాండ్

సీతంపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



జీఓ నెంబర్ 3 పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని గిరిజన జేఏసీ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో జేఏసీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన జేఏసీ అధ్యక్షులు బిడ్డిక శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు,సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపతిరావు మాట్లాడుతూ రాష్ట్ర సభాపతి 1/70 చట్టాని సవరణ చేయాలని ఇటీవల ప్రకటించారని దీనిని నిరసిస్తూ ఆదివాసీలు ఏజెన్సీ బంద్‌కు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా 1/70 చట్టాన్ని సవరణ చేయడం జరగదని యధావిధిగా కొనసాగిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మన్యం బంద్ తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి హామీ నెరవేరుస్తారని ఆశాభావం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జీఓ నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని కోరారు. సభాపతి చేసిన వ్యాఖ్యలను బేషరతుగా వెనుకకు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిడ్డిక అప్పారావు, భాస్కరరావు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం సమక్షంలో పలువురు యువకులు చేరిక

కొత్తూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వర రావు సమక్షంలో కొత్తూరు గ్రామం ఇందు రౌతు ఉపేంద్ర, పారాపురం గ్రామానికి చెందిన దుప్పల సాయి, యువకులు మంగళవారం సిరిపురం తేజేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరారు. సిరిపురం తేజేశ్వరరావు బీజేపీ కండువా కప్పి ఇద్దరు యువకులను పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం చేరిన నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ విధానాలు నచ్చాయని, మోదీ నాయకత్వంలో పని చేయడానికి బీజేపీలో చేరినట్లు ఇరువురు పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తానన్నారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న పథకాలు చేరవవుతున్నాయనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో కొత్తూరు బీజేపీ మండల అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, పాతపట్నం మండల ప్రెసిడెంట్ పదాల షన్ముఖ రావు, టంకాల సాయిలతో పాటు కొంత మంది బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఫార్మసీ సేవలు

టెక్కలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

తమ మార్కెట్ ప్రదేశం ద్వారా లైసెన్స్ గల విక్రేతలతో కస్టమర్లను కలపడం ద్వారా భారతదేశ వ్యాప్తంగా అండమాన్స్ నుంచి అరుణాచల్ వరకు ప్రత్యేక ఫార్మసీ సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు అమెజాన్ ఫార్మసీ ప్రతినిధి వెల్లడించారు. వాస్తవమైన నిరంతర అనుభవాన్ని కేటాయించడానికి కృషి చేస్తుందని, భారతదేశం వ్యాప్తంగా 100 శాతం సేవలు అందించడంతో పిన్‌కోడ్‌లో ఆదాలు మరియు విశ్వసనీయమైన ఇంటి వద్ద డెలివరీలతో ఇంటినుంచి సౌకర్యవంతంగా ఆన్‌లైన్‌లో మందులు ఆర్డర్ చేసే సామర్థ్యాన్ని అమెజాన్ ఫార్మసీ అందిస్తోందన్నారు. ధృవీకరించబడిన విక్రేతల ద్వారా, ప్రిస్క్రిప్షన్ మందులు, ఓటీసి మందులు, వైద్యపరికరాలు, సప్లిమెంట్స్ మరియు ఆరోగ్య ఉత్పత్తుల యొక్క విస్తృతమైన ఎంపికను అన్వేషించవచ్చునని అమెజాన్ వారి దేశ వ్యాప్తంగా లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌ను ఉపయోగించుకుని కష్టమర్లు ఇప్పుడు ప్రముఖ మెట్రోలు మరియు టియర్ 2 నగరాలు సహా 23 పట్టణాల్లో అందుబాటులో ఉన్న అదేరోజు డెలివరీతో విస్తృతశ్రేణి మందులను పొందవచ్చునని చెప్పారు.

# ఐదు ప్రత్యేక ఫాస్ట్ ఛానెళ్లు

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

శామ్‌సంగ్ టీవీప్లస్, శామ్‌సంగ్ యొక్క ఫ్రీ యాడ్-సపోర్టెడ్ స్ట్రీమింగ్ టీవీ (ఫాస్ట్) సర్వీసు, శామ్‌సంగ్ టీవీ ప్లస్ ప్రేక్షకులకు ప్రత్యేకంగా ఐదు కొత్త ఫాస్ట్ ఛానెళ్లను ప్రారంభించడానికి వార్నర్ బ్రదర్స్ తో కలిసి పని చేసింది. ఈ వార్నర్ బ్రదర్స్ టీవీ ఛానెళ్లు అధిక నాణ్యత, ఉచిత వినోదం కోసం డిమాండ్‌ను తీర్చడం ద్వారా స్ట్రీమింగ్ ప్రేక్షకులకు ప్రీమియం కథను అందిస్తాయి. హిందీ కార్యక్రమాలపై బలమైన దృష్టి సారించి ఈ కొత్త ఫాస్ట్ ఛానెళ్లు ప్రాంతీయ మరియు పట్టణ ప్రేక్షకులను లీనమయ్యేలా చేయడానికి రూపొందించబడ్డాయి. శామ్‌సంగ్ టీవీ ప్లస్ అనేది ఉచిత స్ట్రీమింగ్ సర్వీస్, ఇది శామ్‌సంగ్ స్మార్ట్ టీవీలలో ముందే ఇన్‌స్టాల్ చేయబడి వార్తలు, క్రీడలు, వినోదం మరియు మరెన్నింటితో సహా విస్తృత శ్రేణి ఛానెళ్లను అందిస్తున్నామని.

# జనవాణిలో వినతుల వెల్లువ

## మంగళగిరిలో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే జయకృష్ణ

వీరఘట్టం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళగిరిలో జనసేన కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు వివిధ సమస్యలపై విరివిగా విచ్చేసి అర్జీలు సమర్పించారు. పలు సమస్యలపై భారీగా వచ్చిన ప్రజల సమస్యలను ఎంతో ఓపిగ్గా విని వారికి సరైన సమాధానాలు ఇస్తూ కొన్ని సమస్యలను అధికారులకు ఫోన్ల ద్వారా తెలియజేసి వాటిని పరిష్కరించే దిశలో ఎమ్మెల్యే చొరవ చూపారు. ప్రజా సమస్యలను ఓపిగ్గా వినడంతో పాటు వారి సమస్యలను తమ సమస్యగా మలచుకుంటూ ప్రజలు సంతృప్తి చెందే విధంగా ప్రజావాణిని సాగించారు. దీంతో వినతులు ఇచ్చేందుకు వచ్చిన ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జయకృష్ణతో పాటు ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ నాగలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి గెడ్డం మహాలక్ష్మిప్రసాద్, లీగల్ సెల్ ప్రతినిధి కె.ఉదయభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలి

పాలకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్తలకు గ్రాడ్యుటీని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు హిమప్రభ, ప్రాజెక్ట్ కార్యదర్శి బి.అమరావేణిలు కోరారు. బుధవారం నాడు స్థానిక ఐసిడీఎస్ పీఓకు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుతూ జీఓ ఇవ్వాలని అన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలకు పెంచాలని, హెల్పర్ల ప్రమోషన్ల కొరకు నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఇవ్వాలన్నారు. సర్వీస్‌లో ఉన్న వారికి దహన సంస్కారాలకు 20వేల రూపాయలతో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న హద్దులు వెంటనే చెల్లించాలని కోరారు.

# కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు వెన్నంటి ఉన్నవారికే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు

## కాంట్రాక్ట్ లెక్చరర్స్ అధికార ప్రతినిధి రాంప్రసాద్

ఆముదాలవలస, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ఫిబ్రవరిలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంట్రాక్ట్ లెక్చరర్స్ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసే అభ్యర్థులకే కాంట్రాక్ట్ లెక్చరర్స్ సంఘం మద్దతు ఉంటుందని ఆ సంఘం అధికార ప్రతినిధి దుగ్గివలస రాంప్రసాద్ అన్నారు. బుధవారం పొందూరులో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగ వ్యవస్థ, కాంట్రాక్ట్ లెక్చరర్లతోనే మొట్టమొదటిగా ప్రారంభమైన విషయాన్ని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ సమాజం గుర్తించాలనాఉ. 25 ఏళ్ల తమ సుదీర్ఘ సర్వీసుల ప్రస్థానంలో ఎటువంటి ఉద్యోగ భద్రతకు నోచుకోలేక పోయామన్నారు. ఐదుగురు ముఖ్యమంత్రులు ఉమ్మడి రాష్ట్రం నుంచి పని చేసినప్పటికీ, తమ బ్రతుకులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉందన్నారు. తమ తర్వాత సర్వీసులో చేరిన వారిని ఇతర శాఖలలో ప్రభుత్వాలు క్రమబద్ధీకరించాయని గుర్తు చేశారు. తమ విషయంలో పాలకులు అన్యాయం చేశారన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చట్టం, యాక్ట్ నెంబర్ 30/2023 ప్రకారం, ఇచ్చిన జీఓ నెంబర్ 114 అనుసరించి సర్వీసుల క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేసినప్పటికీ, నియామక ఉత్తర్వుల జారీలో ఎన్నికల కోడ్ అడ్డంకిగా నిలిచిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అయ్యిందన్నారు. ఇప్పటికీ క్రమబద్ధీకరణ ఉత్తర్వుల జారీలో కనీసం స్పందించకపోవడం బాధాకరమన్నారు. త్వరలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో, ఈవిషయంలో ప్రభుత్వంతో ప్రాతినిధ్యం చేసే చిత్తశుద్ధి కలిగిన అభ్యర్థికే తాము అండగా నిలుస్తామన్నారు. బరిలో ఉన్న అభ్యర్థులు, ఉత్తరాంధ్ర స్థాయిలో ఒక వేదిక నిర్ణయించి, తమతో ఒక సమావేశం ఏర్పాటు చేసి, స్పష్టమైన ప్రకటన చేయాలని రాంప్రసాద్ కోరారు. శ్రీకాకుళం జిల్లా పొందూరులో జరిగిన సమావేశంలో డాక్టర్ అచ్యుతరావు, పొట్నూరు రమేష్, శ్రీనివాసరావు, దాలినాయుడు, శంకరరావు, గోవిందరావు, లీలాకుమారి, జగన్నా థం, మంజూష, ప్రవీణ, నాగరాజు, కింతలి లావణ్య, వెంకటరావు, శ్రీనివాసరావు, శిరీష, సరస్వతి, రత్నకుమారి, పాపారావు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# రైల్వే బుకింగ్ సూపర్‌వైజర్ రమణకు అవార్డు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



స్థానిక ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌లో చీఫ్ బుకింగ్ సూపర్‌వైజర్‌గా పని చేస్తోన్న అక్కుదొళ్ళె రమణకు అవార్డు లభించింది. ఈ నెల 3న ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ పుంక్వాల్ స్టేషన్ తనిఖీ చేసిన సంగతి తెల్సిందే. ఈ సందర్భంగా బుకింగ్ కౌంటర్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చీఫ్ బుకింగ్ సూపర్‌వైజర్ రమణను అభినందించారు. ఈ మేరకు ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఖుర్దాడివిజనల్ రైల్వే మేనేజర్ హర్భజన్ సింగ్ బాజ్వా 5వేల రూపాయల అవార్డు నగదును చెక్కు రూపంలో తన కార్యాలయంలో అందించారు. రమణకు అవార్డు పట్ల స్థానిక రైల్వే సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# 17వ వార్డులో సొంత ఖర్చులతో వీధిలైట్లు ఏర్పాటున

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 17వ వార్డు వార్డు తెలుగుదేశం పార్టీ ప్రతినిధి జన్నెల సంతోష్‌యాదవ్ తన సొంత ఖర్చులతో వీధిలైట్లు వేశారు. ఇటీవల కొన్ని చోట్ల స్తంభాలు వేశారు. మున్సిపల్ సిబ్బంది వీధిలైట్లు లేవని చేతులెత్తేయడంతో రాత్రి వేళల్లో కుక్కల బెడద, దొంగతనాలు అధికమవుతుండడంతో ఎల్ఈడీ లైట్లు, పైపులు, క్లాంపులు, వైర్లను కొనుగోలు చేసి లైట్లు వేయించారు. హరిజనవీధి, లాలాపేట, తదితర ప్రాంతాల్లో లైట్లు వేయించారు. సంతోష్‌ను వీధి ప్రజలు అభినందించారు.

# ఉపాధి పనులు వేగవంతం చేయండి

వీరఘట్టం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త





మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ కోరారు. బుధవారం మండల కంప్యూటర్ సెంటర్‌లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంపై క్షేత్ర సహాయకులు సాంకేతిక సహాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో జరుగుతున్న పల్లెపండుగ పనులు, వ్యవసాయ నీటి కుంటలు నిర్మాణాలు, పశువుల శాలల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆయన అన్నారు. అలాగే ప్రతి ఒక్క కుటుంబానికి వంద రోజులు పని కనిపించడానికి తీసుకోవల్సిన చర్యలు మొదలగు అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.సత్యంనాయుడు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కోళ్ల ఫారాలను తక్షణమే తొలగించండి

## కోళ్లు ఫారాల యజమానులకు నోటీసులు

వీరఘట్టం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



వీరఘట్టం జిల్లా పరిషత్ హైస్కూల్ సమీపంలో ఉన్న కోళ్ల ఫారాలు, చికెన్‌సెంటర్‌లను తక్షణమే తొలగించాలని ఆయా షాపుల యజమానులకు బుధవారం నడుకూరు పంచాయతీ కార్యదర్శి బి.కోటేశ్వరరావు నోటీసులు జారీ చేశారు. హైస్కూల్ సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా కోళ్ల ఫారాలను నడుపుతున్నారని, అంతే కాకుండా ఈ కోళ్ల ఫారాలు నుంచి వ్యర్థపదార్థాలతో పాటు, మృతి చెందిన కోళ్లను హైస్కూల్ సమీపంలో పారవేయడం వల్ల దుర్గంధం వెదజల్లి స్కూల్ విద్యార్థులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని, వారికిచ్చిన నోటీసులో ఆయన పేర్కొన్నారు. స్కూలుకు దగ్గరలో కోళ్ల ఫారాలను నడపకూడదని దీనిపై తక్షణమే తగు చర్యలు నిమిత్తం ఈ నోటీసు ఇవ్వడం జరిగిందని నోటీసు ఇచ్చిన వారం రోజుల్లో చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇదే విషయాన్ని ఎంపీడీఓకు, ఈఓపీఆర్‌డికి, ఎస్సైకు కూడా తగు చర్యలు నిమిత్తం తెలియజేయడమైందని కోటేశ్వరరావు తెలిపారు.

# జంపరకోట పెండింగ్ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

పాలకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



జంపరకోట పెండింగ్ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి పనులు చేపట్టేందుకుచర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు కోరారు. బుధవారం జంపర్‌కోట ప్రాజెక్టును రైతు సంఘం నాయకులు పరిశీలన జరిపారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలంలో గిరిజన రైతాంగానికి చెందిన నాలుగు పంచాయతీల పరిధిలో 2100 ఎకరాల్లో సంవత్సరానికి రెండు పంటల పండించుటకు సాగునీరు ఇచ్చుటగాను జంపరకోట గ్రామం వద్ద పెద్దగెడ్డపై అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు 1988లో 2.5 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించి పనులు చేపట్టగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల 2006వ సంవత్సరం వరకు పనులు పూర్తి చేయకపోవడంతో అంచనా వ్యయం పెరిగి సుమారు 17 కోట్ల రూపాయలకు చేరుకుందని అన్నారు. అనంతరం దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2006 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రం హైదరాబాద్‌లో ఉత్తరాంధ్రలో పెండింగ్‌లో ఉన్న చిన్న నీటి పారుదల సాగునీటి వనరులకు నిధులను కోరుతూ జరిగిన నిరాహారదీక్ష సందర్భంగా జంపర్‌కోట రిజర్వాయర్ ప్రాజెక్టుకు నిధులు ఇచ్చి పూర్తి చేస్తానని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. అదే ఏడాది చివరిలో పాలకొండ మండలం ఎం.సింగుపురం గ్రామానికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విచ్చేసిన సందర్భంగా ఆయన నిధులను కేటాయించి పనులు చేపట్టారు. ఆ సమయంలో నిర్వాసితులకు ఇవ్వవల్సిన పరిహారం మరియు భూమికి సంబంధించిన సమస్యల పరిష్కరించాలని నిర్వాసితులు అభ్యంతరం చెప్పగా పనులు మధ్యలో ఆగిపోయాయి. హుదూద్ తుపాన్ సందర్భంగా రిజర్వాయర్ గట్టుపై నీరు పొంగి పొర్లడంతో గట్టుకు భారీ గండి పడింది. ఆ విధమైన సమస్యకు నేటికీ పరిష్కరించడానికి పాలకులకు చేతులు రావడం లేదని ఆరోపించారు. ఎప్పుడో ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ఉంటే గిరిజనులు వ్యవసాయకంగా ఎంతో అభివృద్ధి చెంది ఉండేవారని ఈ నేపథ్యంలో పాలకొండకు ఎన్నికల ముందు సందర్భాల్లో వచ్చిన పవన్‌కళ్యాణ్, నారా లోకేష్ దృష్టికి జంపరకోట సమస్య రాగా వారు కూడా ప్రాజెక్టు పనులు పూర్తి కావడానికి కావల్సిన నిధులు ఇచ్చి గిరిజన రైతులకు అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ ఇంత వరకు ఆచరణ రూపం దాల్చలేదని అన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయుటకు వచ్చే బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు కావల్సిన నిధులు కేటాయించి, పనులు చేయించాలని కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. లేకుంటే గిరిజన రైతాంగంతో పెద్దఎత్తున పోరాటం చేయక తప్పదని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు జంపర్‌కోట గ్రామ సర్పంచ్ ఆరిక నారాయణరావు, సంఘం జిల్లా సీనియర్ నాయకులు ద్వారపూడి అప్పలనాయుడు, పొట్నూరు శంకరరావు, లక్ష్మణరావు, మోహనరావు తదితర నాయకులు మరియు జంపరకోట బద్దుమాసింగి, ఎల్ఎల్‌పురం, చిలకలవలస, వెంకట రాయునివలస తదితర గ్రామాల గిరిజన రైతులు పాల్గొన్నారు.

# సంతబొమ్మాళిలో శ్రీలక్ష్మీనరసింహస్వామి అఖండ యజ్ఞం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త





మండల కేంద్రం సంతబొమ్మాళిలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి (జగన్నాధస్వామి) ఆలయం ప్రాంగణంలో బుధవారం అఖండ నామయజ్ఞం జరిగింది. వేద పండితులు ఆధ్వర్యంలో ఈ మహాయజ్ఞం ఘనంగా నిర్వహించారు. స్థానిక స్వదేశీ మత్స్యకారుల (కంద్ర కులస్తులు) ప్రతి ఏటా కార్యక్రమం కనులపండుగగా నిర్వహిస్తుంటారు. అంతకు ముందు స్వామి వారి పురాణ పఠనం నెల రోజులు పాటు నిర్వహించారు. గతంలో ఈ పురాణం తాళపత్ర గ్రంథంలో ఉండేది. ఈ పురాణం ఒడిశా భాష చదివినప్పటికీ దాని భావం తెలుగులో అందరికీ అర్థమయ్యే రీతిలో చెప్పడంతో ఒరియా భాష రాని వారికి కూడా అర్థమయ్యేది. బుధవారం మాఘపూర్ణిమ సందర్భంగా రోజంతా స్వామి భజన కార్యక్రమం నిర్విరామంగా జరిపించారు. ఇందు కోసం జిల్లాలోని మత్స్యకారులు కాకుండా ఒడిశా నుంచి కంద్ర కులస్తులంతా కుటుంబ సమేతంగా ఈ భజన కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. రెండు రోజులు పాటు ఈ భజన కార్యక్రమం రాత్రింబవళ్లు విరామం లేకుండా జరిపించడం ఇక్కడ ప్రత్యేకం. ఈ సందర్భంగా ఉదయం, రాత్రి మహా అన్నసమారాధన కార్యక్రమం జరిగింది.

# ఆర్టీసీ బస్టాండ్ సమీప డ్రైనేజీ కాలువలో గుర్తు తెలియని మృతదేహం

రాజాం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



రాజాం నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల డ్రైనేజీ కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మరణించిన వ్యక్తి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతుడు వివరాలు ఎవరికైనా తెలిసి వస్తే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వల్సిందిగా రాజాం పట్టణ సీఐ కె.అశోక్‌కుమార్ తెలిపారు.

# రేగిడి మండలంలో సర్వే బృందం పర్యటన

రేగిడి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మండలం బూరాడ గ్రామంలో విభిన్న ప్రతిభావంతుల వివరాలపై రేగిడి మండల బృందం సర్వే ఫిబ్రవరి 24వ తేదీ వరకు జరుగుతుందని విస్తరణాధికారి రాధాకృష్ణ, సిహెచ్ఓ సుందరేశ్వరరావు, న్యాయవాది జయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి 18 సంవత్సరాల వరకు పుట్టుకతో వచ్చే లోపాలు, పోషకాహార లోపాలు, బాల్యంలో వచ్చే వ్యాధులు, అభివృద్ధి లోపాలతో బాధ పడేవారిని గుర్తించి విజయనగరం ప్రారంభ దశ చికిత్స కేంద్రంకు పింపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, న్యాయవాదులు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# సంఘ సమావేశాలు సక్రమంగా నిర్వహించాలి

కంచిలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



సంఘ సమావేశాలు సక్రమంగా నిర్వహించుకోవాలని ఏపీఎం ఎస్.ప్రసాదరావు అన్నారు. ఈ మేరకు కేశరపడ గ్రామ సంఘ షెడ్యూల్ సమావేశానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సంఘాలు గ్రేడ్ ఏలో ఉండాలని, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత క్రమంలో సంఘం పొదుపు నుంచి అంతర్గత అప్పు, తర్వాత గ్రామ సంఘం అప్పు, తర్వాత శ్రీనిధి ద్వారా జీవనోపాధి రుణాలు పొందాలని తెలియజేశారు. సంఘ సభ్యులందరూ బ్యాంకుల ద్వారా తాము చేసుకున్న పొదుపును అంతర్గత అప్పు ఇవ్వడం లేదని ఫిర్యాదు చేయడం జరిగింది. సంఘం యొక్క అంతర్గత పొదుపు తీసుకునే హక్కు సంఘానికి ఉందని దీనికి ఎటువంటి షరతులు, నిబంధనలు బ్యాంకు వారు విధించకూడదని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఎంతో పాటు సీసీ ప్రమీల, వీఓ ఏ.భాస్కరరావు, సంఘాల లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

# కాపు గోదాయవలసను సందర్శించిన డిఎంఅండ్‌హెచ్ఓ

## యువంత్ కుటుంబానికి పరామర్శ -జిల్లాలో తొలి కేసు నమోదైందని వెల్లడి

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మండలం కాపుగోదాయవలస గ్రామాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టీవీ బాల మురళీకృష్ణ బుధవారం సందర్శించారు. ఆయనతో పాటు నేషనల్ రూరల్ వైస్ మిషన్ బృందం కూడా గ్రామానికి చేరుకుని వివరాలు సేకరించారు. జిబిఎస్ అనే అరుదైన వ్యాధితో వాతాడ యువంత్ అనే పదేళ్ల బాలుడు మృతి చెందిన విషయం తెల్సిందే. ఈ మేరకు డిఎం అండ్ హెచ్ఓ యువత కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ వ్యాధి లక్షణాలు మొదట ఏ విధంగా ఉన్నది, ఎక్కడ ట్రీట్మెంట్ తీసుకున్నారు అన్న విషయాన్ని మృతుడు తల్లిదండ్రులు చిరంజీవి, రోజాకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గొంతు నొప్పి, జ్వరం ఉన్న ఆరుగురు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం డీఎం అండ్ హెచ్ఓ బాల మురళీకృష్ణ మాట్లాడుతూ మన జిల్లాలో ఇది తొలి కేసుగా నమోదైందన్నారు. వివిధ ఆసుపత్రులు ఇచ్చిన డాక్యుమెంట్‌లో పరిశీలించామని ఒకరు మాత్రం జిపిఎస్ వ్యాధిగా గుర్తించారని మిగిలిన వారు కన్ఫర్మ్ చేయలేదని అన్నారు. ఒక వేళ జిపిఎస్ వ్యాధి అయి ఉంటే ఇది చాలా రేర్ కేసు అని, రెండు లక్షలు, ఐదులక్షల మందిలో అరుదుగా వచ్చే వ్యాధి అని అన్నారు. ఇలాంటి కేసు మన రాష్ట్రంలో ఎక్కడా లేదని మహారాష్ట్రంలో నమోదు అయ్యిందని అన్నారు. జిపిఎస్ వ్యాధి అయి ఉంటే ఇంత త్వరగా మృతి చెందడం విచారకరమని అన్నారు. పుట్టెడు దుఃఖంలో కూడా తల్లిదండ్రులు అవయవ దానానికి ముందుకు రావడం పలువురికి ప్రాణ దాతలు కావడం మంచి నిర్ణయమని తెలిపారు. గ్రామంలో నీటి సామర్థ్య పరీక్షలు నిర్వహించి, మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేసి ఇంటింటా సర్వే చేయాలని వైద్య సిబ్బందికి డిఎం అండ్ హెచ్ఓ ఆదేశించారు. అంతకు ముందు స్థానిక సర్పంచ్ అంగ లక్ష్మి, జనార్ధన్, మల్లేష్ మాట్లాడుతూ గ్రామానికి 104 సేవలు అందించాలని, 108 వాహనం కాల్ చేసినా రావడం లేదని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 104, 108 సేవలు మీ గ్రామంలో అందుబాటులో ఉంటాయని డిఎంఅండ్‌హెచ్ఓ హామీ ఇచ్చారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ మేరీ కేథరిన్, డిపిఎంఓ వాన సురేష్‌కుమార్ ఉన్నారు.

# కట్టాచార్యుల పేటలో పారిశుధ్య పనులు

ఆముదాలవలస, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ఆముదాలవలస మండలం కట్టాచార్యులపేట గ్రామంలో బుధవారం పారిశుధ్యం పనులను చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇన్ని రామచంద్ర మాట్లాడుతూ పారిశుధ్య నివారణకు గ్రామంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో చెత్త వేస్తే ఫైన్ వేయబడునని బోర్డులు పెట్టడం జరిగిందని వివరించారు. అనంతరం గ్రామంలో ఉన్న మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేసి బ్లీచింగ్ వేశారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సర్పంచ్ కోరారు. చెత్తను రోడ్లపై వేయ కుండా చెత్త వాహనాలకు అందజేయాలని తెలిపారు. సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటిస్తే ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ కార్నర్ సెంటర్ ఏర్పాటు చేయాలి

చీపురుపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



విజయనగరం జిల్లాలో జిల్లా ప్రధాన కేంద్రం తరువాత పెద్ద పట్టణమైన చీపురుపల్లి రెవెన్యూ డివిజనల్ ప్రధాన కేంద్రంలో ఈ కార్నర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌కాంగ్రెస్ జిల్లా ప్రచార అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసునాయుడు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్‌ను ఈ కార్నర్ ఏర్పాటు కోసం వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి ప్రధాన కేంద్రంలో ఎక్కువ శాతం మంది ఉద్యోగస్తులు వ్యాపారస్తులు వాణిజ్యపరమైన లావాదేవీలు జరుపుతున్నందున చీపురుపల్లి కేంద్రంలో ఈ కార్నర్ సేవలు ఎంతైనా అవసరరం ఉంటుందన్నారు. అందరికీ బ్యాంకు సేవలు ఇంకా అందుబాటులో ఉంచాలనే ఆలోచనతోనే ఈ కార్నర్ ఏర్పాటు చేయాలని జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షుడు, జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు డిమాండ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ జాస్తి వెంకటేశ్వరరావు, బాయ్స్ స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, ప్రభాత్‌కుమార్, అంబటి లోకేష్, అఖిల్, పేకాపు ప్రసాద, వెంకి, నాగచైతన్య వినియోగదారులతో కలిసి చీపురుపల్లి బ్రాంచి చీఫ్ మేనేజర్‌కు విజ్ఞాపన పత్రం అందజేశారు.

## కొనిశలో పొలం పిలుస్తోంది

గజపతినగరం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మండలంలోని కొనిశ గ్రామంలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ శాఖాధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి గోవిందమ్మ పాల్గొని మాట్లాడుతూ రబీ కాలంలో సాగు చేస్తున్న వరి పంట యాజమాన్య పద్ధతులు, తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. మండల వ్యవసాయాధికారి సి.హెచ్.ధనలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి రైతు ఖచ్చితంగా పార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు రైతుకు వర్తించాలంటే ప్రతి రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రాయితీపై డ్రిప్, తుంపర్ల సేద్యం పరికరాల కోసం రైతులు తమ రైతు సేవా కేంద్రాల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ధనలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు బార్గవి, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పర్యవేక్షించిన ఎంపిడిఒ

గరివిడి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మండలంలోని కొండలక్ష్మీపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం బుధవారం పరిశీలించారు. వేతనదారులతో మాట్లాడి కనీస వేతనం 300 వచ్చే విధంగా పనులు నిర్వర్తించాలని సూచించారు. ఎండలు తీవ్రత దృష్ట్యా ఉదయం ఆరు గంటల నుంచి 11 గంటలవరకు, మ్మీ మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు కొలతలు ప్రకారం పని చేయాలని సూచించారు.

## గిరిజన గ్రామాలను ఐటిడిఎ పరిధిలో చేర్చాలి : గిరిజనులు వినతి

శృంగవరపుకోట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ఎస్.కోట మండల పరిధిలో ఉన్న గిరిజన గ్రామాలన్నీ ఐటిడిఎ పరిధిలో చేర్చాలని కోరుతూ సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ అరుణకుమారికు గిరిజన సంఘం ఒక వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ స్వాతంత్ర వచ్చి నేటికి 78 సంవత్సరాలు కావస్తున్నా గిరిజన బతుకుల్లో మార్పులేదన్నారు. గిరిజన గ్రామాలను ఐటిడిఏలో చేర్చకపోవడంతో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దూరమయ్యారని తెలిపారు. గిరిజన గ్రామాలు అభివృద్ధికి నోచుకోకపోవడం మౌళిక సదుపాయాలు లేకపోవడంతో వైద్యం, తాగునీరు సమస్యలు ఎదుర్కొంటున్నారని అలాగే పక్కా రహదారి సౌకర్యం లేక అన్నీ విధాలుగా గిరిజనులు నష్టపోయారన్నారు. ఇక అటవీ ఉత్పత్తులు అమ్ముకోవడానికి జీసీసీ పాయింట్ లేదని అందువల్ల గిరిజనులు దళారుల చేతిలో మోసపోతున్నారని జీసీసీ పాయింట్ ఏర్పాటు చేయాలని తెలిప్పారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి గిరిజన గ్రామాలకు ఐటిడిఎ పరిధిలో విలీనం జరిగేలా కృషి చేయాలని గిరిజనులకు రక్షణ కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దారపర్తి సర్పంచ్ బట్నాన సన్యాసిరావు, సిపిఎం మండల పార్టీ కమిటీ సభ్యుడు ఎస్.అర్జున్, జి.సన్యాసిరావు, జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

తెర్లాం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



హత్యకు గురైన కొనారి ప్రసాద్ కుటుంబాన్ని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.రంగారావు (బేబినాయన) బుధవారం నెమలాం వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్ హత్య కావడం దారుణమని కేసు దర్యాప్తు వేగవంతం చేసి, నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని సిఐ నారాయణరావును ఆదేశించామని, అధైర్యపడవద్దని, మంచి యువకుడ్ని కోల్పోయామని అన్నారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల నాయకులు నర్సుపల్లి వెంకటనాయుడు, నెమలాం మాజీ సర్పంచ్ గేదెల వెంకటనాయుడు తదితరులు ఉన్నారు.

## పలు గ్రామాలలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఒ

లక్కవరపుకోట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త




మండలంలోని గంగుబూడి, జమ్మాదేవిపేట గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎల .కోట ఎంపిడిఒ ఎస్.అప్పారావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో మాట్లాడి వారు ఈ పనిలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇది వేసవి కాబట్టి ఎండ నుంచి ఉపశమనం పొందేలా ఉదయం 6 గంటలకి పనులు ప్రారంభించి 8 గంటల పని అయ్యేలా ప్రణాళిక బద్ధంగా చేసుకోవాలని కూలీలకు డ్రింకింగ్ వాటర్ టెంట్‌లు అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సూచించారు. రూల్స్‌కి వ్యతిరేకంగా వ్యవహరిస్తే తన దృష్టికి తీసుకురావాలని ఉపాధి కూలీలకు తెలిపారు.

## గంజాయి అక్రమ రవాణా అరికట్టడమే ప్రభుత్వ ధ్యేయం : ఎస్‌డిపిఒ

పాచిపెంట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



గంజాయి అక్రమ రవాణాను అరికట్టడమే ప్రభుత్వ ధ్యేయమని పార్వతీపురం మన్యం జిల్లా సబ్‌డివిజన్ పోలీస్ అధికారిణి అంకిత సురాన అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట పోలీస్‌స్టేషన్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మండల పరిధిలోగల మాతుమూరు, గోగడవలస సమీపంలో గల గ్రీన్‌ఫీల్డ్ రహదారి బ్రిడ్జి కింద గుర్తు తెలయని వ్యక్తులు స్విఫ్ట్ డిజైర్ కారు ఉందని పోలీసులకు సమాచారం వచ్చిందని ఈ మేరకు సాలూరు సిఐ రామకృష్ణ పాచిపెంట ఎస్.ఐ వెంకటసురేష్ అక్కడికి వెళ్ళి కారును పరిశీలించగా గంజాయి ఉందని గుర్తించారు. ఆ కారులో గంజాయి నాలుగు ప్లాస్టిక్ గోనెలతో 15362 కేజీలు దీని విలువ 15 లక్షలు రూపాయలు ఉన్నట్లు విలేకర్లకి ఆమె తెలిపారు. ఈ మూడు నెలల్లో ఇప్పటికే వెయ్యి కిలోలు గంజాయిని పట్టుకున్నట్లు ఆమె తెలిపారు. గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు అవరుకు నుంచి ఒడిశా రాష్ట్రం మీదుగా ఇతర రాష్ట్రాలకు అ్రకమ రవాణా చేస్తున్నారని వీటిని అరికట్టేందుకు ఒడిశా ఆంధ్ర బోర్డర్ చెక్‌పోస్టు పి.కోనవలస చెక్‌పోస్టు 24/7 పోలీస్ భద్రత చెక్‌పోస్టు నిర్వహిస్తున్నామని అయినప్పటికీ వేరే మార్గాల్లో గంజాయి అ్రకమ రవాణా అవుతుందనే వాడిని అరికట్టేదుకై గ్రీన్ ఫీల్డ్ రహదారి మాతుమూరు జంక్షన్ వద్ద పోలీసు చెక్‌పోస్టు ఏర్పాటు కోసం ప్రతిపాదనలు ఉన్నతాధికారులకి పంపినట్లు తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు నివారించడానికి సాలూరు ఎం.వి.ఐ ప్రసాద్, ఆరండ్‌అండ్‌బి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా జాతీయ రహదారి 26 నెంబర్‌లో కోనవలస చెక్‌పోస్టును పరిశీలించారు. ఆమె వెంట సాలూరు టౌన్ సిఐ అప్పలనాయుడు, రూరల్ సిఐ రామకృష్ణ, పాచిపెంట ఎస్.ఐ వెంకట సురేష్ పాల్గొన్నారు.

## మద్యం కొత్త రేట్లతో మందుబాబుల నెత్తిన పిడుగు

సాలూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం మమ్మల్ని నమ్మించి మోసం చేసిందని మద్యం రేట్లు పెంచి దగా చేసిందని మందుబాబులు తెగ పీలైపోతున్నారు. ఎన్నికలు ముందు కూటమి సర్కార్ అధికారంలోకి వస్తే మంచి బ్రాండ్లు అలాగే మద్యం ధరలు అందుబాటులో ఉంచుతామని హామీలు గుప్పించి తీరామాసు అధికారంలోకి వచ్చిన తరువాత వైసిపి పాలసీనే పాలవుతుందని మండి పడుతున్నారు. ఇది ఇలా ఉంచితే సిండికేట్ పుణ్యామా అని పట్టణంలో ఉన్న మద్యం షాపులు ఊరికి చివరన పెట్టడంతో ఉసూరు మంటున్నారు. అలాగే ఇప్పుడు ప్రభుత్వం క్వార్టర్‌కు పది రూపాయలు పెంచడంతో మద్యం ప్రియులు నెత్తిన పిడుగు పడినట్లుగా బాధపడుతున్నారు. అంతేకాకుండా కూటమి సరాకర్ ఏడాది కాకముందే మందు రేట్లు పెంచడంతో మున్ముందు మరింత బాదుడు తప్పేలా లేదని బెంబేలెత్తుతున్నారు. ఏదైనప్పటికీ కొత్త మద్యం పాలసీ విధానంలో లక్షలు వెచ్చించి మద్యం షాపుల లైసెన్స్‌లు దక్కించుకున్న లిక్కర్ కింగ్‌లకు అలాగే మందుబాబులకు ఒరిగింది ఏమీ లేదని కూటమి సర్కార్‌పై అసంతృప్తి పెరిగిందన్నది వాస్తవమని రాజకీయ విశ్లేషకులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## అక్రమణలో ఉన్న ప్రభుత్వ స్థలాలు రెగ్యులర్ చేస్తాం

రామభద్రపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



రామభద్రపురం ప్రైవేటు వ్యక్తుల్లో అ్రకమణలో ఉన్న ప్రభుత్వ స్థలాలు రెగ్యులర్ చేస్తామని బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్‌రావు తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సుమారు 150 గజాలు స్లఆన్ని ఉచితంగా రెగ్యులర్ చేస్తామని 150 దాటిన స్థలాలకు ప్రభుత్వం కొంత రుసుము చెల్లించి రెగ్యులర్ చేసుకోవాలని తెలిపారు. అలాగే ఇటీవల రెవెన్యూ సదస్సులో వచ్చి 60,903 ఫిర్యాదులుగాను సుమారు 6037 ఫిర్యాదులు పరిష్కరించామని మిగిలిన వాటిని కూడా పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. అనంతరం మండల రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆకుల సులోచనరాణి, డిప్యూటీ తహశీల్దార్ గిరిధర్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువుల పనురుద్ధరణకు చర్యలు చేపట్టాలి

పార్వతీపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :




జిల్లాలో చెరువుల పునరుద్ధరణకు జలవనరు శాఖ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ అన్నారు. జిల్లాలో జలవనరుల శాఖ, జీవోపాధులపై అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్ల కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జలవనరుల లభ్యత అధికంగా ఉన్నాయన్నారు. వాటిని సరైన రీతిలో పరిరక్షించుకోవడం వల్ల జలవనరులు పెరిగే, అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని ఆయన చెప్పారు. దాదాపు 187 చెరువులు వంద ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం కలిగి ఉన్నాయని, వాటిని సక్రమంగా వినియోగించడం వల్ల ప్రజలు జీవన ప్రాణాలు మెరుగు పరుచుటకు అవకాశం ఉందన్నారు. ప్రతి చెరువును జిపిఎస్ వ్యవస్థను ఉపయోగించి మ్యాపింగ్ చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఉన్న 2915 చెరువులను పక్కాగా పరిరక్షించుకోవాలని అ్రకమణలు జరగకుండా చుట్టూ ట్రెంచ్‌లు కొట్టాలని ఆయన సూచించారు. ఖరీఫ్‌లో 2.78 లక్షల ఎకరాలలోను, రబీలో 36 వేల ఎకరాలలో పంటలు వేయడం జరుగుతుందని దానిని రెట్టింపు చేయాలని ఆయన స్పష్టం చేశారు. మండలాల వరీగా జాబ్ మేళాలు నిర్వహించాలన్నారు. విశ్వకర్మ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. విడివికెలు క్లస్టర్ వారీగా ఏర్పడి సంబందిత ఉత్పత్తులు పెంచాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, పాలకొండ సబ్ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానాలు

దత్తిరాజేరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మండలంలోని గడసాం జిల్లా పరిషత్ హైస్కూల్లో పదోతరగతిలో 61 మంది విద్యార్థులకు గాను 21 మంది విద్యార్థులకు ఐదువందలకు పైబడి మార్కులు రావడానికి శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసి ఉపాధ్యాయులను రాష్ట్ర డిపిఆర్‌టియు సేవాదళ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.శ్రీను, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్న సదుద్దేశ్యంతో మరింత ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం స్టైరిల్ వారి సూచనలతో రూపొందించబడిన పదోతరగతి పరీక్ష మెటీరియల్ ప్రధాన ఉపాధ్యాయుల ద్వారా అందించడం జరిగిందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గనివాడ రామ్మూర్తి జిల్లా డిపిటిఆర్‌టియు పువ్వుల శ్రీనివాసరావు రాష్ట్ర ఉపాధ్యఓఉడు కంది వెంకటరమణ జిల్లా గౌరవాధ్యఓఉడు ఇనుమల నారాయణప్పడు ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు,అసోసియేషన్ అధ్యక్షుడు బలరాం పాల్గొన్నారు.

## తోటపల్లిలో శ్రీ చక్రతీర్థ స్నానం

గరుగుబిల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



గరుగుబిల్లి మండంలో తోటపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా బుధవారం పవిత్ర నాగావళి నదలో శ్రీ చక్రస్నానం కార్యక్రమాలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రబాత సేవ, నిత్యారాధన, విశేషహోమాలు, బాలబోగం, శ్రీచూర్ణత్సవం అనంతరం ఉదయం 9 గంటలకు శ్రీభూది సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని పల్లకిలో వేద మంత్రోచ్చరణ, మంగళవాయిద్యాలతో భక్తులు హర్షధ్వానాల మధ్య గోవింద నామ స్మరణతో తీరువీధి కార్యక్రమం జరిగింది. అనంతరం పవిత్ర నాగావళి నది దీరాన ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకాలు జరిపించిన తరువాత శ్రీ చక్రతీర్థస్నానం కార్యక్రమము ను ఆలయ ప్రదాన అర్చకులు వి.వి. అప్పలచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి.వి. సూర్యనారాయణ తెలిపారు. పవిత్ర నాగావళి నదిలో నిర్వహించి శ్రీ చక్రతీర్థ స్నానం కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు దేవస్థానం అధికారులు మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు ఉచిత ప్రసాదాలను అందజేశామని ఈవో సూర్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడిఎస్ టి.అధ్యక్షుడు ద్వారపురెడ్డి ధనుంజయరావు, ప్రదాన కార్యదర్శి డాక్టర్ డి.పారినాయుడు, సభ్యుడు మరడాన సింహచలంనాయడు, మార్కొండ పకీరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలమాంబ మూడవ వారం ఆదాయం రూ.8.79 లక్షలు

మక్కువ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

శంబర పోలమాంబ మూడవ వారం ఆదాయం దర్శన టిక్కెట్లు, లడ్డు ప్రసాదం, పులిహోర ప్రసాదం, అన్నదాన విరాళాలు, కేశఖండనకు సంబందించిన ఒమత్తం ఎనిమిది లక్షల 79 వేల ఎనిమిది వందల ఏడు రూపాయలు వచ్చిందని ఆలయ కార్యనిర్వాహక అధికారి వి.వి సూర్యనారాయణ తెలిపారు. కథ ఏడాది 9.85 లక్షలు వచ్చిందని గత ఏడాది కంటే ఈ ఏడాది 1,6,000 ఆదాయం తక్కువ వచ్చిందని ఆయన తెలిపారు.

## ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను రైతులు సద్వినియోగం పరుచుకోవాలి

గరివిడి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



భూమి ఉన్న ప్రతి రైతుకు ఒక ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను అందిస్తున్న దృష్ట్యా రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గరివిడి మండల వ్యవసాయ అధికారి వి.శైలజ కోరారు. వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకుని రావటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కేంద్ర రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ, రాష్ట్ర వ్యవసాయశాఖ సమన్వయంతో చేపడుతున్న బృహత్తర కార్యక్రమాన్ని రైతాంగం వినియోగించుకోవాలన్నారు. మండలంలోని గెడ్డపువలస గ్రామంలో జరిగిన సమావేశంలో రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్యపై ఆమె అవగాహన కల్పించారు.

## వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

చీపురుపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



ఉపాధి హామీ కూలీలు పనులు చేసే ప్రాంతంలో వడ దెబ్బలు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చీపురుపల్లి ఉపాధి హామీ పివో ఎంపిడివో ఐ.సురేష్ అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి మండల అలజంగి, చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం సమీపంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన తన బృందంతో పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీతో ఆయన మాట్లాడుతూ రానున్నది వేసవి కాలం కాబట్టి ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జాబ్‌కార్డు కలిగిన మండలంలోని గల వేతనదారులంతా పనిలోకి రావాలని ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఉపాధి హామీ ఎపివో ఆదిబాబు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట సంఖ్య పొందాలంటే ఆధార్ లింక్ ఉన్న ఫోన్ నెంబర్ తప్పనిసరి

పాచిపెంట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



రైతుల విశిష్ట సంఖ్యలో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాల వద్ద ప్రతిర ఐతు తన విశిష్ట సంఖ్యను పొందాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో బుధవారం కర్రివలస, విశ్వనాథపురం రైతు సేవా కేంద్రాలలో రైతుల విశిష్ట సంఖ్య నమోదు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ సిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ ఎరువులు వత్తనాఉల పంటల బీమా పంట రునాలు సున్నా వడ్డీ పథకాలు వంటి అన్ని వ్యవసాయ పథకాలు పొందాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలకు వెళ్ళి రిజిస్ట్రేషన్ చేసుకుని విశిష్ట సంఖ్యను పొందాలని కోరారు. చాలా మంది రైతులకు ఆధార్‌తో అనుసంధానించబడిన ఫోన్ నెంబర్లు లేవని రైతులు తప్పనిసరిగా మీసేవ సెంటర్లకు లేదా ఆధార్ సెంటర్‌కి వెళ్ళి తమ మొబైల్ నెంబర్‌ను ఆధార్‌తో అనుసంధానం చేసుకుని తమ వన్‌బి ఆధార్ నెంబర్లును తీసుకుని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని ఒకటి రండు నిముషాలతో విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ పూర్తవుతుందన్నారు. కాబట్టి రైతులు తమ బాధ్యతగా రైతు సేవా కేంద్రాలకు వెళ్ళాలని ఆయన కోరారు. ఈ కార్యక్మంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్ కృష్ణ, మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

## ఉల్లాస్ శిక్షణా కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష

లక్కవరపుకోట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



మండలంలోని మహిళా సమాఖ్య సభ్యులు ఆధ్వర్యంలో 100 రోజుల కార్యక్రమం ఉల్లాస్ శిక్షణపై బుధవారం ఎల ?కోట మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యలయంలో జిల్లా అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి సోమేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఉల్లాస్ శిక్షణా కార్యక్రమాల పర్యవేక్షణ బేస్ లైన్ సర్వేప్రీ ఇంపాక్ట్ తరగతుల నిర్వహణపై డిడిఎ సోమేశ్వరరావు, వాలంటీర్లతో మాట్లాడి తెలుసుకున్నారు. ఇంకా ఈ సమావేశంలో మార్చి 30వరకు జరిగే ఈ తరగుతుల్లో ఎక్కువ మంది నిరక్షరాస్యులని అక్షరాస్యులు గా తీర్చిదిద్దాలని వాలంటీర్లకి డిడి సూచించారు. ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ ఏపీవో లక్ష్మి, ఎంఎల్ఒ హరీష్, ఏపిఎం గీత, ఎపిఎం శ్రీనివాసరావు, సిపిలు డిఓఎలు పాల్గొన్నారు.

## ఎంవిజిఆర్ కళాశాలలో అవగాహన ఒప్పంద కార్యక్రమం

విజయనగరం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



విద్యార్థుల సంసిద్ధతను పెంపొందించేందుకు బుధవారం మహారాజా విజయరామ గజపతిరాజు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సెంట్రల్ టూల్ రూమ్ అండ్ ట్రైనింగ్ సెంట్రల్, భువనేశ్వర్ అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగింది. విద్యార్థులను ఆచరణాత్మక నైపుణ్యతతో సన్నదం చేసేందుకు పరిశ్రమ-ఆధారిత నైపుణ్య శిక్షణ, ఇంటర్న్‌షిప్ అవకాశాలు, సాంకేతిక నిపుణుల శిక్షణ కార్యక్రమాలు అందించడం ఈ అవగాహన ఒప్పందం ముఖ్య లక్ష్యం. కళాశాల ప్యాకల్టీని సిటిటిసి, అభివృద్ధిలో నిమగ్నం చేసేందుకు అనుమతిస్తుందని, ప్యాకల్టీ రీసెర్చ్ సబ్‌కల్టిస్‌ను కూడా సులభతరం చేస్తుందని పేర్కొన్నారు. అవగాహన ఒప్పందం కార్యక్రమానికి రెండు సంస్థల నుంచి గౌరవ ప్రదానమైన ప్రతినిధులు హాజరయ్యారు. ఎంవిజిఆర్ కళాశాల డైరెక్టర పి.ఎస్.సీతారామరాజు ఒప్పందంపై సంతకం చేయగా సిటిటిసికి సీనియర్ ఇంజనీరు, హెడ్ ఎఐ విభాగం డాక్టర్ రీతు మైత్రీ ఎంవిజిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, మెకానికల్ విభాగం హెచ్ఒడి డాక్టర్ రవికుమార్ ప్రాతినిధ్యం వహించారు. సివిల్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్ విభాగాలకు చెందిన ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిల్లలు పెరుగుదలపై అంగన్వాడీలు శిక్షణ

పాచిపెంట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



పాచిపెంట మండలంలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలకు మండల కేంద్రమైన పాచిపెంట వెలుగు కార్యాలయంలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ పి.డి కనకదుర్గ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు 0-5 లోపల పిల్లలు ఎత్తు ఏ విధంగా తియాలి, బరువులు ఏ విధంగా తీయాలి పెరుగుదల పర్యవేక్షణ మీద శిక్షణ విజయ వాహిని చారిటబుల్ పౌండేషన్ వారిచే ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో సిడిపిఒ బొత్స అనంతలక్ష్మి జిల్లా పొగ్రాం అధికారి పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
బొబ్బిలి బ్రాంచ్, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు, బొబ్బిలి, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 7995565173

వాహనం ఇ-వేలం ప్రకటన

బ్యాంక్ ఆఫ్ బరోడా, బొబ్బిలి బ్రాంచ్ వారు స్వాధీనం చేసుకున్న వాహనములను "అక్కడ ఏమి ఉన్నదో అదే, అక్కడ ఏదైతే ఉన్నదో అదే మరియు తిరిగి సంప్రదింపులు లేని పద్ధతిలో" ఇ-వేలం నిర్వహిస్తున్నారు. వాహనముల వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు : శ్రీమతి మర్రపు చిన్నమ్మడు (శ్రీ మర్రపు త్రిమూర్తులు (లేటు) గారి లీగల్ ప్రతినిధి), భర్త : ఎమ్. త్రిమూర్తులు (లేటు), రామాలయం వీధి, కొరటం గ్రామం, తెర్లాం మండలం, విజయనగరం - 535126, ఆంధ్రప్రదేశ్. శ్రీమతి వాసిరెడ్డి స్వాతి (శ్రీ మర్రపు త్రిమూర్తులు (లేటు) గారి లీగల్ ప్రతినిధి), తండ్రి : ఎమ్. త్రిమూర్తులు (లేటు), రామాలయం వీధి, కొరటం గ్రామం, తెర్లాం మండలం, విజయనగరం - 535126, ఆంధ్రప్రదేశ్. శ్రీ మర్రపు ఉపేంద్ర కుమార్ (శ్రీ మర్రపు త్రిమూర్తులు (లేటు) గారి లీగల్ ప్రతినిధి), తండ్రి : ఎమ్. త్రిమూర్తులు (లేటు), రామాలయం వీధి, కొరటం గ్రామం, తెర్లాం మండలం, విజయనగరం - 535126, ఆంధ్రప్రదేశ్.
వాహనం మోడల్ : NISSAN MAGNITE TURBO CVT XV PRE
రిజిస్ట్రేషన్ నెం : AP 39 MY 3697 (Mfg Year : 2022)
రిజర్వ్ ధర ఫిక్స్‌డ్ : రూ.5,20,000/-, ధరావత్తు : రూ.52,000/-, బిడ్ పెంపుదల: రూ.5,000/-

ఆసక్తి గల బిడ్డర్లు ధరావత్తును బ్యాంక్ ఆఫ్ బరోడా, ఖాతా నెం.41720015181219, పేరు : బ్యాంక్ ఆఫ్ బరోడా, న్యూ ఇంటర్మీడియరీ అకౌంట్, బొబ్బిలి బ్రాంచ్, IFSC Code- BARB0BOBBIL (5వ అక్షరం సున్న)నకు బిడ్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించే ముందు చెల్లుబాటు అయ్యే విధంగా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ రూపంలో జమ చేయవలెను.
వాహనం తనిఖీ ప్రదేశం : తేది.13.02.2025 నుండి 18.03.2025 వరకు ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు, మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర యార్డ్, కొమ్మాది, విశాఖపట్నం (సంప్రదించు నెం.9394123457)
వేలం తేది & సమయం & ప్రదేశం : తేది.20.03.2025 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు https://bob.auctiontiger.net నందు వేలం జరుగును. ఏ సందర్భంలోనైనా, ఎట్టి కారణం చూపకనే వేలం రద్దు చేయుటకు గాని, పొడిగించుటకు గాని బ్యాంక్ వారికి అధికారం కలదు.
బిడ్ సమర్పించు తేది : తేది.13.02.2025న ఉ॥11.00 గం॥ల నుండి తేది.20.03.2025న మ॥ 01.00 గం॥ వరకు. మరిన్ని వివరాలకు బ్రాంచ్ హెడ్: శ్రీ విజయ్, మొబైల్ నెం. 9494439818 నందు సంప్రదించగలరు. వెబ్‌సైట్:https://bob.auctiontiger.net మరియు www.bankofbaroda.in
గమనిక : R.T.O.తో రిజిస్ట్రేషన్ బదిలీకి సంబంధించి అన్ని కాస్ట్స్ మరియు ఖర్చులు బిడ్డర్లు భరించవలెను.

తేది : 10-02-2025, ప్రదేశం: విజయనగరం
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

# 'తండేల్' సక్సెస్ మీట్

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి మ్యూజికల్ బ్లాక్ బస్టర్ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. భారీ అంచనాలతో ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై



ఈ చిత్రం అన్ని చోట్ల దుల్లగొట్టే రెస్పాన్స్‌తో బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని సొంతం చేసుకుంది. ప్రేక్షకులు, అభిమానులు, విమర్శకులు సినిమాపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించిన 'తండేల్‌ఖి హౌస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా టీం 'తండేల్' లవ్ సునామీ సెలబ్రేషన్స్‌ని గ్రాండ్‌గా నిర్వహించారు. కింగ్ అక్కినేని నాగార్జున ఈ వేడుక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్మాత అశ్వినీదత్ స్పెషల్ గెస్ట్‌గా పాల్గొన్నారు. ఈ వేడుకలో నాగచైతన్య, శోభితా దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. 'తండేల్' లవ్ సునామీ సెలబ్రేషన్స్‌లో కింగ్ అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, సక్సెస్‌మీట్‌కి వచ్చి చాలా రోజులౌతుంది. చాలా సంతోషంగా వుంది. అరవింద్ కథ విని చందూ మొండేటితో తీద్దామన్నా వేళావిశేషం, దేవిశ్రీ మ్యూజిక్, బన్నీవాసు టీంని సెట్ చేసిన వేళా విశేషం, నాగచైతన్య శోభితని పెళ్లి చేసుకున్న వేళావిశేషం, ఇవన్నీ బావున్నాయి. 'తండేల్' సక్సెస్ చూస్తుంటే ఎంతో ఆనందంగా వుంది. ఫెబ్రవరి 7న సినిమా రిలీజ్ అయినప్పుడు ఢిల్లీలో వెళ్లాం. ప్రధాని మోడీని కలిశాం. అప్పుడు నా దగ్గర ఫోన్ లేదు. చైతు ఫోన్ చుద్దామంటే తను త్వరగా బయటికివెళ్ళాడు. బయటకి రాగానే కంగ్రాట్స్ డాడీ అని ఒక ఫోన్‌కాల్ వచ్చింది. ఫ్యాన్స్ నుంచి వరుసగా కంగ్రాట్స్ మెసేజ్‌లు వచ్చాయి. అప్పుడు అర్థమైయింది మా కన్నా మా శ్రేయోభిలాషులు ఎంత ఆనందం పడుతున్నారో అని. అందుకే అన్నాను చాలా రోజులైయింది సక్సెస్ మీట్‌కి వచ్చి అని. అరవింద్ కథ విని దాన్ని లవ్ స్టోరీగా చేసి అద్భుతమైన టీంని సెట్ చేసి సినిమాని చేయడం అంత ఈజీకాదు. కానీ అరవింద్ చేశారు. థాంక్ యూ సో మచ్. ఇండియాలో ఫస్ట్ 100 కోట్ల క్లబ్ ప్రొడ్యూసర్ అరవింద్. గజనీ సినిమాతో ఆ రికార్డ్ అందుకున్నారు. 100 పెర్సెంట్ లవ్, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఇప్పుడు తండేల్.. మూడు సూపర్ హిట్లు.. ఒకటికి మించి ఒకటి ఇచ్చిన అరవింద్‌కి థాంక్ యూ. బన్నీవాసు అందరినీ కన్విన్స్ చేసి సినిమాని అద్భుతంగా మలిచి రిలీజ్ చేయడంలో ఆయన సపోర్ట్ చాలా గొప్పది. చందు అంటే నాకు చాలా ఇష్టం. చైతులో నటుడ్ని బయటికి తీసుకొచ్చాడు. ఇందులో లాస్ట్ బిట్ సోల్ అఫ్ ది ఫిల్మ్. అదే కాదు ప్రతి సన్నీవేశం అద్భుతంగా మలిచాడు. వి లవ్ యూ చందు. దేవి నా ఫేవరేట్. బుజ్జితల్లి సాంగ్ అవుట్ స్టాండింగ్ హిట్. మై రాక్ స్టార్. సాయి పల్లవి గురించి ఎంతచెప్పినా తక్కువే. ఆమెలో ఇన్నోసెన్స్ బుజ్జితల్లిలో కనిపించింది. సినిమాలో పని చేసిన అందరికీ కంగ్రాట్స్. చైతు రెండేళ్ళు ఈ క్యారెక్టర్ కోసమే డెడికెటడ్‌గా వున్నాడు. చాలా ట్రాన్స్ఫర్ అయ్యాడు. షూటింగ్ ఎక్కడ చేస్తున్నారు అంటే సముద్రంలో అని చెప్పాడు. ఎలా వుంది అంటే చాలా కష్టంగా వుంది.

# యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ 'లైలా'

మాస్ కా దాస్ విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ లైలా ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో విశ్వక్సేన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**లేడీ గెటప్ చేయాలనే కోరిక మీకు ముందు నుంచి ఉండదని విన్నాం?**

ఆర్టిస్ట్‌గా కొన్ని పాత్రలు చేయాలని ప్రతి నటుడికి ఉంటుంది. భామనే సత్య భామనే, మేడం, చిత్రం భళారే విచిత్రం, రెమో సినిమాలు చూసినప్పుడు ఆర్టిస్టుగా ఇలాంటి గెటప్ చేయాలని ఉండేది. అలాగే ఆడియన్స్ ఇప్పుడు కొత్త కథలని, థీమ్స్‌ని కోరుకుంటున్నారు. ఇలాంటి సినిమాలురాక దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతుంది. ఈ జనరేషన్‌లో ఒక హీరో అమ్మాయి పాత్ర వేయడం గత 20 ఏళ్లుగా మనం చూడలేదు. ఆ లోటుని భర్తీ చేయాలని ఒక మంచి కథ రావడంతో ఈ సినిమా చేయడం జరిగింది.

**సోను మోడల్ లైలా ఈ రెండు క్యారెక్టర్స్‌లో మీకు ఇష్టమైనది?**

డెఫినెట్‌గా లైలా. కానీ సోను క్యారెక్టర్ కూడా మీరు ఫాన్స్ అయిపోతారు. ట్రైలర్లు పబ్లిసిటీలో లైలా డామినేట్ చేస్తుంది. స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు మాత్రం సోను క్యారెక్టర్‌ని కూడా చాలా ఇష్టపడతారు. ఫస్ట్ హాఫ్‌లో సోను మోడల్ లైఫ్ స్టైల్‌ని తన క్యారెక్టర్‌ని చాలా ఎంజాయ్ చేస్తారు.

**అసలు సోను లైలాగా మారడానికి కారణమేమిటి?**

ఒకటి కాదు మొత్తం మూడు ప్రాబ్లమ్స్ వస్తాయి. ఆ మూడు ప్రాబ్లమ్స్ నుంచి బయటపడడానికి లైలాగా మారుతాడు. అది ఏంటనేది మీరు బిగ్ స్క్రీన్ మీద చూడాలి.

**ట్రైలర్లో ఎక్కువ అడల్ట్ కంటెంట్ కనిపిస్తుంది?**

అడల్ట్ కాదండి. ఇది యూత్ ఫుల్ కంటెంట్. అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైనర్.

**ఈ కథ విన్నప్పుడు మీ ఇనిషియల్ ఇంప్రెషన్ ఏంటి?**

కథ చెప్పినంత సేపు విపరీతంగా ఎంజాయ్ చేశాను. ఇలాంటి నవ్వులు జనాలకి ఎందుకు ఇవ్వకూదని అనిపించింది. ఇప్పటివరకు చేసిన సినిమాలన్నీ చాలా సీరియస్ గానే వింటాను. కానీ ఈ కథ విన్నప్పుడు మాత్రం చాలా ఎంజాయ్ చేశాను.

**మీరు కాంపౌండ్ కామెంట్ విషయంలో ఇచ్చిన సమాధానం గురించి చిరంజీవి గారు ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ప్రస్తావించడం ఎలా అనిపించింది?**

నాకు చాలా ముచ్చటేసింది, నేను అక్కడితో అది ఎండ్ అయిపోయింది అనుకున్నాను. కానీ నా ఉద్దేశాన్ని చిరంజీవి కూడా ప్రస్తావించడం చాలా ఆనందంగా అనిపించింది. అందరం అందర్నీ సపోర్ట్ చేసుకోవాలి.

**ఈ సినిమాకి లిరిక్స్ రాయడం ఎలా అనిపించింది?**

మొహమాటం ఏమీ లేదు. నేను రాస్తాను. బాగుంటే పెట్టుకోండి అని డైరెక్టర్‌తో చెప్పాను. ఆయనకి పెట్టడం జరిగింది.

**లైలా గెటప్‌లో మిమ్మల్ని చూసి ఇంట్లో వాళ్ళు సర్ప్రైజ్ అయ్యారని విన్నాం?**

వాళ్లు చాలాఎంజాయ్ చేశారు. నువ్వులు వెక్కిరింతలు అన్నీ జరిగాయి. ఇంట్లో వాళ్ళ ఎంటర్టైన్మెంట్ వేరు. (నవ్వుతూ) మా అత్త, మమ్మీ మ్యాచింగ్ చీరలు కట్టుకొని వచ్చారు.




# 'శారీ' ట్రైలర్ లాంచ్

విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ లేటెస్ట్ మూవీ శారీ లాగ్ లైన్: టూ మచ్ లవ్ కెన్ బి స్కేరీ. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో, ఆర్జీవిఆర్వి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై ప్రముఖ వ్యాపారవేత్త రవి శంకర్ వర్మ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మరియు మళయాళ భాషల్లో ఈ చిత్రాన్ని 2025 ఫిబ్రవరి 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరో హీరోయిన్లుగా పలు నిజజీవిత



సంఘటనలఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా శారీ మూవీ రూపొందుతోంది. ఆర్‌జివి డెన్‌లో శారీ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ మాంగో మీడియా ద్వారా విడుదల చేసారు. దర్శక, నిర్మాత రాంగోపాల్ వర్మ తన ఎమోషనల్ వాయిస్‌తో సోషల్ మీడియాలో ఏవరెవరో ముక్కుమొహం తెలియని వాళ్ళతో పరిచయాలు పెంచుకుని, వాళ్ళ బ్యాక్ గ్రౌండ్ గాని, ఫోర్ గ్రౌండ్ గాని, ఏమి తెలియకుండా నమ్మేయడంతో ఎదురయ్యే ప్రమాదాలు, భయంకర సంఘటనలు, మనం చాలాచాలా విన్నాం! చూసాం!అలాంటి నిజజీవిత ఘటన ఆధారంగా తీసిన సినిమా ఈ శారీ. నిర్మాతరవిశంకర్ వర్మ మాట్లాడుతూ, మా శారీ చిత్రంలోని టీజర్, ఐవాంట్ లవ్ అండ్ ఎగిరే గువ్వ లాగా రెండులిరికల్ సాంగ్స్ విడుదల చేసాము.

# 28న 'అగత్యా'

ట్యాలెంటెడ్ హీరో జీవా, యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఫాంటసీ హారర్ థ్రిల్లర్ 'అగత్యా'. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, వామిండియా బ్యానర్స్ పై ఇషారి కే గణేష్, అనీష్ అర్జున్ దేవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రముఖ గీత రచయిత పా.విజయ్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంతో పాటు మంచి థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో రాశీఖన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా మేకర్స్ సినిమా ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. సుమారు 120 సంవత్సరాల క్రితం బ్రతికిన ఆత్మలని మీరు ఇప్పుడు కలుసుకోబోతున్నారు. అనే వాయిస్‌తో మొదలైన ట్రైలర్ అద్భుతమైన విజువల్స్‌తో సర్ ప్రైజ్ చేసింది. సినిమా కాన్సెప్ట్, హారర్ ఫాంటసీ ఎలిమెంట్స్, బ్యాక్ డ్రాప్ నెవర్ బిఫోర్ ఎక్సపీరియన్స్ అందించాయి. జీవా, అర్జున్ సర్జా ఎక్స్ ట్రార్డినరీ ఫెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నారు. రాశీఖన్నా ప్రజెన్స్ చాల ఇంట్రిగ్యుటింగ్‌గా వుంది. దర్శకుడు పా.విజయ్ యూనిక్ కాన్సెప్ట్‌తో థ్రిల్ చేయబోతున్నాడని ట్రైలర్ ప్రామిస్ చేస్తోంది. యువన్ శంకర్ రాజా బీజీఎం మరో హైలెట్. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఫాంటసీ హారర్ ఎలిమెంట్స్‌ని మరింత ఎలివేట్ చేసింది. దీపక్ కుమార్ పాఢి కెమరా వర్క్ కట్టిపడేసింది. నిర్మాణ విలువలు టాప్ క్లాస్‌లో వున్నాయి. అవేంజర్స్ తరహాలో ప్రేక్షకులను వేరే ప్రపంచానికి తీసుకెళ్లే ఫాంటసీ థ్రిల్లర్ 'అగత్యా'. ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ ఎక్సపీరియన్స్‌ను అందిస్తుంది. సినిమాను చూసే ప్రతి ఒక్కరికీ సరికొత్త అనుభూతిని అందిస్తుంది అని మేకర్స్ తెలియజేశారు. ఈ చిత్రంలో ఎడ్వర్డ్ సోన్నెన్‌బ్లిక్, యోగి బాబు, విటివి గణేష్, రెడిన్ కింగ్స్లీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్టార్ కంపోజర్ యువన్ శంకర్ రాజా ఈ సినిమాకి బ్లాక్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు, పాటలన్నీ చార్ట్ బస్టర్ అయ్యాయి. దీపక్ కుమార్ పాఢి డీవోపీగా పని చేసిన ఈ సినిమాకి షాన్ లోకేష్ ఎడిటర్. ట్రైలర్‌తో అంచనాలు పెంచిన 'అగత్యా' ఫిబ్రవరి 28, 2025న తమిళం, తెలుగు, హిందీ భాషలలో పాన్ ఇండియా రిలీజ్ కానుంది. నటీనటులు: జీవా, అర్జున్ సర్జా, రాశీఖన్నా, ఎడ్వర్డ్ సోన్నెన్‌బ్లిక్, యోగి బాబు, విటివి గణేష్, రెడిన్ కింగ్స్లీ, సాంకేతిక బృందం: రచన, దర్శకత్వం: పా. విజయ్ బ్యానర్స్: వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, వామిండియా నిర్మాతలు: డాక్టర్ ఇషారి కే గణేష్, అనీష్ అర్జున్ దేవ్ సంగీతం: యువన్ శంకర్ రాజా ఎడిటర్: షాన్ లోకేష్, పీఆర్వో: వంశీ శేఖర్.



# 'బద్మాషులు' నుంచి టీజర్

బాలకృష్ణ, డి.రామ శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఈ సినిమా ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ టీజర్‌ని లాంచ్ చేశారు. టీజర్ అవుట్ అండ్ అవుట్ హిలేరియస్ ఎంటర్ టైన్మెంట్‌ని ప్రామిస్ చేసింది. మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ పాత్రలు విశే



షంగా అలరించాయి. రూరల్ రూటెడ్ కథ, కథనం, కామెడీ చాలా ఆర్గానిక్‌గా వున్నాయి. డైరెక్టర్ శంకర్ చేగూరి టేకింగ్ చాలా రిఫ్రెషింగ్‌గా వుంది. టీజర్ సినిమాపై మంచి బజ్‌ని క్రియేట్ చేసింది. టీజర్ లాంచ్‌కు చీఫ్ గెస్ట్‌గా హాజరైన హీరో రాగ్ మయూర్ మాట్లాడుతూ, చీఫ్ గెస్ట్‌గా కాదు ఒక మంచి ఫ్రెండ్‌గా వచ్చాను. మహేష్ అంటే నాకు చాలాఇష్టం. తనది వండర్ ఫుల్ జర్నీ. విద్యసాగర్ మంచి నటుడు. రూటెడ్ డ్రామాలకి మంచి డిమాండ్ వుంది. ఆడియన్స్ చాలా రిలేట్ చేసుకుంటున్నారు. సినిమా బండి, సివరపల్లిలోని వైబ్ బద్మాషులు టీజర్‌లో కనిపించింది. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. టీజర్ చాలా ఆర్గానిక్ అండ్ ఫన్నీగా వుంది. ప్యూర్ కామెడీ వుంది. ఈ సినిమా పెద్దసక్సెస్ కావాలని కోరుకుంటున్నాను అన్నారు. యాక్టర్ రచ్చరవి మాట్లాడుతూ, ఇది మన ఊరి కథ. ఇందులో పాత్రలు చాలా సహజంగా వున్నాయి. డైరెక్టర్ ఊర్లో వున్న రియల్ క్యారెక్టర్స్ తో సినిమా చేసినట్లుగా అనిపించింది. ఇలాంటి సినిమాని సపోర్ట్ చేయడనికి ముందుకు వస్తాను. బద్మాషులకు అందరి తరపున సపోర్ట్ ఉంటుందని కోరుకుంటున్నాను. డైరెక్టర్ శంకర్ చేగూరి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. రాగ్ మయూర్, రచ్చ రవి అన్నకి థాంక్ యూ సో మచ్. టీజర్ మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది. టీజర్ జస్ట్ ఒక ఫ్లేవర్ మాత్రమే. సినిమా అవుట్ అండ్ అవుట్ కామెడీ. చాలా ఆర్గానిక్ కామెడీ ఉటుంది. చాలా క్లీన్ ఎంటర్ టైనర్. మీరు ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. మహేష్ చింతల, విద్యాసాగర్ ఈ కథకు యాప్ట్ గా చేశారు. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను అన్నారు. యాక్టర్ మహేష్ చింతల మాట్లాడుతూ, రాగ్‌మయూర్, రచ్చ రవి అన్నకి థాంక్ యూ సోమచ్.




# 'బ్రహ్మ ఆనందం' ప్రీ రిలీజ్ వేడుక

మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హ్యాట్రిక్ హిట్ల తరువాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి 'బ్రహ్మ ఆనందం' అనే చిత్రం రాబోతోంది. ఈ చిత్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీమతి సావిత్రి,శ్రీ ఉమేష్ కుమార్ సమర్పణలో రూపొందించిన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు ఆర్‌విఎస్ నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. విజయవంతమైన నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా ఈ సినిమాను భారీ ఎత్తున నిర్మించారు. ఈ చిత్రం ఫిబ్రవరి 14న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. నాగ్ అశ్విన్, అనిల్ రావిపూడి వంటి దర్శకులు ఈ కార్యక్రమంలో సందడి చేశారు. ఈ ఈవెంట్‌లో..మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, 'సినిమాను తీయడం ఎంత ముఖ్యమో, మంచి టైంకి రిలీజ్ చేయడం, ప్రమోట్ చేయడం చాలా ముఖ్యం. ఈ మధ్య కాలంలో అనిల్ రావిపూడి సంక్రాంతికి వస్తున్నాం సినిమాను చక్కగా ప్రమోట్ చేశాడు. రాజా రవీంద్ర ఈ బ్రహ్మ ఆనందం సినిమా గురించి చెప్పాడు. హీరోలు దొరకడం లేదు.. ప్రమోషన్స్ కాస్త డల్‌గా ఉన్నాయ్ అని చెప్పాడు. నేను వస్తాను అని వెంటనే బ్రహ్మానందంకు ఫోన్ చేసి చెప్పాను. ప్రతీ దానికి, ప్రతీ చోటా చిరంజీవి కనిపిస్తున్నాడని అంతా అనుకున్నా సరే. నాకున్న ఇమేజ్, గుడ్ విల్ వాడి ఇతర సినిమాల్ని ప్రమోట్ చేస్తాను. నా మిత్రుడు బ్రహ్మానందం గురించి అయితే నేను కచ్చితంగా వస్తాను. చంటబ్బాయ్ పాట షూటింగులో నేను బిజీగా ఉన్నప్పుడు.. ఓ వ్యక్తి విజిల్స్ వేస్తూ నానా హంగామా చేశాడు. అత్తిలి లెక్చరర్ అండి అని జంధ్యాల గారు చెప్పారు. వెంటనే అతడ్ని పిలిచి మాట్లాడాను. మిమిక్రీ కూడా చేస్తాడని తెలిసి సాయంత్రం రమ్మని అన్నాను. అలా ప్రతీ రోజూ సాయంత్రం వచ్చేవాడు. రన్నింగ్ కారెక్టర్ అని జంధ్యాల బ్రహ్మానందంకి పాత్ర ఇచ్చి చాలా ఏడ్పించాడు. అలా మా స్నేహం మొదలైంది. ఇంత టాలెంట్ ఉన్న ఈ వ్యక్తి ఇక్కడే ఉండిపోకూడదని అనుకున్నాను. మద్రాస్‌కు తీసుకెళ్తే ఈ టాలెంట్‌ను అందరూ వాడుకుంటారు అని అనుకున్నాను. బ్రహ్మ నందంను ఇంటికి తీసుకెళ్తే నా తమ్ముళ్లు వింతగా చూశారు. నాతో పాటు బ్రహ్మానందంను ప్రతీ చోటకు తీసుకెళ్లేవాడ్ని. బ్రహ్మానందుకు నేను అంబాసిడర్, ఏజెంట్‌ను అయి ప్రమోట్ చేశాను. అలా మొదలైన బ్రహ్మనందం ప్రయాణం నేటికి ఏ స్థాయికి వెళ్లిందో అందరికీ తెలిసిందే. బ్రహ్మానందం తన కొడుకుతో కలిసిచేసిన ఈ బ్రహ్మ ఆనందం మూవీని అందరూ ఆదరించాలి. ఈ మూవీని తీసిన నిఖిల్, నిర్మాత రాహుల్‌కు ఆల్ ది బెస్ట్. రఘు బాబు, వెన్నెల కిషోర్, రాజీవ్ కనకాల వంటి వారు నటించడంతో పరిపూర్ణత చేకూరినట్టు అయింది. ప్రియ, ఐశ్వర్య, దివిజలకు ఆల్ ది బెస్ట్. ఇలాంటి చిత్రాలను ఆదరించండి. ఇలాంటి వేడుకకు నన్ను పిలిచిన నా సోల్ మేట్ బ్రహ్మానందంకు థాంక్స్. ఫిబ్రవరి 14న ఈ చిత్రం పెద్ద హిట్ అవుతుంది. నీకు (బ్రహ్మానందం) పుత్రోత్సాహం కలుగుతుంది. నేను ఎలాగైతే పుత్రోత్సాహాన్ని పొందుతున్నానో.. నువ్వు (బ్రహ్మానందం) కూడా అంతే పుత్రోత్సాహాన్ని పొందుతావు' అని అన్నారు. బ్రహ్మానందం మాట్లాడుతూ, 'నిర్మాత రాహుల్‌కు ఎంతో ప్యాషన్ ఉంది. సినిమాను ఎలా తీయాలా? అని నిత్యం ఆలోచిస్తూనే ఉంటాడు. అలాంటి వ్యక్తులతో పని చేయడం నాకు గర్వంగా అనిపిస్తోంది. డైరెక్టర్ నిఖిల్ ప్రారంభంలో నన్ను, రఘుబాబు, రాజీవ్ కనకాల వంటి వాళ్లను చూసి కాస్త తడబడేవాడు. బేవర్స్ తాత, ఎడమెంట్ మనవడు కలిసి చేసే ప్రయాణమే ఈ మూవీ. ఈ కథను నిఖిల్ ఎంతో అద్భుతంగా రాసుకున్నాడు. అంతే అద్భుతంగా తీశాడు. వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ మూవీని రిలీజ్ చేస్తున్నామన్నారు.



# 'తల' ప్రీ రిలీజ్ ఈవెంట్

దీపా ఆర్ట్స్ బ్యానర్ పై శ్రీనివాస్ గౌడ్ నిర్మాణంలో అమ్మ రాజశేఖర్ దర్శకత్వం వహించిన సినిమా తల. అమ్మ రాజశేఖర్ తనయుడు అమ్మ రాగిన్ రాజ్ ఈ చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నాడు. అంకిత నస్కర్ హీరోయిన్. రోహిత్, ఎస్తేర్ నోరన్హా, ముక్కు అవినాష్, సత్యం రాజేష్, అజయ్, విజ్జి చంద్ర శేఖర్, రాజీవ్ కనకాల, ఇంద్రజ ఇతర కీలక పాత్రల్లో నటించారు. శ్యామ్ కే నాయుడు సినిమాటోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి ధర్మతేజ సంగీత దర్శకుడు. ఈ నెల 14న విడుదల కాబోతోన్న తల మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన దర్శకుడు విఎన్ ఆదిత్య మాట్లాడుతూ, పాత తరంలో తల తాకట్టుపెట్టైనా పిల్లలను ప్రయోజనకులను చేయాలంటారు. అమ్మ రాజశేఖర్ మాస్టర్ తల పెట్టి కొడుకును మంచి హీరోను చేశాడు. టైటిల్ తల అన్నప్పుడు తమిళ్‌లో తల అంటే వేరే అర్థం కదా అంటే కాదు తెలుగులో తల అనే అర్థం అన్నారు. గ్లింప్స్ బావున్నాయి. రాగిన్ రాజ్ బాగా ఆకట్టుకున్నాడు. మంచి ఫ్యూచర్ ఉందని అర్థం అవుతుంది. తెలిసిన ఆర్టిస్టులున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ధర్మతేజ పాటలు ఎక్స్ లెంట్‌గా చేశారు. ఈ 14న విడుదల కాబోతోన్న ఈ మూవీ సూపర్ సక్సెస్ కావాలని కోరుకుంటున్నా అన్నారు. నటుడు ప్రభాకర్ మాట్లాడుతూ, తల సినిమా ఫిబ్రవరి 14న థియేటర్స్‌లో విడుదలవుతోంది. ఈ చిత్రాన్ని పెద్ద హిట్ చేసి మీ అందరూ మా అమ్మ రాజశేఖర్ ఫ్యామిలీకి, అమ్మ రాగిన్‌కు మంచి గిఫ్ట్ ఇవ్వాలని, రాగిన్ కల నిజం కావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా తల సినిమా తర్వాత అమ్మ రాజశేఖర్ మీరు తలెత్తుకుని తిరగాలని కోరుకుంటున్నాను. అమ్మా నాన్నను ఎలా మర్చిపోరో.. తెలుగు ప్రేక్షకులు రాజశేఖర్‌ని అలా మర్చిపోరు. మీరెప్పుడూ మా ఫ్యామిలీస్‌తో ఉంటారు. ఎన్నో షోస్‌లో మీ జడ్జిమెంట్ ద్వారా, బిగ్ బాస్ ద్వారా అందరికీ గుర్తుంటారు. నేనూ మా అబ్బాయిని హీరోగా పరిచయం చేశాను. ఈ సినిమా మా అబ్బాయి సినిమా కంటే పెద్ద విజయం సాధించి మీరు ముందంజలో ఉండాలని కోరుకుంటూ ఆల్ ద బెస్ట్.. అన్నారు. నటుడు రోహిత్ మాట్లాడుతూ, ఈ 14న సినిమా విడుదలవుతోంది. మీరంతా థియేటర్స్‌కు వచ్చి సినిమా చూడాలి. ఖచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది. ఎస్తేర్ తో కాంబినేషన్ అద్భుతంగా ఉంటుంది. హీరో యిన్ బెంగాలీ అయినా తెలుగులో డైలాగ్స్ చెప్పింది బాగా నటించింది. హీరో రాగిన్‌ను చూస్తే నా పాత జ్ఞాపకాలు గుర్తొచ్చాయి. సినిమా బావుంది కాబట్టి మీరు రాగిన్‌ను ఖచ్చితంగా ఆదరిస్తారు అన్నాడు. నటి విజి చంద్రశేఖర్ మాట్లాడుతూ, అమ్మ రాజశేఖర్‌తో నాకు అస్సలు పరిచయమే లేదు. ఓ సారి ఫోన్ చేసి ఈ పాత్ర గురించి చెప్పారు. నాకు క్యారెక్టర్ నచ్చితేనే చేస్తాను. నా కొడుకు కోసం నేను చేసిన సినిమా ఇది అన్నప్పుడు నేను ఓకే చెప్పాను.



# స్వల్ప స్కోరుకే శ్రీలంక పరిమితం

## ఆస్ట్రేలియా పేసర్ నాథన్ అద్భుత బౌలింగ్

**న్యూఢిల్లీ:** రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి వన్డేలో శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక సెంచరీతో మెరిశాడు. కొలొంబో వేదికగా బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో కష్టాల్లో ఉన్న తన జట్టును అసలంక ఒంటిచేత్తో ఆదుకున్నాడు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంక 55 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో అసలంక, వెల్లలగే (30), మిగతా టెయిలెండర్ల సాయంతో ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. మరో ఎండ్‌లో బౌలర్ ఎషాన్ మలింగను (26 బంతుల్లో 1 నాటౌట్) పెట్టుకుని అసలంక కెరీర్‌లో నాలుగో వన్డే సెంచరీని పూర్తి చేశాడు. అసలంక 112 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో సెంచరీ మార్కును తాకాడు. 127 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అసలంక తొమ్మిది వికెట్గా వెనుదిరిగాడు. అదే ఓవర్లో అషిత ఫెర్నాండో డకౌట్ కావడంతో శ్రీలంకఇన్నింగ్స్ 46 ఓవర్లలో 214 పరుగులవద్ద ముగిసింది. అంతకు ముందు శ్రీలంక బ్యాటర్లు వరుసగా పెవిలియన్ బాట పట్టారు. ఓపెనర్లు పథుమ్ నిస్సంక 4, అవిష్క ఫెర్నాండో ఒక్క పరుగుకే ఔటయ్యారు. వన్డౌన్‌లో వచ్చిన కుసాల్ మెండిస్ 19 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత కమిందు మెండిస్ 5, జనిత్ లియనాగే 11 పరుగులకు ఔటయ్యారు. టెయిలెండర్లు వనిందు హసరంగ 7, మహీశ్ తీక్షణ 2 పరుగులకు ఔటయ్యారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఇల్లిస్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇల్లిస్ 9 ఓవర్లలో 2 మెయిడిన్లతో 23 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. మరో పేసర్ ఆరోన్‌హార్డీ 6 ఓవర్లలో 13 పరుగులిచ్చి అవిష్క ఫెర్నాండో, కుసాల్ మెండిస్ వికెట్లు పడగొట్టాడు. సీన్ అబాట్ 3, స్పెన్సర్ జాన్సన్ 2, మాథ్యూ షార్ట్ ఓ వికెట్ పడగొట్టారు. కాగా, ఈ వన్డేకు ముందు జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఆస్ట్రేలియా 2-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది.



# స్నూకర్‌లో పంకజ్‌కు జాతీయ టైటిల్

**న్యూఢిల్లీ:** భారత స్టార్ క్యూయిస్ట్, ప్రపంచ చాంపియన్ పంకజ్ అద్వానీ తన ఖాతాలో 36వసారి జాతీయ టైటిల్‌ను జమ చేసుకున్నాడు. ఇండోర్‌లో జరిగిన91వ జాతీయ స్నూకర్ చాంపియన్‌షిప్ ఫైనల్లో పంకజ్ 5-1 ఫ్రేమ్‌ల తేడాతో బ్రిజేశ్ దమానిపై నెగ్గాడు. కాగా 15 నుంచి ప్రారంభంకానున్న ఆసియా స్నూకర్ చాంపియన్‌షిప్‌లో పంకజ్‌తో పాటు, బ్రిజేశ్ జాతీయ జట్టు తరఫున ఆడే అవకాశం దక్కించుకున్నారు. అంతర్జాతీయటోర్నీలో పాల్గొనే అవకాశం ఇచ్చే ఈవెంట్ ఇదొక్కటే కావడంతో తీవ్ర పోటీ ఎదురైంది.





ఆట

# రాయల్ ఛాలెంజర్స్‌కు బిగ్ షాక్

## గాయాల బారిన కీలక ప్లేయర్లు

## ఫామ్‌లో లేని మహిళా ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** మరో రెండు రోజుల్లో మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ప్రారంభం కానుంది. 14 నుంచి ఈ సీజన్ మొదలు కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) గుజరాత్ టైటాన్స్‌తో ఓపెనింగ్ మ్యాచ్ లో తలపడనున్నాయి. అయితే ఈ సారి ఆర్సీబీలో కొంతమంది స్టార్ ప్లేయర్స్ గాయాలబారిన పడటం కాస్త ఆందోళన కలిగించే విషయమే.ఇప్పటికే సోఫీ డివైన్ వ్యక్తిగత కారణాలతో కాస్త బ్రేక్ తీసుకుంది. స్పిన్నర్ సోఫీ మోలినెక్స్ గాయం కారణంగా అందుబాటులో ఉండట్లేదు. కేట్ క్రాస్ కూడా గాయం కారణంగా తప్పుకుంది. ఇక రీసెంట్‌గా యాషెస్ సిరీస్‌లో గాయపడి కోలుకున్న ఆల్ రౌండర్ ఎల్లిసె పెర్రీ మళ్లీ జట్టుతో కలిసింది. కానీ ఆమె ఇంకాపూర్తిగా ఫిట్‌నెస్ సాధించినట్లు కనిపించట్లేదు. దీంతో మోలినెక్స్ స్థానంలో చార్లీడీన్(ఇంగ్లాండ్), డివైన్, క్రాస్ స్థానంలో హీథర్ గ్రహమ్, కిమ్ గర్త్ ను తీసుకొచ్చారు. అయితే గాయపడిన ఆటగాళ్ల స్థానంలో మిగతా ప్లేయర్స్‌తో భర్తీ చేసి,పేపర్ మీదబలంగా కనిపిస్తోన్న ఆర్సీబీలో కొంతమంది ప్లేయర్స్ ఫామ్ లో లేకపోవడంకూడా కలవరపెడుతోంది.ప్రధానంగా ఆర్సీబీ 2024 విజయంలో కీలకంగా వ్యవహరించన ఆస్ట్రేలియన్ ఆల్ రౌండర్ ఎల్లిస్ పెర్రి ప్రస్తుతం అంతగా ఫామ్‌లో కనిపించట్లేదు. రీసెంట్‌గా యాషెస్ సిరీస్‌లో మూడు వన్డేలో కేవలం 76 పరుగులే చేసింది. అందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. మూడు టీ20ల్లో అయితే కేవలం 21 పరుగులే చేసింది. ఒక టెస్ట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో 2పరుగులే చేసింది. చూడాలి మరి గాయపడిన ఈ ఎల్లిస్ పెర్రి పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించి, డబ్ల్యూపీఎల్‌లో ఎలాంటి ప్రదర్శన చేస్తుందనేది ప్రశ్న అవుతోంది.ఇక 2024లో 28 ఏళ్ల సబ్బినేని మేఘన ఆరు ఇన్నింగ్స్ లో 168 పరుగులు చేసింది. అందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. అయితే 2022లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన ఈ రైట్ హ్యాండ్ బ్యాటర్ రీసెంట్‌గా ఫామ్ కోల్పోయింది. సీనియర్స్ ఉమెన్స్ టీ20 ట్రోఫీలో ఏడు ఇన్నింగ్స్‌లో 11.29 యావరేజ్‌తో కేవలం 79 పరుగులు మాత్రమే చేసింది. అందులో 25 తన టాప్ స్కోర్. అలానే సీనియర్ ఉమెన్స్ వన్డే ట్రోఫీలోనూ ఆమె ఏడు ఇన్నింగ్స్‌లో 23.83 యావరేజ్ తో 143 పరుగులు చేసింది. అందులో 41 ఆమె అత్యధిక స్కోరు. అలాగే ఇంగ్లాండ్ బ్యాటర్ డాని వ్యాట్ హోడ్జ్ ఈ సీజన్ తో డబ్ల్యూపీఎల్ డెబ్యూ ఇవ్వనుంది. ఈమె 2025 యాషెస్ సిరీస్ లో పరుగులు చేయడానికి కష్టపడింది. మూడూ వన్డేల్లో 73 పరుగులు చేయగా, మూడు టీ20ల్లో కేవలం 69 రన్స్ చేసింది. ఒక్క టెస్ట్ లో రెండు ఇన్నింగ్స్ లు కలిపి 24 పరుగులే చేసింది. అలా ప్రస్తుతం ఆమె ఫామ్ లో లేక ఇబ్బంది పడుతోంది.



# మ్యాచ్ ఫిక్సింగ్‌లో.. బంగ్లా మహిళా క్రికెటర్ షోహేలీపై నిషేధం

**న్యూఢిల్లీ:** ఇన్నాళ్లు పురుష క్రికెటర్లకే పరిమితమైన మ్యాచ్ ఫిక్సింగ్ జాడ్యం తాజాగా మహిళా క్రికెట్‌కు సైతం అంటుకున్నట్లుంది. మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు తేలడంతో బంగ్లాదేశ్ క్రికెటర్ షోహేలీ అక్తర్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఐదేళ్ల నిషేధం విధించింది. దీంతో అవినీతి, ఫిక్సింగ్ ఆరోపణలతో నిషేధానికి గురైన తొలి మహిళా క్రికెటర్‌గా 36 ఏళ్ల షోహేలీ నిలిచింది. 2023లో జరిగిన మహిళల టి20 ప్రపంచ కప్ సందర్భంగా బంగ్లాదేశ్, ఆస్ట్రేలియాల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు ఆమె ప్రయత్నించినట్లు ఆరోపణలు వచ్చాయి. టోర్నీ ఆడుతున్న బంగ్లాదేశ్ క్రికెటర్‌ను సంప్రదించి ఫిక్స్ చేయాల్సిందిగా కోరినట్లు దీనిపై జరిగిన విచారణలో తేల్చారు. తను చెప్పినట్లు ఆ బంగ్లా క్రికెటర్ హిట్ వికెట్ అయితే 2 మిలియన్ల బంగ్లా కరెన్సీ టాకాలు (ఇండియన్ కరెన్సీలో 17 కోట్ల 36 లక్షల 94 వేల 600 రూపాయలు) ఇస్తానని ఆశ చూపింది.

సదరు బంగ్లా క్రికెటర్ షోహేలీ ప్రతిపాదనను తిరస్కరించడంతో పాటు, వెంటనే ఈ విషయాన్ని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌లోని అవినీతి నిరోధక విభాగం (ఏసీయూ) దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై లోతుగా దర్యాప్తు చేపట్టిన అవినీతి నిరోధక విభాగం షోహేలీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు ప్రయత్నించినట్లు తేల్చింది. ఐసీసీలోని ఐదు ఆర్టికల్స్‌ను ఆమె అతిక్రమించిందని, దీంతో నిషేధాన్ని విధించామని ఇంటర్నేషలన్ క్రికెట్ కౌన్సిల్ ఒక ప్రకటనలో తెలిపింది.

# స్వర్ణంతో మెరిసిన ఎపి జ్యోతి, యాసిన్

## టిజి నందినికి స్వర్ణం, నిత్యకు కాంస్యం

**న్యూఢిల్లీ:** భారత స్టార్ అథ్లెట్ యర్రాజీ జ్యోతి జాతీయ క్రీడల్లో మరోసారి పసిడి ప్రదర్శనతో అదరగొట్టింది. డెహ్రాడూన్‌లో జరిగిన మహిళల అథ్లెటిక్స్ 200 మీటర్ల విభాగంలో 25 ఏళ్ల జ్యోతి జ్యోతి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. 200 మీటర్ల ఫైనల్ రేసును జ్యోతి అందరికంటే వేగంగా, అందరి కంటే ముందుగా 23.35 సెకన్లలో పూర్తి చేసి విజేతగా అవతరించింది. ఇక తెలంగాణ అమ్మాయి నిత్య రామరాజ్ (23.76 సెకన్లు) కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. గత ఆదివారం జ్యోతి 100 మీటర్ల హర్డిల్స్ ఈవెంట్లో వరుసగా మూడోసారి జాతీయ క్రీడల్లో బంగారు పతకం సాధించి హ్యాట్రిక్ నమోదు చేసింది. జిమ్నాస్టిక్స్‌లో భాగమైన మహిళల ట్రాంపోలిన్ ఈవెంట్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన షేక్ యాసీన్ స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. ఎనిమిది మంది పోటీ పడిన ఫైనల్లో షేక్ యాసీన్ తన విన్యాసాలతో మెరిపించి 39.790 పాయింట్లతో విజేతగా నిలిచింది. 2022 గుజరాత్ జాతీయ క్రీడల్లో యాసీన్ రజతం నెగ్గింది. కాగా ఏడు క్రీడాంశాల సమాహారమైన మహిళల హెప్టాథ్లాన్ (100 మీటర్ల హర్డిల్స్, హైజంప్, షాట్పుట్, 200 మీటర్లు, లాంగ్జంప్, జావెలిన్ త్రో, 800 మీటర్లు) ఈవెంట్లో తెలంగాణకు చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి అగసార నందిని స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. రెండురో జులపాటు జరిగిన ఈ ఈవెంట్లో నందిని మొత్తం 5601 పాయింట్లు స్కోరు చేసివిజేతగా నిలిచింది.



# వాణిజ్యం

# వాళ్లకు పనిచేయడానికి ఆసక్తి లేదు: ఎల్‌అండ్‌టి చైర్మన్ సెన్సేషన్


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ఇంట్లో కూర్చుని ఎంతసేపని భార్య ను చూస్తూ ఉంటారు? ఇంట్లో కంటే ఆఫీసులో ఎక్కువ సమయం ఉంటామని మీభార్యకు చెప్పండి. వారానికి 90గంటలు పని చేయండి. నేను ఆదివారాలు కూడా పనిచేస్తున్నా. ఆ రోజు మీతో పని చేయించలేకపోతున్నందుకు బాధపడుతున్నా. అలా చేయించగలిగితే నాకు చాలా హ్యాపీ అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన లార్సెన్ అండ్ టూబ్రో చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ మరోమారు కీలక వ్యాఖ్యలు చేశారు. చెన్నైలో జరిగిన సిఐఐ మిస్టిక్ సౌత్ గ్లోబల్ లింకేజెస్ సమ్మిట్ 2025లో సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ, సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నిర్మాణ పరిశ్రమకు కార్మికుల కొరత ఏర్పడుతోంది. భారతదేశంలో కార్మికులు పనిచేయడానికి ఇష్టపడడం లేదు. ప్రభుత్వం అందించే కొన్ని పథకాల కారణంగా కార్మికుల ఆర్థిక వ్యవస్థ బాగానే ఉందని, బహుశా ఈ కారణంగానే వారు పనిచేయడా నికి ఇష్టపడడం లేదని అన్నారు. కార్మికుల కొరత భారతదేశ మౌలిక సదుపాయాల నిర్మాణంపై ప్రభావం చూపుతోంది. ఎల్‌అండ్‌టి సంస్థకు 4 లక్షల మంది కార్మికులు అవసరం. కానీ అవసరమైన మేర కార్మికులు లభించడం లేదు. అంతేకాకుండా ద్రవ్యోల్బణం కారణంగా కార్మికుల వేతనాలను కూడా సవరించాల్సిన అవసరం ఉందని సుబ్రహ్మణ్యన్‌పేర్కొన్నారు. కార్మికులలో మాత్రమే కాకుండా ఉద్యోగులలో కూడా అదే ధోరణి ఉందని సుబ్రహ్మణ్యన్ అన్నారు. నేను ఎల్‌అండ్‌టి కంపెనీలో ఇంజినీర్‌గా ఉద్యోగంలో చేరినప్పుడు, మా బాస్ ఢిల్లీలో పనిచేయాల్సి ఉంటుందనిఅన్నారు. దానికి నేను ఒకే చెప్పాను. కానీ ఇప్పుడు ఎవరికైనా ఢిల్లీలో ఉద్యోగం చేయాల్సి ఉంటుందని చెబితే ఉద్యోగాన్నే వదిలేసి వెళ్లిపోతారు అని అన్నారు. వారానికి 90 గంటలు, ఆది వారాలు కూడా పనిచేయాలని చెప్పిన సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలు గతంలో చర్చకు దారితీశాయి.



దీనిపై ఆదార్‌పూనవాలా, ఆనంద్ మహీంద్రా, ఐటిసి సంజీవ్ పూరి వంటి దిగ్గజ పారిశ్రామికవేత్తలు స్పందిస్తూ, వర్క్ లైఫ్ బ్యాలెన్స్ గురించి వివరించారు. గరిష్ట పని గంటలను వారానికి 70, 90 గంటలకు పెంచే ప్రతిపాదనను పార్లమెంట్‌కు కూడా చేరింది. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేలో వారానికి 60 గంటల కుపైగాపనిచేయడం వల్ల, ఆరోగ్యం దెబ్బ తింటుందని, ప్రతికూల ప్రభావాలు ఎదురవుతాయనివెల్లడించారు. రోజుకు 12 గంటలు, అంతకంటే ఎక్కువ సేపు పనిచేస్తే, శారీరక, మానసిక సమస్యలు ఎదురవుతాయని తెలిసింది.

# నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, ఫిబ్రవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాలను వీడడం లేదు. వరుసగా ఆరో రోజూ సూచీలు నష్టపోయాయి. ఓ దశలో సూచీలు భారీ నష్టాల్లోకి వెళ్లాయి. సెన్సెక్స్ 76 వేలు, నిఫ్టీ 23వేల దిగువకు చేరాయి. అయితే మళ్లీ అంతే స్థాయిలో సూచీలు బలంగా పుంజుకోవడం, స్వల్ప నష్టాలకే సూచీలు పరిమితం కావడం ఇన్వెస్టర్లకు ఊరటనిచ్చే అంశం. రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి వంటి షేర్లు సూచీలపై ఒత్తిడి పెంచగా, హెచ్‌డిఎఫ్‌సి, ఎల్‌అండ్‌టి, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఓ దశలో సెన్సెక్స్ దాదాపు 900 పాయింట్ల నష్టంతో 75,388.39 వద్ద కనిష్టానికి చేరి, చివరికి 122.52 పాయింట్లు నష్టపోయి 76,171.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 27.80 పాయింట్లు నష్టపోయి 23,044 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 9 పైసలు క్షీణించి రూ.86.88 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు,



పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.

# మిడ్‌వెస్ట్ లిమిటెడ్ ఐపిఒకు సెబి ఓకే

**ముంబై, ఫిబ్రవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు అంతర్జాతీయ వాణిజ్య పరిణామాల మధ్య ఇటీవల క్షీణతను చూస్తున్న సంగతి తెలిసిందే. ప్రధానంగా ట్రంప్ టారిఫ్ ప్రకటనలు వ్యాపారాలను ఆందోళనకు గురిచేయటం మార్కెట్లపై ప్రభావాన్ని చూపిస్తోంది. అయితే చిన్న గ్యాప్ తర్వాత ఐపీవోల మార్కెట్ తిరిగి రద్దీగా మారుతోంది. మిడ్‌వెస్ట్ లిమిటెడ్ కంపెనీ హైదరాబాద్ కేంద్రంగా తన వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. తాజా ఐపీవో ద్వారా కంపెనీ తన మూలధన అవసరాల కోసం దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.650 కోట్లను సమీకరించేందుకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి నుంచి తాజాగా అనుమతులు పొందింది. వాస్తవానికి కంపెనీ సెబి నుంచి అనుమతుల కోసం సెప్టెంబర్ 30, 2024న పత్రాలు దాఖలు చేసింది. కంపెనీ తన ఐపీవోలో ఫ్రెష్ ఈక్విటీతో పాటు ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంటుందని డీఆర్హెచ్పీలో వెల్లడించింది. కంపెనీ ప్రాథమికంగా ఐపీవో నుంచి రూ.650 కోట్లను రైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో రూ.5 ఫేస్ వ్యాల్యూ కలిగిన తాజా ఈక్విటీ షేర్లను విక్రయించటం ద్వారా రూ.250 కోట్లను సమీకరించనుంది. అలాగే మిగిలిన రూ.400 కోట్లను ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్ల వాటాల విక్రయం ఉంటుందని వెల్లడించింది. ఇదే క్రమంలో కంపెనీ తన ఉద్యోగుల కోసం కొంత వాటాను రిజర్వు చేసింది. అర్హులైన ఉద్యోగులు ఐపీవో బిడ్‌లో పాల్గొంటే వారికి షేర్లను ఇష్యూ ధర కంటే డిస్కౌంట్ రేటుకు అందించనున్నట్లు స్పష్టం చేసింది. కంపెనీ ప్రమోటర్ల వాటా విక్రయాలను పరిశీలిస్తే కొల్లారెడ్డి రామరాఘవ రెడ్డి రూ.360 కోట్ల షేర్లను విక్రయిస్తుండగా, మరో ప్రమోటర్ గుంటక రవీంద్రారెడ్డి రూ.40 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నట్లు వెల్లడైంది. కంపెనీ ప్రీ ఐపీవో ప్లేస్మెంట్ ద్వారా రూ.50 కోట్లను రైజ్ చేయాలని నిర్ణయించింది. ఇది జరిగితే తాజా ఈక్విటీ ఇష్యూ మరింత తగ్గనుంది. కంపెనీ తాజా జారీ ద్వారా వచ్చిన మెత్తంలో రూ.127.05 కోట్లను అనుబంధ సంస్థ మిడ్‌వెస్ట్ నియోస్టోన్ ప్రైవేట్ లిమిటెడ్ విస్తరణకు వినియోగించాలని నిర్ణయించింది. కంపెనీ రెండవ దశ క్వార్జ్ గ్రిట్ అండ్ పౌడర్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు కోసం ఈ మెత్తాన్ని వినియోగించాలని నిర్ణయించింది. కంపెనీ వ్యాపారం, హైదరాబాద్‌కేంద్రంగా పనిచేస్తున్న మిడ్‌వెస్ట్ లిమిటెడ్ కంపెనీ 1981లో స్థాపించబడింది. ఇది గ్రానైట్, మార్బుల్, క్వార్జైట్, క్వార్జ్ వంటి భారీ ఖనిజాలతో సహా సహజ రాతి తవ్వకాలలో విస్తృతమైన నైపుణ్యాన్ని కలిగి ఉంది.





# పెరిగిన ప్రత్యక్ష పన్ను వసూళ్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ప్రత్యక్ష పన్నుల రూపంలో ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.17.78 లక్షల కోట్ల నికర ప్రత్యక్ష పన్ను వసూలైంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయంతో పోలిస్తే 14.69 శాతం వృద్ధి కనిపిస్తోంది. ప్రత్యక్ష పన్ను కేంద్ర మండలి (సిబిడిటి) విడుదల చేసిన తాజా గణాంకాలను పరిశీలించినప్పుడు, నాన్ కార్పొరేట్ పన్నుల ఆదాయం ఫిబ్రవరి 10 నాటికి 21శాతం పెరిగి రూ.9.48 లక్షల కోట్లకు చేరింది. ఇక కార్పొరేట్ పన్నుల ఆదాయం సైతం అధికమై రూ.7.78 లక్షల కోట్లుగా నమోదైంది. సెక్యూరిటీల లావాదేవీల పన్ను ఇదే కాలంలో 65శాతం పెరిగి రూ49,201 కోట్లుగా ఉంది. పన్ను చెల్లింపుదారులకు ఆదాయపన్ను శాఖ ఈ కాలంలో మొత్తం రూ.4.10 లక్షల కోట్లను రిఫండ్ చేసింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే రిఫండ్‌లు 42 శాతం పెరిగాయి. ఇక ఫిబ్రవరి 10 నాటికి స్థూల ప్రత్యక్ష పన్నుల ఆదాయం 19 శాతం పెరిగి రూ.21.88 లక్షల కోట్లకు చేరింది. 2024-25 సంవత్సరంలో ఆదాయ పన్ను వసూళ్లు రూ.12.57 లక్షల కోట్లుగా ఉండొచ్చని ప్రభుత్వం ఇటీవలి బడ్జెట్‌లో సవరించిన అంచనాలు పేర్కొనడం విశేషం.






# నిషేధిత చైనా యాప్‌లు మళ్లీ వచ్చేశాయ్!

**చైనా, ఫిబ్రవరి 12:** దేశీయ భద్రత, డేటా గోప్యతపై ఆందోళన కారణంగా నిషేధించిన చైనా యాప్‌లు తిరిగి భారత్‌లోకి వచ్చేశాయి. యాప్‌ల పేర్లు, వెర్షన్లు మార్చి మళ్లీ విడుదలయ్యాయి. ఆ యాప్‌లలో కొన్నింటికి యాజమాన్య హక్కులు మారగా, మరి కొన్ని చైనా కంపెనీలుగానే కొనసాగుతున్నట్లు తెలిసింది. భద్రతా సమస్యల కారణంగా 2020లో దాదాపు 267 చైనా యాప్‌లపై భారత్ నిషేధం విధించింది. సరిహద్దులోని గల్వాన్ వద్ద భీకర ఘర్షణ తర్వాత దేశంలో చైనా ఉత్పత్తులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో భారత్ ఈ చర్యలు తీసుకుంది. అయితే ఇప్పుడు ఆ యాప్‌ల పేర్లు, వెర్షన్లు మార్చి తిరిగి భారత్‌లో విడుదలయ్యాయి. గతంలో నిషేధించిన యాప్‌లలో 36 అప్లికేషన్లు తిరిగి భారత్‌లోకి వచ్చాయి. వాటిలో కొన్ని బ్రాండింగ్, లోగోల్లో చిన్న మార్పులు చేసి తీసుకొచ్చారు. వీటిలో ఫైల్-షేరింగ్ సర్వీస్ గ్జెండర్, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ మ్యాంగో టివి, షాపింగ్ యాప్ టావోబావో, డేటింగ్ యాప్ టాన్‌టాన్, షాపింగ్, ఎంటర్‌టైన్‌మెంట్, ఫైల్ షేరింగ్, కంటెంట్ క్రియేషన్‌కు చెందిన అప్లికేషన్లు ఉన్నాయి. ఈ యాప్‌లన్నీ ఇప్పుడు గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ యాప్ స్టోర్‌లలో డౌన్‌లోడ్ చేసుకొనేందుకు అందుబాటులో ఉన్నాయి. నిషేధిత చైనా యాప్‌లు భారత్‌లోకి తిరిగి ప్రవేశించడానికి వేర్వేరు మార్గాలు ఎంచుకున్నాయి. ప్రముఖ ఫ్యాషన్ రిటైలర్ అయిన షీన్, రిలయన్స్ లైసెన్సింగ్ ఒప్పందం ద్వారా భారత్‌కు తిరిగి వచ్చింది. షీన్‌కు సంబంధించిన వినియోగదారుల డేటా ఇప్పుడు భారత్‌లోనే స్టోర్ అవుతుందని, చైనాస్ మాతృ సంస్థకు యాక్సెస్ లేదని భారత్ ప్రభుత్వం స్పష్టం చేసింది. నిషేధం ఎదుర్కొంటున్నప్పటికీ, నేక యాప్‌లు క్లోన్ వెర్షన్‌లు తెరపైకి వస్తున్నాయి. వాటిని పూర్తిగా బ్యాన్ చేయడం కష్టంగా మారుతోంది.



# రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు డౌన్

**ముంబై, ఫిబ్రవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరోరోజులుగా నష్టపోతున్నాయి. ఈ క్రమంలో దిగ్గజ హెవీ వెయిట్ స్టాక్





అయిన రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా మంగళవారం సెషన్లలో ఈ స్టాక్ రూ.1234.85 పాయింట్ల వద్ద ముగిసింది. బుధవారం నష్టాల్లోనే ప్రారంభమై, ఇంట్రాడేలో 3శాతానికిపైగా తగ్గి రూ.1193.35 వద్ద యేడాది కనిష్ట విలువను నమోదు చేసింది. కాగా బుధవారం ఒక్కరోజే ఏకంగా 72 లక్షలకు పైగా రిలయన్స్ షేర్లు చేతులు మారినట్లు తెలిసింది. ఎనర్జీ నుంచి టెలికం వరకు పలు రంగాల్లో విస్తరించిన ఈ దిగ్గజ కంపెనీ స్టాక్ తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ప్రస్తుతం మాత్రం 2శాతానికి పైగా నష్టంతో రూ.1209 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ.16.36 లక్షల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.1608.80 కాగా, కనిష్ట ధర రూ.1193.35 నమోదు అయ్యింది. గత 5 రోజుల్లో ఈ స్టాక్ దాదాపు ఆరు శాతానికి పడిపోయింది. నెల రోజులు, ఆరు నెలలు, యేడాది వ్యవధిలో ఇలా పడిపోతూనే వస్తోంది. దీంతో ఈ స్టాక్‌లో పెట్టుబడి పెట్టిన వారు కూడా భారీగా నష్టపోతున్నారని నిపుణులు చెబుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.